కమిటీ యొక్క రిఫరెన్స్ టెరమ్స్ వివరాలు మరియు నిపుణుల బృందాల నివేదికలు వెబ్‌సైట్ **https://onoe.gov.in/onoe-reports** వద్ద చూడవచ్చును. దేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి అనువుగా ప్రస్తుత చట్ట పరిపాలనా ఫ్రేమ్ వర్క్‌లో తీసుకు రావలసిన తగిన అనుగుణమైన మార్పులు చేయడానికి సాధారణ ప్రజా సభ్యుల నుండి రాతపూర్వకంగా సూచనలను ఆహ్వానించడమైనది. అటువంటి సూచనలను **15వ జనవరి, 2024** వరకు స్వీకరించిన వాటిని కమిటీ సమక్షంలో దాని పరిగణన నిమిత్తం ప్రవేశ పెట్టడం జరుగుతుంది. సూచనలను **https://onoe.gov.in**పై పెట్టవచ్చును. లేదా ఇ-మెయిల్ వద్ద **sc-hlc@gov.in** ద్వారా గానీ లేదా క్రింద పేర్కొనబడిన చిరునామాకు పోస్ట్ ద్వారా పంపవచ్చును.

**సెక్రటరీ**
**హై లెవెల్ కమిటీ - ఒక జాతి, ఒక ఎన్నిక**
జోధ్‌పూర్ ఆఫీసర్స్ హాస్టల్, (బ్లాక్ నం.9)
నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్స్ దగ్గర
'C' Hexagon (ఇండియా గేట్ సర్కిల్)
న్యూ ఢిల్లీ-110003

CBC 24301/11/0003/2324

వార్త

నిజానికి చరిత్ర అంటే ఏమిటి?
మార్పుల అంచనా మాత్రమే.

- నెహ్రూ

# పరీక్షా విధానం మెరుగుపరచాలి

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ ప్రారంభమైంది. ఈసారి పార్లమెంటు ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీలకు కూడా ఎన్నికలు ఉండడంతో పరీక్షలకు ఇబ్బంది లేకుండా తేదీలను కొద్దిముందుగానే ప్రకటించారు. అయితే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కొన్ని మార్పులు చేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఏదిఏ మైనా ఈసారి ఎన్నికల కంటే ముందే పరీక్షలు నిర్వ హించుకుంటే అటు విద్యార్థులకు, ఇటు అధికారులకు ఇబ్బందులు ఉండవనే ఆలోచనతో పరీక్షలు ముందస్తు జరిపేందుకు కసరత్తు చేస్తున్నారు. కొన్ని ప్రవేశ పరీక్షలు ఎన్నికల తర్వాత నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పరీక్షలు ఎప్పుడు జరిగినా పరీక్షా విధానంలో మార్పులు, తప్పులు లేని ప్రశ్నపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడం అందరికి తెలిసిందే. ఈ యేడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలకు లక్షల సంఖ్యలో హాజరవుతారు. ఏ పరీక్షలైనా సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం పెద్దలోపంగా కనిపిస్తున్నది. కీలకమైన ఎంసెట్ ప్రశ్నపత్రాలు గత నాలుగు దశాబ్దాలుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే మన అధికారుల నిర్వాకం ఊహించుకోవచ్చు. ఈసారి కూడా ఎలాంటి తప్పులు లేకుండా ప్రశ్నపత్రాలు సిలబస్ పరిధిలోనే ప్రశ్నలు రూపొందించి పరీక్షల నిర్వాహణకు పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్తున్నారు. ప్రభుత్వాలు మారినా అధికారులు వారే కాబట్టి గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ హామీలపై నమ్మకం కలగడం లేదు. లీక్, ఒకపక్క తప్పులు, మరొకపక్క కొందరు అధికారుల చేతివాటంతో పరీక్షల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ పరీక్షలే కాదు ఉద్యోగాల కొరకు జరుగుతున్న పరీక్షల్లో కూడా ఎంతటి అవకతవకలు చోటుచేసుకుంటున్నాయో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలు ఇందుకు తాజాగా ఉదహరించవచ్చు. ఏదిఏమైనా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుంది. మొన్నటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ, అంతకు ముందు ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు ఈ పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయాయని చెప్పొచ్చు. ప్రశ్నపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతున్నాయి. ఇలా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో పరీక్షలను రద్దు చేసి, తిరిగి నిర్వహిస్తున్నారు. ఇందుకు గతంలో జరిగిన ఉదంతాలను ఉదహరించవచ్చు. నెల్లూరు జిల్లాలో భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు పత్రికా సమావేశాలు పెట్టి ఎంసెట్,(మెడికల్) వెల్లడిస్తే తప్ప ఆనాటి ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఇంజినీరింగ్ విభాగంలో లీక్ కావడంతో రద్దుచేసి పరీక్షలు నిర్వహించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ లీక్ గుట్టురట్టు కాకుండా ఉంటే పరీక్షలు రద్దు చేసే ప్రసక్తే రాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు తయారై సమయానికి వాయిదాపడినా రాసిన పరీక్ష మళ్లీ రాయాలన్నా, ఆవిద్యార్థి ఎంతటి నిరాశా నిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ప్రశ్నపత్రాలు లీక్ అయి బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులై పైకి వెళ్లిపోతుంటే ఏళ్లతరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. అందుకే పరీక్షల తేదీలు ప్రకటించినప్పుడల్లా అటు విద్యార్థుల్లోనూ, తల్లిదండ్రుల్లోనూ టెన్షన్ మొదలవుతున్నది. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం విచారకరం. ఇందుకు అటు కోచింగ్ సెంటర్లు కానీ, మరికొన్ని రెసిడెన్షియల్ కాలేజీలను నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి అమ్ముకునే అవకాశం ప్రభుత్వమే వారికి కల్పిస్తున్నట్లుగా పరిస్థితులు చెబుతున్నాయి. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు కూడా ఉన్నారు. కానీ తమ కళ్లముందు వెలిసిన కోచింగ్ సెంటర్లు అతిస్వల్ప కాలంలోనే కోట్లకు పడగెత్తడం చూసిన వారికి ఆ 'ఉన్నతి'ని తాము కూడా సాధించాలని ఆశపెరగడం సహజం. ఆశ దురాశగా రూపాంతరం చెందినప్పుడు అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించడానికి ముందు ఈ పరీక్షల నిర్వహణ వేలాది రూపాయల జీతం తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న అధికారులను నిలదీయాలి. కొందరు అధికారుల అవినీతి, ఆశ్రితపక్షపాతం, అశ్రద్ధ వల్లనే పరీక్షలకు ఈ దుస్థితి దాపురిస్తున్నది. తెలంగాణ నూతన ముఖ్యమంత్రి విద్యవిషయంలో ప్రత్యేకశ్రద్ధతీసుకున్నట్లు చెబుతున్నారు. విద్యాశాఖను కూడా ఆయన వద్దనే ఉంచుకున్నారు. సమీక్షలు, అధ్యయనాలు చేస్తున్నారు. ఏ మేరకు ఆచరణలోకి తెస్తారో వేచి చూడాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈసారి జరగబోయే అన్ని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

# ప్రజావాక్కు



## మద్దతు ధర పెంచాలి

ఈసంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500రూపాయలుగాఉంది. పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీని వల్ల రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. కావునాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కల్లోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచి అన్నదాతలను ఆదుకోవాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## ఇంటింటికి ఇందిరమ్మ పరిపాలన

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పరిపాలన ఇంటింటికి అందించాలనే ఏకైకలక్ష్యంతో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయాలి. ఇందిరమ్మ 1975లో 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరికం నిర్మూలన కోసం కృషి చేయడం జరిగింది. ఇందిరమ్మ పేరిట పేదలకు నిర్మించే గృహాలకు ఆర్థిక సహాయం, ఇందిరా ప్రభ పథకం ద్వారా దళితుల సేద్యంచేసుకుంటున్న పంచరాయి భూములఅభివృద్ధి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించే దిశలో పథకం అమలు చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్ జిల్లా

## ప్రజల సంక్షేమమే ముఖ్యం

పాలన చేసే కొత్త పార్టీ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. నిరుద్యోగం, పేదరికం, వ్యాధులు, నిరక్ష్యరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలకు ఉన్నవాడు, లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయనిరాకరణ, లేనివాడికి సహాయం చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

## నిజమైన ప్రజానాయకుడు

ఏకాలం వారైనా, ఏ ప్రాంతం ప్రజలైనా మనస్ఫూర్తిగా కోరుకొనేది నీతిమంతుడైన నాయకుడు తమకోసం ఉండాలని, నాయకుడు పోరాడితే ఒక సామాజిక ప్రయోజనం కోసం పోరాడాలి. ఉన్నవాడికి దోచిపెట్టకుండా లేనివారికోసం పోరాటం చేయాలి. కాలం ఇచ్చే అవకాశాలను, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని వాటిని నిజం చేసేందుకు కృషి చేసినవారే చరిత్ర సృష్టిస్తారు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనాసరే, ఎన్ని అడ్డంకులు సృష్టించినా నమ్ముకున్న ప్రజలకోసం వెనుతిరుగనివాడే నిజమైన రాజకీయ నాయకుడు. అకుంఠిత దీక్ష, విషయపరిజ్ఞానం, పోరాటపటిమను ప్రదర్శించే నాయకుడు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటాడు. సాధించాల్సిన లక్ష్యం కోసం నమ్ముకున్న వాళ్లను నడిపిస్తూ, ప్రజలే తన సైన్యం, ప్రగతే తన లక్ష్యం అనుకునేవాడు నిజమైననాయకుడు. విద్య, వైద్యం, ఇల్లు, తినడానికి తిండివిషయంలో నేనున్నాననే భరోసా కల్పించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదుఅభయహస్తం హామీల అమలు గ్యారెంటీలకు అర్హులైన ప్రజలనుంచి దరఖాస్తు లను స్వీకరిస్తోంది. ఉపాధి కోసం హైదరాబాద్, ఇతర నగరాలకు వలస వెళ్లిన అందరూ కూడా వారి సొంత గ్రామాలకు వచ్చి అప్లికేషన్ పెట్టుకుంటున్నారు. అయితేదరఖాస్తుల్లో వివరాలను నమోదుచేసే క్రమంలో నిరక్ష్యరాస్యులకు ఇబ్బంది ఎదుర వుతోంది. ఈ లోపాన్ని అవకాశంగా చూసుకుని కొంతమంది దుకాణా యజమానులు, చదువుకున్న వారుఒక్కో దరఖాస్తు ఫారాన్ని నింపడానికిడబ్బులు తీసుకుంటున్నారు. కొన్ని గ్రామా ల్లో కొంతమంది జిరాక్స్ షాపుల నిర్వాహకులు డబ్బులకు దరఖాస్తులను విక్రయిస్తున్నారు.

-కూరపాటి శ్రావణ్, జనగామ జిల్లా

## పెద్దలను గౌరవించాలి

ఇటీవలకాలంలో మనదేశంలో కొంతమంది వ్యక్తులు మహాత్మా గాంధీ విగ్రహాలను అవమానపరచడం బాధాకరం. మహాత్మా గాంధీ తన జీవితం అంతాదేశానికి ధారపోశాడు. ఆయన దేశంలో ఉన్న అందరూ కుల స్థులు, మతస్థుల గురించి ఆలోచించాడు. ఆయనను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి

**యూనివర్సిటీలో సమాజానికి వికాస కేంద్రాలుగా పనిచేయాలంటే యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను కూడా ప్రభుత్వం పెంచాలి. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు అత్యంత కీలకం. కాబట్టి యూనివర్సిటీలకు సంబంధించి నటువంటి స్వతంత్రత దెబ్బతీయకుండా రాజకీయ ప్రభావం లేకుండా ఒక ప్రత్యేకమైనటువంటి చొరవ చూపెట్టాల్సినటు వంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోరుకుందాం. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఉన్నత విద్యలో పేర్కొన్న అన్ని అంశాలను కూడా వచ్చే యేడాదిలోపే పూర్తి చేస్తే మరిన్ని ఫలితాలను ఆశించవచ్చు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి. అలాగే విద్యాశాఖామంత్రిగా అనుభవమైన ఉన్నత విద్యను అభ్యసించిన వారిని వెంటనే నియమించాలి.**

డాక్టర్ శ్రవణ్ కుమార్ కందగట్ల

తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే పేరొందిన విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందులో ప్రధానంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం. ఇవి కూడా చిన్నస్థాయి విశ్వవిద్యాలయాలు కూడా ఉన్నత విద్యలో నేడు కీలకపాత్రను పోషిస్తున్నాయి. అయితే గత పదేళ్లలో విశ్వవిద్యాలయాలకు సంబంధించినటువంటి అభివృద్ధి పెద్దగా జరగలేదని చర్చ నడుస్తుంది. ఎందుకంటే బిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ప్రత్యేకమైనటువంటి నిధు లను గాని, పర్యవేక్షణ లేకుండా వదిలేసిందని విమర్శలు కూడా ఉన్నాయి. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు ఎక్కువ మంది ఆచార్యులతో, గ్రామీణ స్థాయి నుండి వచ్చిన విద్యా ర్థులతో పూర్తిస్థాయి అడ్మిషన్లతో కళకళలాడుతూ ఉండేవి. అందువల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకులను, గుర్తింపులను కూడా పొందాలి. కానీ నేడు ఆ పరిస్థితి కని పించడం లేదు. ముఖ్యంగా కొవిడ్ తర్వాత ఉన్నత విద్య లో అనేక రకమైనటువంటి మార్పులు వచ్చాయి. ఎందు కంటే కొవిడ్ తర్వాత ఎక్కువగా బాలికలు మాత్రమే ఉన్నత విద్యను అభ్యసిస్తూ బాలురు వివిధ వృత్తుల్లో నిమగ్నమై పోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. నగర ప్రాంత విద్యార్థులు ఎక్కువగా ప్రైవేట్ యూనివర్సిటీ, జాతీయ స్థాయి సంస్థల్లో చదవడానికి వెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యపై ప్రత్యేకమైనటువంటి పర్యవేక్షణ ఉంచాలని విద్యార్థులు, మేధావులు అందరూ కోరుకుంటున్నారు. ఎందుకంటే గత పదేళ్లల్లో ఎక్కువగా నష్టపోయిన రంగం ఏదైనా ఉందంటే అది విద్యారంగమేనని ఫలితాలు తెలుపు తున్నాయి. ఇటీవల ప్రభుత్వం ఉన్నత విద్యపై సమీక్ష చేసినప్పుడు ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో కూడా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా చర్యలు తీసు కోవాలని భావిస్తుంది. అదే విధంగా స్థానిక కోటాతోపాటు బిసి విద్యార్థులకు కూడా రిజర్వేషన్లు కల్పించాలి. ఎందు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారు బిసి విద్యార్థులే. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వం ఆదిలాబాదు, ఖమ్మంలో కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పడంలో పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఉపాధి నైపుణ్యాలను అందించే స్కిల్ యూనివర్సిటీలను ప్రారంభించాలని ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. అది ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందు కంటే ఇంటర్మీడియేట్ స్థాయి నుంచి డిగ్రీ స్థాయి వరకు స్కిల్ యూనివర్సిటీలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉపాధిని అందించే కోర్సులను ప్రవేశపెడితే దాదాపు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్య లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. దాని వల్ల ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడేవారి సంఖ్య కూడా తగ్గుతుంది. యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యతగా భావిస్తే నిరుద్యోగ సమస్యను కొంతవరకు అధిగ మించవచ్చు. అదే విధంగా ఆదిలాబాద్, ఖమ్మం లాంటి వెనుకబడిన జిల్లాల్లో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కూడా ఏర్పాటు



చేయాల్సినటువంటి అవసరం ఉంది. లేకపోతే ఇదివరకే అక్కడ ఉన్నటువంటి యూనివర్సిటీ పిజి సెంట ర్లను విశ్వవిద్యాలయాలుగా మార్చినా, అక్కడి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువవుతుంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉపకులపతులుగా వ్యవహరిస్తున్న వారి పదవికాలం మరొక ఆరు నెలల్లో ముగుస్తుంది. కాబట్టి దానికంటే ముందే ఉపకులపతుల భర్తీ ప్రక్రియ పూర్తిచేసి, ఆ సమయానికి నిష్ణాతులైన ఆచార్యులని రాజకీయాల ప్రభావాలు లేకుండా నిజాయితీగా ఉన్నటువంటి వారిని మాత్రమే నియమిస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఉపకులపతులు ఎంపిక సంబంధిత యూనివర్సిటీల అభివృద్ధిపై కూడా ప్రభావం పడుతుంది. విజన్ ఉన్న ఆచార్యులని ఎంపికచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. మన రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. గత పదేళ్లలో చాలా మంది ఆచార్యులు పదవి విరమణ పొందారు. వారి స్థానంలో కొత్త వారిని కూడా తీసుకోలేదు. గత ప్రభుత్వం కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లు తీసుకురావాలని ప్రయత్నాలు చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయ నిధుల సంఘం ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమాకానికి నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఎటువంటి న్యాయ సంబంధమైనటువంటి చిక్కులు లేకుండా కాంగ్రెస్ ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో భాగంగా సహాయ ఆచార్యుల ఖాళీలను కూడా వెంటనే ఈ యేడాదే భర్తీ చేయాలి. లేకపోతే భవిష్యత్తులో విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి గుర్తింపు, అంతర్జాతీయ, జాతీయ ప్రమాణాలకు కావలసినటువంటి ర్యాంకులు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. దేశంలో అన్ని యూనివర్సిటీలు నిబంధనలకు అనుసరించి నియామకాలు చేస్తున్నాయి. వారికి లేని న్యాయ సమస్యలు మన రాష్ట్రంలోనే ఎందుకు వస్తున్నాయో ప్రభుత్వం సమీక్ష చేయాలి. గతంలో జరిగిన అవకతవకలు దృష్టిలో పెట్టుకొని నియామకాలు పారదర్శకంగా మెరిట్ అభ్యర్థులని ఎంపిక చేయాలి. ఈ విధానంలో దేశంలో పలు రాష్ట్రాల్లో జరుగుతున్న ఉత్తమ పద్ధతులని కూడా అవలంబించాలి. అదే విధంగా విశ్వవిద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం లేదు. కొన్ని యూనివర్సిటీలు మాత్రమే గత రెండు మూడేళ్లలో ఒకటి, రెండు కోర్సులు మాత్రమే ప్రవేశపెట్టారు. కాలానుగుణంగా నేటి కోర్సులను కూడా పునఃసమీక్ష చేసి కొత్త కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వచ్చే యేడాది నుంచి కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలనుకోవడం హర్షణీయం. అదే విధంగా అన్ని యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ స్టాఫ్‌ని కూడా నియమించాలి. యూనివర్సిటీలో సమాజానికి వికాస కేంద్రాలుగా పనిచేయాలంటే యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను కూడా ప్రభుత్వం పెంచాలి. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు అత్యంత కీలకం. కాబట్టి యూనివర్సిటీలకు సంబంధించినటువంటి స్వతంత్రత దెబ్బతీయకుండా రాజకీయ ప్రభావం లేకుండా ఒక ప్రత్యేకమైనటువంటి చొరవ చూపెట్టాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోరుకుందాం. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఉన్నత విద్యలో పేర్కొన్న అన్ని అంశాలను కూడా వచ్చే యేడాదిలోపే పూర్తి చేస్తే మరిన్ని ఫలితాలను ఆశించవచ్చు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి. అలాగే విద్యాశాఖామంత్రిగా అనుభవమైన ఉన్నత విద్యను అభ్యసించిన వారిని వెంటనే నియమించాలి. ●

# బొగ్గు కార్మికులకు వెలుగులివ్వాలి..

దండంరాజు రాంచందర్ రావు

భూగర్భం కిలోమీటర్ లోతులో 21 శాతం ఆక్సిజన్‌తో 78 శాతం చెడు కాలుష్యంతో అడుగడుగునా ప్రమాదం పొంచి ఉన్నదని తెలిసినా జాతి శ్రేయస్సు దృష్ట్యా కడుపు తిప్పలకు కుటుంబ పోషణకు బొగ్గు ఉత్పత్తి కోసం రక్త మాంసాలు చెమటను ధారపోసిన చీకటి సూర్యులు నల్లటి సూర్యులు బిరుదాంకితులు ఉద్యోగ విరమణ తర్వాత ఆరోగ్యవంతమైన గౌరవమైన జీవనయానం కోసం అలమటించిపోతున్నారు. భూగర్భ ఉపరితల గనులలో ప్రమాదంతో సహజీవనం సాగిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమిస్తూ దేశానికి ఇంధన శక్తిని అందిస్తూ లాభాలు గడిస్తూ తద్వారా ఆర్థిక పురోభివృద్ధికి దోహదం చేస్తున్నారు. 1998లో కాంట్రిబ్యూటరీ కోల్‌మైన్స్ పెన్షన్ స్కీమ్ ప్రారంభించారు. 25 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా సమీక్ష జరిపి పెంపుదల చేయలేదు. పెంపుదల కోసం రాష్ట్రపతి, ప్రధానమంత్రి బొగ్గు శాఖ మంత్రి సంబంధిత అధికారులకు దాదాపు వందకుపైన వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం శూన్యం. అధికారులకు రాజకీయ కార్మిక సంఘాల నాయకులకు చేతులెత్తి మొక్కిన ఆందోళనలు ధర్నాలు చేసిన కనికరం చూపించడం లేదు. పెన్షన్ పెంచుటకు నిధులు లేవని రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉండడం వలన పెన్షన్ అసలు ఇవ్వడమే సాధ్యం కాదని భయభ్రాంతులను సృష్టిస్తున్నారు. రిటైర్డ్ బొగ్గు గని కార్మికుల పెన్షన్ పథకం ఉపనిషత్తులు ఇతిహాసాలు వేదాలు భగవద్గీత ఖురాన్ బైబిల్ మార్పు చేయుటకు వీలులేనంత పవిత్ర గ్రంథం కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్‌వారు నిర్మించిన పార్లమెంట్ భవన స్థానంలో కొత్తగా అధునాతన సాంకేతికతో కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించినారు. కాలా



నుగుణంగా మన రాజ్యాంగాన్ని ఇప్పటివరకు 106 సార్లు సవరించుకున్నాం. అధికార అనధికార ఉన్నతస్థాయి సమావేశాలు లక్షలాది రూపాయలు వెచ్చించి స్టార్ హోటల్లో నిర్వహిస్తున్నారు. రాజకీయ నాయకుల బహిరంగ సభలకు ఖర్చులు వరదలాగా ఉంటుంది. ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. దేశంలో నిధుల కొరత వలస పరిపాలనలో భాగస్వామ్యములైన ఉద్యోగుల జీతభత్యాలు పెన్షన్ పెంచడం లేదని పలుమార్లు ప్రభుత్వం తరపున తెలియచేయడం జరుగుతున్నది. కానీ ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు జీతభత్యాలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయి. కాలానుగుణంగా బొగ్గు ఉత్పత్తిలో భాగంగా మార్కెట్ పోటీలు తట్టుకునేందుకు రక్షణ భద్రతా పరంగా గనులలో కంప్యూటర్ ఆధారిత అత్యాధునిక యంత్రాలు ప్రవేశపెడుతున్నారు. కానీ పదవి విరమణ చేసిన రోజున పెన్షన్ ఎంత నిర్ణయించబడిందో అంతే జీవితాంతం ఇస్తున్నారు. పెన్షన్ పెంపుదల కోసం ఆధునికత చూపకపోవడం వలన దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల రిటైర్డ్ ఉద్యోగులు దుర్భర జీవితం గడుపుతున్నారు. దేశానికి విద్యుత్ కాంతులు, ఇంధనం అందించిన వారు ప్రస్తుతం మాడిపోయిన విద్యుత్ బల్బు స్థితిని జీవిత చరమాంకంలో ఎదుర్కొంటున్నారు. దేశంలో ఏ రంగానికైనా నిధుల కొరత అసలు లేదనిపిస్తుంది. కానీ బొగ్గు గని ఉద్యోగులకు పెన్షన్ పెంపుదలకు నిధులు కొరత ఉంటుంది. సమాజంలోని అన్ని వర్గాలు బొగ్గు రిటైర్డ్ ఉద్యోగుల అత్యల్ప పెన్షన్ పథకం గురించి చర్చించి తగు రీతిగా సవరించుటకు కరవు భత్యం, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలు అమలు చేయడానికి తోడ్పడాలని ఆవేదనతో వేడుకుంటున్నారు. ●

# శరణార్థులకు ఆశ్రయం కల్పించాలి

జె.మోహన్‌రావు

ఇండోనేషియాలో రోహింగ్యాలకు రక్షణకరవు డిసెంబరు 27వ తేదీ నాడు మయన్మార్‌కు చెందిన వందలాది మంది రోహింగ్యా శరణార్థులు ఇండోనేషియాలోని బండా అచే నగరంలో ఉన్న కన్వెన్షన్ సెంటర్‌పై పెద్ద సంఖ్యలో ఆ దేశ విద్యార్థులు దాడి చేశారు. వారిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలా మంది రోహింగ్యాలు భవనం పెద్ద బేస్మెంట్ స్థలంలోకి పరిగెత్తారు. రోహింగ్యా పురుషులు, మహిళలు, పిల్లలు గుంపులు గుంపులుగా నేలపై కూర్చుని భయంతో ఏడుస్తున్నారు. పోలీసుల వలయాన్ని బద్దలు కొట్టి, బలవంతంగా 137 మంది శరణార్థులను రెండు ట్రక్కులపై ఎక్కించి, వారిని బండా ఆచేలోని మరొక ప్రదేశానికి తరలించారు. ఈ సంఘటనల శరణార్థులను దిగ్భ్రాంతికి గురిచేసింది అని యుయన్‌హెచ్‌సిఆర్ (ఐక్యరాజ్యసమితి హై కమిషనర్) తెలిపింది. శరణార్థుల కోసం ఐక్యరాజ్య సమితి హై కమిషన్ అనేది ఐక్యరాజ్య సమితి శరణార్థ ఏజెన్సీ. ఇది శరణార్థులను రక్షించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శరణార్థుల సమస్యలను పరిష్కరించడానికి, శరణార్థుల హక్కులు, శ్రేయస్సును కాపాడే సంస్థ. యు.యన్.హెచ్.సి.ఆర్ ప్రకారం రోహింగ్యాలు ఒక ముస్లిం జాతి మైనారిటీ సమూహం, వీరు ప్రధానంగా బౌద్ధ మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. దీనిని గతంలో బర్మా అని పిలుస్తారు. అనేక తరాలుగా మయన్మార్‌లో నివసిస్తున్నప్పటికీ, రోహింగ్యాలను అధికారిక జాతిగా గుర్తించలేదు. 1982 నుండి పౌరసత్వం నిరాకరించబడింది. తద్వారా వారు ప్రపంచంలోనే అతిపెద్ద దేశంలోని జనాభాగా ఉన్నారు. రోహింగ్యాలు మయన్మార్‌లో దశాబ్దాలుగా హింస, వివక్ష, పీడనాన్ని ఎదుర్కొంటున్నారు. మయన్మార్‌లోని రఖైన్ స్టేట్‌లో భారీ హింసాకాండ చెలరేగడంతో 7,42,000 మందికిపైగా బంగ్లాదేశ్‌లో ఆశ్రయం పొందవలసి వచ్చింది. వారిలో సగం మంది పిల్లలు ఉన్నారు. తర్వాత వారి అతిపెద్ద వలస ఆగస్టు 2017లో ప్రారంభమైంది. 1990ల నుండి ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు మయన్మార్‌లో హింస వలన అక్కడ నుండి పారిపోయారు. ఇప్పుడు 9,60,000 కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు బంగ్లాదేశ్‌లో నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది బంగ్లాదేశ్‌లోని బజార్ ప్రాంతంలోని కుటుపలాంగ్, ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత జనసాంద్రత కలిగిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటు న్నారు. బంగ్లాదేశ్‌లోని రోహింగ్యా శరణార్థులలో సగానికి పైగా (52 శాతం) పిల్లలు కాగా, 51శాతం మంది మహి ళలు, బాలికలు ఉన్నారు. కాక్స్ బజార్ ప్రాంతంలోని మొత్తం జనాభాలో మూడింట ఒకవంతు మంది శరణా ర్థులే. 2021 నుండి కాక్స్



బజార్‌లోని 33 శిబిరాల రద్దీని తగ్గించడానికి దాదాపు 30వేల మంది శరణార్థులను థాయి లాండ్ 92వేలమంది, భారతదేశం 21వేల మంది ఇతర పొరుగు దేశాలలో కూడా ఆశ్రయం పొందారు. తక్కువ సంఖ్యలో ఇండోనేషియా, నేపాల్, ప్రాంతంలోని ఇతర దేశాలలో స్థిరపడ్డారు. మయన్మార్ అంతటా సాయుధ ఘర్షణలు వలన ఫిబ్రవరి 2021 నుండి 1.5 మిలియన్ల అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు. బంగ్లాదేశ్‌లో వర్షాకాలం ప్రతి సంవత్సరం జూన్ నుండి అక్టోబర్ వరకు ఉంటుంది. దీని వలన బంగ్లాదేశ్‌కు భారీ వర్షపాతం, బలమైన గాలులను తెస్తుంది. వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని పెంచుతుంది. బంగ్లాదేశ్‌లోని లక్షలాది మంది రోహింగ్యాలు కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలలో నిర్మించిన వెదురు, టార్ప్‌తో చేసిన నాసిరకం షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు. మే 2023లో మోచా తుఫాను బంగ్లాదేశ్, మయన్మార్‌లను తాకింది. ఇది ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత తీవ్రమైన తుఫాను, ఇది విస్తృతమైన విధ్వంసానికి కారణమైంది. బంగ్లాదేశ్, మయన్మార్ అంతటా ఇళ్లు, మౌలిక సదుపాయాలు, మిలియన్ల మంది ప్రజలపై మోచా తుఫాను వినాశకరమైన ప్రభావాన్ని చూపింది. తుఫాను బంగ్లాదేశ్‌లో 9,30,000 మంది రోహింగ్యా శరణార్థులతోసహా 2.3 మిలియన్ల మందిని ప్రభావితం చేసింది. యు.యన్.హెచ్.సి.ఆర్ (శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ దాని భాగస్వాములు అత్యవసర ఆశ్రయం) స్వచ్ఛమైన తాగునీరు, ఆహార సరఫరా, ఆరోగ్యం, పారిశుధ్య సౌకర్యాలను కల్పిస్తుంది. రోహింగ్యా శరణార్థులకు చట్టపరమైన హోదా, జీవనోపాధి అవకాశాలు లేని కారణాన వారు పూర్తిగా మానవతా సహాయంపై ఆధారపడతారు. యు.యన్.హెచ్.సి.ఆర్ కార్యకలాపాలలో శరణార్థులను నమోదుచేయడం, రక్షణ, న్యాయ సహాయం అందించడం, లింగ, ఆధారిత హింసను నిరోధించడం, తగిన ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, విద్య, నైపుణ్యాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం, అలాగే జీవనోపాధి అవకాశాలు, అవసరమైన చోటప్రాణాలను రక్షించే సహాయక వస్తువులను పంపిణీచేయడం వంటివి ఉన్నాయి. ఇది వారి స్వచ్ఛంద స్వదేశానికి వెళ్లడంపై రాజకీయ చర్చలను కొనసాగిస్తోంది. వందల వేలమంది రోహింగ్యా శరణార్థులకు ప్రాణాలను కాపాడే మానవతా సహాయాన్ని అందిస్తోంది. భారతదేశంలో వలసలు పెరిగిపోతున్నాయి. వలసల కారణంగా ఎన్నో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు. జనాభా పెరుగుదల కారణంగా వాతావరణం కాలుష్యం కావడం జరుగుతుంది. ఆహార కొరత ఏర్పడడం, ఇతర అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. వలస వచ్చే వారికి కొద్ది వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేవరకు వారికి అన్ని విధాల ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలి. కానీ ఎప్పటికీ ఇక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకోకుండా చూడాలి. అన్ని మతస్తులను గౌరవించడం భారతదేశంలోనే ఉంది. భారతీయులకు ఎటువంటి లోటులేకుండా వలస వచ్చిన వారికి కూడా అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలి. గౌరవప్రదమైన రాబడి సాధ్యమయ్యేవరకు, బంగ్లాదేశ్, రోహింగ్యా శరణార్థులు సురక్షితంగాజీవించగలరని నిర్ధారించడానికి వారికి స్థిరమైన తగిన ఆర్థిక సహాయం అవసరం. ●

05-01Pg5:Layout 1 1/1/02 5:46 AM Page 1



# బెయిల్‌పై వచ్చిన మాజీ మోడల్ దారుణ హత్య

## అశ్లీల ఫొటోలతో బెదిరిస్తోందనే చంపేశానన్న హోటల్ యజమాని!





**ముంబయి, జనవరి 4:** గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలీ హత్య కేసులో ఏడేళ్లపాటు జైలులో ఉండి ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన మాజీ మోడల్ దివ్య పహుజా (27) నిన్న గురుగ్రామ్‌లో దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. తాజాగా ఈ కేసుకు సంబంధించిన సిసిటివి ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అభిజిత్‌సింగ్ సహా మొత్తం అయిదుగురు వ్యక్తులు ఈ ఘాతు కానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దివ్య మృతదేహాన్ని మాయం చేసేందుకు ప్రయత్ని స్తుండగా వీరిలో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు అభిజిత్ దివ్యనుహోటల్ రూమ్‌కు తీసుకెళ్లి కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. హోటల్ యజమాని అయిన తనను అశ్లీల ఫొటోలతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం వల్లనే ఆమెను హతమార్చినట్లు అభిజిత్ అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. దివ్య సోదరి నైనా పహుజా వాదన మరోలా ఉంది. సందీప్ గడోలీ సోదరి సుదేశ్ కటారియా, సోదరుడు బ్రహ్మ ప్రకాశ్‌లే కలిసి అభిజీత్‌తో హత్య చేయించారని ఆరోపించింది. గడోలీ హత్య విషయానికి వస్తే 6 ఫిబ్రవరి 2016లో ముంబైలో జరిగిన కాల్పుల్ల గడోలీ మరణించాడు. గర్ల్‌ఫ్రెండ్ దివ్య సాయంతో ఉచ్చులోకి లాగి అతడిని చంపేసినట్లు ఆరోపించారు. ఈ కేసులో ఏడేళ్లపాటు జైలులో ఉన్న దివ్య ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చింది. అంతలోనే ఆమె హత్యకు గురికావడం కలకలం రేపింది.

**బ్లాక్‌మెయిల్‌చేస్తోందనే చంపేసా: దివ్య హత్య కేసులో నిందితుడి అంగీకారం**

మాజీ మోడల్ గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలి ప్రియురాలు దివ్య పహూజా హత్యకేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరంచేసారు. హత్యా నంతరం గురుగ్రామ్ హోటల్‌నుంచి మృతదేహాన్ని తరలించిన బిఎండబ్ల్యు కారును పోలీసులు పంజాబ్‌లోని పాటియాలాలో గుర్తించారు. కారులో దివ్యమృతదేహం ఉందాలేదా అనే అంశం పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. పాటియాలా లోని బస్‌స్టేషన్‌లో బిఎండబ్ల్యు కారు పార్క్‌చేసి ఉందని గురుగ్రామ్‌పోలీస్, క్రైమ్ డిప్యూటి కమిషనర్ విజయప్రతాప్‌సింగ్ తెలిపారు. దివ్య మృతదేహాన్ని పంజాబ్‌కు తరలించినట్లు అనుమా నిస్తున్న నిందితులు బాల్‌రాజ్, రవి బంగార్ పరారీలో ఉన్నారని వీరికోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు. దివ్యతోపాటు ప్రధాన నిందితుడు అభిజీత్‌సింగ్‌కు చెందిన సెల్‌ఫోన్లను స్వాధీనంచేసు కుంటున్నట్లు చెప్పారు. అయితే దివ్యవద్ద మరో ఫోన్ ఉందని, ఆమె సోదరిచెప్పిందని దానికోసం కూడా పోలీసులు వెతుకుతున్నారని తెలిపారు. కాగా పహూజా తన ప్రియుడు గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలి హత్యకేసులో ఏడేళ్ల జైలుశిక్ష అనుభవించి జూన్‌లో బెయిల్‌పై విడుదలయ్యాడు. గురగ్రామ్ లోని ఒక హోటల్‌లో విగతజీవిగా కనిపించారు. హోటల్‌యజమాని అభిజీత్ ఆమెను దారుణంగా హతనయచేసినట్లు పోలీసులు గుర్తించారు. సిసిటివి ఫుటేజిని పోలీసులు స్వాధీనంచేసుకుని అభిజీత్ సింగ్‌సహా మొత్తం ఐదుగురు వ్యక్తులు ఈఘాతు కానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దివ్య మృతదేహాన్ని మాయంచేసేందుకు ప్రయత్నిస్తుండగా వీరిలోముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అభిజీత్ మంగళవారం రాత్రే దివనయను హోటల్‌రూమ్‌కు తీసుకెళ్లి కాల్చిచంపినట్లు పోలీసులు తెలిపారు. తనకు చెందిన కొన్ని అశ్లీలఫొటోలు దివ్యఫోన్‌లో ఉన్నాయని, వాటిని డిలీట్‌చేయాలని చెప్పినా ఆమె వినిపించుకోలేదని నిందితుడు పోలీసులకు చెప్పినట్లుసమాచారం.

ఆఫొటోలతో అనేకసార్లు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి డబ్బులు డిమాండ్ చేయడంవల్లే ఆమెను హతమార్చినట్లు అభిజీత్ అంగీకరించినటున లపోలీసులు పేర్కొన్నారు. దివ్య సోదరినైనా పహూజా వాదన మరోలా ఉంది. సందీప్ గడోలి సోదరి సుధేష్ కటారియా, సోదరుడు బ్రహ్మ ప్రకాశ్‌లేకలిసి అభిజీత్‌తో హత్యచేయించారని ఆరోపించింది. గడోలి పరంగాచూస్తే 2016 ఫిబ్రవరి ఆరున ముంబైలో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లోమరణించాడు. ఆతని గర్ల్‌ఫ్రెండ్ అయిన దివ్య పహూజా సందీప్ వివరాలను పోలీసులకు చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈకేసులో ఏడేళ్లపాటు జైలులో ఉన్న దివ్య ఇటీవలే బెయిల్‌పై బయటకు వచినచంది. అంతలోనే ఆమె హత్యకు గురికావడం కలకలంరేపింది.



# లక్షదీవుల్లో మోడీ స్నార్కెలింగ్!

### సముద్రగర్భంలో జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించిన ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 4:** లక్షద్వీప్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. సముద్రం ఒడ్డునకూర్చుని కొంతసేపు సేద తీరారు. అంతేకాదు సముద్రంలో స్నార్కెలింగ్ కూడాచేశారు. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు, జీవరా శులను ప్రత్యక్షంగా వీక్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

లక్షదీవుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమా శ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంత మైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్ర ముగ్ధులను చేస్తు న్నాయి. 140 కోట్ల మంది భారతీ యుల సంక్షేమం కోసం నేను మరింత కష్టపడి ఎలా పనిచేయాలో ఈవాతావరణం నాకు నేర్పింది. సాహసాలు చేయాలనుకునేవారు మీ లిస్ట్‌లో లక్ష ద్వీప్‌నుకూడా చేర్చుకోండి అని మోడీ రాసుకొ చ్చారు. లక్షద్వీప్‌లో తాను స్నార్కెలింగ్ కూడా ప్రయత్నించినట్లు మోడీ తెలుపుతూ, ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు.

పగడపు దీవులు, చేపల ఫొటోలు పంచుకున్నారు. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం అని పేర్కొ న్నారు. స్నార్కెలింగ్ అనేది సముద్రం లోపల ఈత కొడతారు. ఈ స్నార్కెలింగ్‌తో సముద్ర గర్భంలో పర్యావరణాన్ని, జీవరాశులను అన్వేషించవచ్చు.

# మకరజ్యోతికి పరిమితి మేరకే అనుమతి!



**తిరువనంతపురం, జనవరి 4:** కేరళలో ఇసుకేస్తే రాలనంత మంది అయ్యప్ప భక్తులు కేరళ అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు రావడంతో భక్తుల సందడి కొనసాగుతోంది. శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో రావడంతో అయ్యప్పస్వామి దర్శనానికి ఆలస్యం అవుతుంది. ప్రస్తుతం శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి 10 గంటల నుంచి 12 గంటల సమయం పడుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తుల రాక శబరిమలకు విపరీతంగా ఉంది. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో మాలధారులు శబరిమలకు చేరుకుంటున్నారు. కేరళ అయ్యప్ప దర్శనానికి భక్తులు భారీగా వస్తున్న క్రమంలో ఈ మేరకు భక్తులు గంటల తరబడి లైన్‌లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ట్రావెన్ కోర్ దేవస్థానం ఎన్ని ఏర్పాట్లు చేసినా అక్కడ వసతులు అరా కొరగానే ఉన్నాయి. అయితే శబరిమలకు పోటెత్తుతున్న భక్త జన సాగరం నేపథ్యంలో, భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. మకరజ్యోతి దర్శనం కోసం పరిమితి మేరకే భక్తులను అనుమతి ఇస్తామని ట్రావెన్ కోర్ దేవస్థానం ట్రస్ట్ పేర్కొంది.

ఈ నెల 14న 40వేల మంది భక్తులకు, 15వ తేదీన 50వేల మంది భక్తులకు దర్శనం చేసుకోవ డానికి అనుమతి ఇచ్చింది. అంతేకాకుండా 14, 15 తేదీలలో మహిళలు, పిల్లలు రావొద్దని భక్తులను కూడా అప్రమత్తం చేసింది. అంతేకాకుండా ఈ నెల 10వ తేదీ నుంచి స్పాట్ బుకింగ్‌లను రద్దు చేసినట్లు సంచలన ప్రకటన చేశారు. శబరిమలలో అయ్యప్ప స్వామిని ప్రతీరోజూ లక్షకు తక్కువ కాకుండా అయ్యప్ప భక్తులు దర్శించుకుంటున్నారు. నవంబరు 17 నుంచి డిసెంబరు 27 వరకు మండల దీక్షకు వచ్చిన భక్తులే 32 లక్షల మంది ఉన్నట్లు ట్రావెన్ కోర్ దేవస్థానం పేర్కొంది. దీంతో ఏకంగా 241 కోట్ల రూపాయల ఆదాయం వచ్చినట్లు వెల్లడించింది.



## 73కు పెరిగిన భూకంప బాధితులు

**టోక్యో,జనవరి 4:**నూతన సంవత్సరం రోజునే భూకంపం బారిన పడిన జపాన్ సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఇషికావా ప్రిఫెక్చర్‌లో రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 73కి పెరిగింది.భారీ వర్షాలు, చంపేసే చలి కార ణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోం దని, అయినా సరే సహాయక చర్యల్ని ముమ్మరం చేసినట్లు ప్రధాని ఫుమియోకిషిదా చెప్పారు. సగం కూలిక భవనాల కింద ఇంకా చాలామంది చిక్కుకుని ఉన్నారని సహాయక సిబ్బంది అంచనా వేశారు. రాత్రంతా కేవలం నాలుగు డిగ్రీ సెల్సియస్ ఉష్ణో గ్రత ఉండడంతో చలిలో శిథిలాల వద్ద అన్వేషణ, గాలింపులకు ఆటకం ఏర్పడింది.

# అయోధ్య రామాలయంలో భక్తులకిచ్చే ప్రసాదం ఇదే



## తింటే వ్యాధులు దూరం!

**లక్నో, జనవరి 4:** దేవాలయాల్లో ప్రసాదానికి ప్రత్యేకత ఉంటుంది. కొంత మంది కేవలం ప్రసాదాల కోసమే గుళ్లకు వెళ్తారు. తిరుపతిలో లడ్డూ.. అన్న వరంలో గోధుమనూకతో చేసిన ప్రసాదం, విజయవాడ కనకదుర్గమ్మ ఆల యంలో పులిహోర.. శబరిమల అయ్యప్ప ఆలయంలో అవరణ పాయసం.. షిర్డీలో దూద్‌పేడా.. శ్రీకృష్ణ దేవాలయంలో మఖన్‌మిశ్రీ, ఇలా వేటకవే ప్రత్యేకత. మరి త్వరలోనే ప్రారంభం కానున్న అయోధ్య రామమందిరంలో ప్రసాదంగా ఏమి అందిస్తారనే ఆసక్తి నెలకొంది. రామమందిర ప్రారంభోత్స వానికి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నెల 22న ప్రాణప్రతిష్ఠ తర్వాత దర్శనంకోసం భక్తులకు అనుమతించనున్నారు. అయితే, రామాలయ సందర్శ నకు వచ్చే భక్తులకు అందజేసే ప్రసాదం విషయంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రసాదంగా ఏలకులను (ఇలాచీ దానా) అందించాలని ట్రస్టు నిర్ణయించింది. ఇది తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుందని అంటున్నారు. పంచదార, ఏలకులతో తయారుచేసి ఇలాచీదానను ఇప్పటికే దేశంలోని కొన్ని ఆలయాలల్లో భక్తులకు అంది స్తున్నారు.

దీంతో ఈ ప్రసాదం తయారీ బాధ్యతను రామ్‌విలాస్ అండ్ సన్స్ దుకాణానికి రామజన్మభూమి ట్రస్ట్ అప్పగించింది. ప్రసాదం తయారీ సంస్థ యజమాని బోల్ చంద్రగుప్తా మాట్లాడుతూ.. 'ఇలాచీదానా ఉదర సంబంధిత సమస్యలను పరిష్కరిస్తుంది.. పూర్వాంచల్ ప్రాంతం నుంచి కూడా వచ్చి దీన్ని ప్రసాదంగా మా వద్ద కొనుగోలు చేస్తారు' అని చెప్పారు. ప్రాణప్రతిష్ఠ జరగనున్న జనవరి 22లోపు 5 లక్షల ఇలాచీ దానా ప్రసాదం ప్యాకెట్లను ఆలయ ట్రస్టుకు అందించేందుకు తాము కృషి చేస్తున్నామని వివరించారు.

యాలకుల గింజల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని గుప్తా అన్నారు. దీనిలో పొటాషియం, మెగ్నీషియం సహా పలు ఔషధ గుణాలు ఉన్నాయని వివరించారు. ఇది ఉదర సంబంధిత సమస్యలకు చాలా చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు.

## ఇరాన్‌లో పేలుళ్లపై భారత్ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, జనవరి 4:** ఇరాన్‌లో జరిగిన జంట పేలుళ్లపై భారత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధిం చిందని విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లోని కెర్మన్ నగరంలో చోటు చేసుకున్న బాంబు పేలుళ్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈకఠినసమయంలో ఇరాన్ ప్రభుత్వం, పౌరులకు మాసానుభూతి తెలియచే స్తున్నాం. క్షతగాత్రులు త్వరలో కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం' అని జైశ్వాల్ పేర్కొన్నారు. కెర్మన్ నగరంలో బుధ వారం జరిగిన జంటపేలుళ్లలో దాదాపు100 మంది మృతి చెందగా, 200మందికిపైగా గాయపడ్డారు.

# షాకింగ్ ఘటన.. కోర్టులోనే జడ్జిపై దాడి చేసిన నిందితుడు!



**వాషింగ్టన్,జనవరి 4:** అమెరికాలోని కోర్టులో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. బెయిల్ నిరాకరించారన్న కోపంతో నిందితుడు తీర్పు చెబుతున్న జడ్జిమీదకు దూసుకెళ్లి దాడి చేశారు. ఈ అనూహ్య పరిణామం లాస్‌వెగాస్‌లోని కోర్టు హాలులో జరిగింది. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు కోర్టులోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. వివరాల ప్రకారం లాస్ వెగాస్‌లోని క్లార్క్ కౌంటీ డిస్ట్రిక్ కోర్టులో క్రిమినల్ కేసుపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో నిందితుడు 30 ఏళ్ల డియోబ్రా రెడెన్‌కు బెయిల్ ఇచ్చేందుకు మహిళా జడ్జి మేరికే హోల్డస్ నిరాకరించారు.

దీంతో రెచ్చిపోయిన నిందితుడు ఒక్కసారిగా జడ్జి బెంచ్ వద్దకు దూసుకొచ్చాడు. న్యాయమూర్తి వద్దకు దూకి దాడి చేశారు. పిడికిలితో పదేపదే కొట్టడంతో సాయం కోసం ఆమె కేకలు వేసింది. ఆమె పక్కనే ఉన్న క్లర్క్,సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించి అతడిని అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే నిందితుడి దాడిలో జడ్జితో సహా ఆమె సహాయకుడికి స్వల్పంగా గాయా లయ్యాయి.

ఇదంతా నిమిషాల వ్యవధిలో జరిగిపోయింది. నిందితుడి చర్యతో అక్కడ భయానక పరిస్థితి ఏర్పడింది. అనంతరం నిందితుడిని అరెస్ట్‌చేసి అతడిపై కొత్త నేరారోపణలు మోపి జైలుకు తరలించారు.

# నా అరెస్టుకు బిజెపి కుట్ర: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి 4:** మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఇడి విచారణకు గైర్హాజరైన విషయం విదితమే. దీనిపై తాజాగా ఆయన స్పందించారు. ఈ కేసులో రెండేళ్లుగా దర్యాప్తు జరుగుతున్నా, ఎన్నికలకు ముందే తనకు సమన్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కేవలం తనను అరెస్టు చేసేందుకు బిజెపి చేస్తున్న కుట్ర ఇది అని దుయ్యబట్టారు. 'గత రెండేళ్లుగా ఈ మద్యం కుంభకోణంవార్త అనేక సార్లు వింటున్నాం. ఈ సమయంలో బిజెపి తమ ఏజెన్సీలను ఉపయోగించి అనేక ప్రాంతాల్లో సోదాలు జరిపించింది. పలువుర్ని అరెస్టు చేయించింది. కానీ ఈ తనిఖీల్లో అవినీతి సొమ్ము అంటూ ఒక్క పైసా కూడా బయటపడలేదు. ఒకవేళ నిజంగానే అవినీతి జరిగితే ఆ రూ.కోట్లన్నీ ఎక్కడికి వెళ్లాయి?' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. వాస్తవానికి మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, ఈ కేసులో తనను విచారించడం బిజెపి ప్రధాన లక్ష్యం కాదని ఢిల్లీ సిఎం అన్నారు. 'ఇడి సమన్లు చట్ట వ్యతిరేకంగా ఉన్నాయని మా లాయర్లు చెప్పారు. అదే విషయాన్ని నేను ఇడి దృష్టికి తీసుకెళ్లా. కానీ వారి నుంచి ఎలాంటి వివరణా రాలేదు. నన్ను అరెస్టు చేయడానికే ఈ విచారణకు పిలుపు నిస్తున్నారు. వచ్చే లోక్‌సభ ప్రచారం చేయకుండా నన్ను అడ్డుకోవడమే బిజెపి లక్ష్యం' అని కేజ్రీవాల్ అన్నారు. నిజాయితీ తన అతిపెద్ద ఆస్తి అని, ఇలాంటి తప్పుడు ఆరోపణలతో తన పేరును చెడగొట్టడానికి బిజెపి చేస్తోందని మండిపడ్డారు. ఈ కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఇడి మూడుసార్లు సమన్లు జారీచేయగా ఆయన విచారణకు హాజరు కాలేదు. ఆయన ఇంట్లో సోదాలు జరిపే అవకాశముందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలను పోలీసు వర్గాలు తోసిపుచ్చాయి.

# సెక్స్ కుంభకోణంలో..

# బిల్‌క్లింటన్ సహా ప్రముఖుల పేర్లు!



**వాషింగ్టన్, జనవరి 4:** జెఫ్రీ ఎప్‌స్టీన్ సంబంధించిన సెక్స్ కుంభకోణం కేసుపత్రాలను అమెరికాలోని ఒక కోర్టు తాజాగా బహిర్గతం చేసింది. ఇందులో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ సహా పలువురు ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అమెరి కాను కుదిపేసిన హైప్రొఫైల్ సెక్స్‌కుంభకోణం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎఫ్‌స్టీన్ దుర్మార్గాల చిట్టాలు న్యూయార్క్ కోర్టు తాజాగా బయటపెట్టింది. ఈకేసుకు సంబం ధించిన రహస్య పత్రాలను బహిర్గతం చేసే ప్రక్రి యను ప్రారంభించారు.

తొలి విడతగా 40పత్రాలను విడుదల చేశారు. ఈ కుంభకోణంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, డొనాల్డ్‌ట్రంప్‌సహా పలువురు ప్రముఖులు, సంపన్నుల పేర్లు బయటకు వచ్చాయి. తాజాగా విడుదల చేసిన పత్రాల్లో చాలా వరకు ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన న్యూస్‌పేపర్ కథనాలు.. టీవీ డాక్యుమెంటరీలు, ఇంటర్వ్యూలు, బాధితుల వాంగ్మూలాలు ఉన్నాయి.అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో ఎప్‌స్టీన్ సాన్నిహిత్యం, బ్రిటన్ రాజకుటుంబానికి చెందిన ప్రిన్స్ ఆండ్రూపై వచ్చిన ఆరోపణల వంటి వివరాలు వీటిలో ఉన్నాయి.ఈ డాక్యుమెంట్లలో పాప్ ఐకాన్ మైఖేల్ జాక్సన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా దాదాపు 200 మంది ప్రముఖుల పేర్లు ఉండటం గమనార్హం.ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు చేసిన జొహన్నా సొబెర్గ్ ఇచ్చిన వాంగ్మూలంలో మైఖేల్ జాక్సన్ ప్రస్తావన ఉంది.ఎప్‌స్టీన్‌కు చెందిన ఫ్లోరిడాలని పామ్ బీచ్ నివాసంలో తాను ఒసారి ఆయన్ను కలిసినట్లు పేర్కొన్నారు. అయితే అప్పుడు ఆ పాప్ స్టార్ తనను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని తెలిపారు.

సొబెర్గ్ ఇచ్చిన మరో వాంగ్మూలంలో ఆమె ప్రిన్స్ అంద్రూపై సంచలన ఆరోపణలు చేశారు. 2001లో తాను న్యూయర్క్ వెళ్లినప్పుడు ఎప్‌స్టీన్ నివాసంలో ఓ గ్రూప్ ఫొటో దిగామని ఆమె తెలి పారు. అప్పుడు ప్రిన్స్ తనని అసభ్యంగా తాకినట్లు పేర్కొన్నారు. ఇదే వాంగ్మూలంలో బిల్ క్లింటన్. ట్రంప్ పేర్లను కూడా ఆమెప్రస్తావించారు. 'న్యూయార్క్‌కు వెళ్తున్నప్పుడు వాతావరణ పరిస్థి తులు అనుకూలించకపోవడంతో ఎప్‌స్టీన్ తన ప్రైవేట్ జెట్‌ను న్యూజెర్సీలోని అట్లాంటిక్ సిటీకి మళ్లించాడు. అక్కడ మేం కొన్నిగంటలపాటు ట్రంప్ క్యాసినోలో ఉన్నాం అయితే, నేను ఆయనని కలవ లేదు. ఇక బిల్ క్లింటన్‌ను కూడా నెనెప్పుడూ ప్రత్యక్షంగా కలవలేదు. ఆయన బాలికలు, యువ తులంటే ఇష్టమని ఎప్‌స్టీన్ ఒసారి నాతో అన్నాడు' అని సొబెర్గ్ వాంగ్మూలం ఇచ్చినట్లు ఆ పత్రాల్లో ఉంది. ఈ కేసులో బిల్ క్లింటన్ పేరు దాదాపు 50 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. గొలుసుకట్టు పథ కాన్ని పోలినట్లు ఎప్‌స్టీన్ పాల్పడిన సెక్స్‌కుంభ కోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలి సిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం డబ్బుఇచ్చి.. మరోయువతిని బంగ్లాకు తెస్తే ..పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడు. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి.. మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత మొత్తం కమిషన్ ఇస్తా నని ఆశచూపేవాడు. దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. అప్పుడు అతడ్ని అతన్ని అరెస్టు చేసి కొన్ని నెలలు పాటు జైల్లో ఉంచారు. 2019లో మీటూ ఉద్యమం సమయంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రాగా అతడిని అరెస్టు చేశారు. అదే ఏడాది అగస్టులో అతడు జైల్లో అనుమానస్పద స్థితిలో మరణించాడు. అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తేల్చారు.

## సైనిక చర్యకు దిగుతామని హౌతీలకు అమెరికా వార్నింగ్

**వాషింగ్టన్, జనవరి 4:** హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులను నిలిపివేయాలని అమెరికా సహా 12 మిత్రదేశాలు పిలుపునిచ్చాయి. లేనిపక్షంలో సైనిక చర్యను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేశాయి. ఇదే చివరిసారి మరోసారి హెచ్చరికలు ఊహించకూడదని పేర్కొంటూ ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధానికి వ్యతిరేకంగా హౌతీ ఉగ్రవాదులు ఎర్ర సముద్రంలో డిసెంబర్ 19 నుంచి ఇప్పటివరకు 23 దాడులకు పాల్పడ్డారు. చట్టవిరుద్ధమైన దాడులను తక్షణమే ముగించాలి. నిర్బంధించిన ఓడలు, సిబ్బందిని తక్షణమే విడుదల చేయాలని పిలుపునిస్తున్నాం. హౌతీలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నారు. జలమార్గాలలో వాణిజ్య ప్రయాణాలపై బెదిరింపులకు పాల్పడితే తర్వాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని అమెరికా మిత్రదేశాలు హెచ్చరించాయి. ఎర్ర సముద్రంలోఓడలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో అంతర్జాతీయ సహనం దెబ్బతింటుందని అమెరికా మిత్రదేశాలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ ప్రకటనపై అమెరికా, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బెల్జియం, కెనడా, డెన్మార్క్, జర్మనీ, ఇటలీ, జపాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్ సంతకాలు చేశాయి. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల దాడితో యుద్ధం ప్రారంభం అయింది. హమాస్ ఉగ్రవాదులను అంతం చేసే దిశగా ఇజ్రాయెల్ ముందుకు వెళుతోంది. గాజాపై భీకర యుద్ధం చేస్తోంది. ఇప్పటివరకు జరిగిన యుద్ధంలో హమాస్ వైపు 22వేలకు పైగా మంది మరణించారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని నిరసిస్తూ యెమెన్ ఆధారిత హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులు చేస్తున్నారు.

## అమెరికాలో రాష్ట్రాల క్యాపిటల్ భవనాలకు బాంబు బెదిరింపులు!

**న్యూయార్క్, జనవరి 4:** అమెరికాలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. పలు రాష్ట్రాల క్యాపిటల్ భవనాల్లో పేలుళ్ల జరుపుతామని బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా భవనాలను ఖాళీ చేయించారు. కనెక్టికట్, జార్జియా, కెంటుకీ, మిచిగాన్, మిన్నెసోటా, మిస్సిస్సిప్పి, మిచిగాన్, మోంటానా స్టేట్ హౌస్ కార్యాలయాలకు బెదిరింపు వచ్చాయి. దుండగులు ఈ మెయిల్ ఐడి ద్వారా ఆయా కార్యాలయాలకు బెదిరింపు సందేశాలు పంపించారు. దీంతో ఆయా క్యాపిటల్ భవనాలను ఖాళీ చేయించి బాంబు స్క్వాడ్ బృందాలు గాలింపు చేపట్టాయి. అయితే ప్రస్తుతానికి ఎలాంటి పేలుళ్ల ఆనవాళ్లు లభించలేదని అధికారులు తెలిపారు. దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. మరోవైపు అమెరికా దాడిలో మరణించిన ఇరాన్ జనరల్ ఖాసీం సులేమానీ సంస్మరణ ర్యాలీలో భారీ పేలుడు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనుక అమెరికా, ఇజ్రాయల్ హస్తం ఉందని ఇరాన్ ఆరోపిస్తోంది.

05-1Pg6exHMNWJQE :Layout 1 1/1/02 6:39 AM Page 1



# దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు.. శనగలదండతో అలంకరణలు

**శ్రీకాళహస్తి,జనవరి 4 ప్రభాతవార్త:** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు.ఈ నేపధ్యంలో గురుదక్షిణామూర్తికి షోడషాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు.ఈ నేపధ్యంలో కర్నూలువీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు.ఇక్కడ అన్నాభిషేకలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో ముక్తి శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు



నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా వారి సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడ ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపడం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు.

తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు,పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏఈ ధనపాల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్,సూపరింటెండెంట్ నాగభూషణం స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో పార్టీ అభిమానుల్లో ఉత్సాహం

## - ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మూడు శాసనసభ స్థానాల్లో అలజడి - రఘువీరా.. శైలజానాథ్ దారెటు?



**అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో పూర్తిగా దెబ్బతిన్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ బలపడుతుందా కొంత మేరైనా పోటీ ఇస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థులు శాసనసభ స్థానాల్లో గెలుస్తారో లేదో కానీ ఒక మేర ఓట్లు సాధించినా అది వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు నష్టం చేకూరుతుందని టిడిపి మద్దతు దారులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు తెలుగుదేశం అభ్యర్థులకు పడుతుందని కాంగ్రెస్ అభ్యర్థులకు పడితే అది టీడీపీకి మైనస్ అని మా నాయకుడు వైఎస్ జగన్ కాదని వైసీపీ వారు అటు వెళ్లరని వైసీపీ మద్దతు దారులు వాదిస్తున్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమార్తె, సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సోదరి అయిన వైఎస్.షర్మిల గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో చేరడం చర్చనీయాంశమైంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై ఏ మేరకు ఉంటుంది. వైఎస్.షర్మిల, ఏ పోస్టు తీసుకుంటుంది, వైఎస్ షర్మిల ప్రసంగాలు ఎలా ఉంటాయన్నది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఇటు శాసనసభ కానీ, అటు లోక్ సభకు కానీ ఎవరూ గెలవలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణం అన్న కారణంతో ఏపి ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం లేదని చెప్పవచ్చు. అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్.రఘువీరారెడ్డి పిసిసి అధ్యక్షునిగా 2014, 2019 ఎన్నికల్లో అభ్యర్థులను బరిలో దింపారు. అయితే రాష్ట్రంలో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మధ్య పోరు జరిగింది కానీ కాంగ్రెస్ ఎక్కడా నిలబడలేక పోయింది. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ మద్దతు దారులు ఎక్కువ శాతం మంది వైఎస్ జగన్ వెంట నడిచి వైసీపీలో చేరిపోవడంతో కాంగ్రెస్ భారీగా దెబ్బతినింది. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ రాకతో ఏపి కాంగ్రెస్‌మళ్లీ బలపడుతుందా, జిల్లా కాంగ్రెస్ కార్యాలయాలు మళ్లీ కలకలలాడుతాయా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మడకశిర మండలం నీలకంఠాపురంకు చెందిన ఎన్.రఘువీరారెడ్డి ప్రస్తుతం సిడబ్ల్యూసి మెంబర్‌గా ఉన్నారు. కర్ణాటక ఎన్నికల నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం అసెంబ్లీ నుంచి పోటీ చేయాలని రఘువీరారెడ్డిని కోరుతూ గత కొద్ది రోజులుగా కళ్యాణదుర్గం ప్రాంత అభిమానులు ఊరూరా తిరిగి రఘువీరారెడ్డిని గెలిపించండి అని కరపత్రాలను పంచుతున్నారు. కళ్యాణదుర్గం ప్రాంత కాంగ్రెస్ అభిమానులు ఇటీవల కళ్యాణదుర్గం నుంచి నీలకంఠాపురం వరకు పాదయాత్ర చేసి రఘువీరారెడ్డిని బరిలో దిగాలని కోరడం కూడా జరిగింది. ఈ పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి ఎన్.రఘువీరారెడ్డి లేదా ఆయన కూతురు కాంగ్రెస్ తరుపున పోటీ చేసే అవకాశం కూడా లేకపోలేదు. ఇదే సమయంలో కర్ణాటక ఎన్నికల సమయంలో రఘువీరారెడ్డి సిడబ్ల్యూసి సభ్యుని హోదాలో మడకశిరకు సమీపంలోని కర్ణాటకలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో కర్ణాటకలోని తుమకూరు లోక్ సభ నుంచి పోటీ చేయాలని రఘువీరారెడ్డిని ఆ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ పరిస్థితుల్లో కర్ణాటక నుంచి లోక్ సభకు వెళ్లడమా, కళ్యాణదుర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేయడమా అన్నది తర్జన భర్జనకు గురవుతూ వచ్చారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ కర్ణాటక ఎన్నికల్లో తుమకూరు లోక్ సభలో మెజార్టీ అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంపిగా నిలబడేందుకు అక్కడ పరిస్థితులు బాగున్నాయి. అయితే తాజా పరిణామాల వల్ల వైఎస్ షర్మిలను కాంగ్రెస్ పార్టీ ఏపి రాజకీయాల వైపు మళ్లించే అవకాశం ఉండటంతో సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి ఆంధ్రప్రాంతాన్ని వదిలి కర్ణాటకకు వెళ్లి పోటీచేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు.

**మాజీ మంత్రి శైలజానాథ్ దారెటు :** శింగనమల మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి డా.శైలజానాథ్ ఎన్.రఘువీరారెడ్డి తర్వాత పిసిసి అధ్యక్షునిగా పని చేశారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నుంచి గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాంలో మంత్రిగా కూడా పని చేశారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు డాక్టర్ శైలజానాథ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉండేది. అయితే కాంగ్రెస్ పరిస్థితి దెబ్బతింటూ రావడంతో ఈ ఎన్నికల్లో డాక్టర్ శైలజానాథ్ తెలుగుదేశం లేదా వైసీపీ వైపు వెళ్లే అవకాశం ఉందని గత కొద్ది నెలలుగా సోషియల్ మీడియాలో చర్చ జరిగింది. ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాల్లో కూడా అంతంత మాత్రంగానే పాల్గొంటున్నారు. వైఎస్.షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ మళ్లీ యాక్టివ్ అవుతాడా.. శింగనమల నుంచి పోటీ చేస్తాడా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. వైఎస్.షర్మిల చురుగ్గా పాలొ ్గంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం, శింగనమల, మడకడశిర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ కొంత బలపడే అవకాశం ఉంది. సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి క్రియాశీలకంగా వ్యవహరిస్తే పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

# మాజీ కౌన్సిలర్ టిడిపి నేత బొందిలి బాలాజీసింగ్ హఠాన్మరణం

**జగ్గయ్యపేట, జనవరి 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బొందిలి బాలాజీసింగ్ (55) గురువారం హఠాన్మరణం చెందారు. రెండు దఫలుగా మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిచి పట్టణాభివృద్ధిలో కౌన్సిలర్‌గా, బిసి నేతగా తన వంతు పాత్ర నిర్వహించారు. హృద్రోగంతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను బాలాజీ పార్థివ శరీరంపై పుష్పమాల అలంకరించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటి సభ్యులు శ్రీరాం ధనుంజయ (చినబాబు) బాలాజీ కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలాజీ లేని లోటు పార్టీకి పూడ్చలేనిదన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాలాజీ కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియపర్చారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 4, ప్రభాతవార్త :** దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్ష వరకు ఉచితంగా వైద్యం అందిస్తుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వవైద్యశాలలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావులతో కలిసి ఉదయభాను పరిశీలించారు. పట్టణంలోని 6, 9 సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీచేశారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షలకు మించి వైద్యం చేసేవారు కాదన్నారు. నేడు రూ.25 లక్షల వరకు అవకాశం కల్పిస్తూ సిఎం జగన్మోహనరెడ్డి నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. ప్రభుత్వవైద్యశాలలో కోహెన్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ నిధులు రూ.23 లక్షలతో చేపట్టిన జనరల్ వార్డు, మార్చురీ, డైనింగ్ హాలు తదితర అభివృద్ధి పనులను




ఆయన పరిశీలించారు. రూ.30 లక్షల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, ఇన్ అవుట్ గేట్లు ఏర్పాటుతోపాటు ప్రధాన ద్వారం వద్ద మినీ వాటర్ ఫౌంటెన్‌ను పనులను పరిశీలించి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థాన ధర్మకర్త నంబూరి రవి, ఆసుపత్రి అభివృద్ధికమిటి సభ్యులు కఠారి హరిబాబు (ఆర్య) పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు. కాగా ప్రభుత్వవిప్ ఉదయభాను ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాజన్న ఉచిత భోజనశాలలో 156వ రోజు గురువారం 1500ల మంది వరకు నిరుపేదలు, వృద్ధులు, నిరాశ్రయులు ఆకలి తీర్చుకున్నారు.

# రాష్ట్రంలో బిసి నాయకత్వాన్ని తయారు చేసింది టిడిపియే

>> వెనుకబడిన వర్గాలతోనే. అని అన్నారు.. నన్ను నమ్మి కష్టాల్లో అండగా నిలిచి స్ఫూర్తినిచ్చిన బిసిలను జీవితంలో మర్చిపోలేని అన్నారు.. జగన్ పాలనలో రెడ్లు కూడ బాగుపడలేదని, నలుగురు రెడ్లే బాగుపడ్డారన్నారు.. పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి మాత్రమే బాగుపడ్డారన్నారు.. వీరు బాగుపడితే రాష్ట్రంలోని రెడ్లంతా బాగుపడినట్టేనా? అని అన్నారు. రైతులుగా ఉన్న రెడ్లు తీవ్రంగా నష్టపోయారని చంద్రబాబు తెలిపారు.. రెడ్డి సామాజికవర్గంలోనూ వ్యాపారులు, కాంట్రాక్టులు నష్టపోయారని తెలిపారు.

**వైఎస్సార్సీ ప్రభుత్వంలో లబ్ధిపొందింది జగన్ కంపెనీలే:**

అబద్ధాలు చెప్పటంలో జగన్ దిట్ట అని, తాను చెప్పింది ఎదుటివాళ్లు నమ్మాలనే ఉద్దేశ్యంతోనే జగన్ కళ్లు ఆర్పుతూ అబద్ధాలు చెబుతుంటారన్నారు. వైకాపా ప్రభుత్వం లబ్ధిపొందింది జగన్ కంపెనీలు మాత్రమే అన్నారు. ఆయన పత్రిక, టివి ఛానల్ మాత్రమే బాగుపడ్డాయి తప్ప ఎవరూ బాగుపడలేదన్నారు. ఈ ప్రభుత్వంలో బిసిలుబాగుపడిన దాఖలాలు లేవన్నారు.. పేదలను ఆర్థికంగా చిదిమేశారని, ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.. బుద్ధి, జ్ఞానం లేకుండా విద్యుత్ చార్జీలు పెంచారని, చెత్తపైన చెత్తపన్ను వేసిన చెత్త సిఎం జగన్ మాత్రమే అన్నారు. జగన్ పనైపోయిందని, మళ్లీ గెలిచే అవకాశం లేదన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలని, తెలుగుజాతికి పూర్వవైభవం రావాలన్నారు. నేను అవకాశం ఇస్తాను. .నాయకులుగా తయారు కావాల్సిన బాధ్యత మీదే అని అన్నారు. జనాభాలో 50శాతం బిసిలే ఉన్నారన్నారు.. బిసిలకు రాజకీయ ప్రాధాన్య, ఆర్థిక వెసులుబాటు లేదని గుర్తించి న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

**'జయహో బిసి' చారిత్రాత్మకం:**

జయహో బిసి.. ద్వారా ఒక చారిత్రాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. చరిత్ర తిరగరాయటానికి మనమంతా ఇక్కడ సమావేశమయ్యామని అన్నారు. 40 రోజుల్లో ప్రజల్లో ఉండి ఏయే కార్యక్రమాలు చేయాలో నిర్ణయించి చైతన్యం తీసుకురావాలన్నారు.. బిసిలకు లేని నైపుణ్యం ఏంటి.. లేని నాయకత్వం ఏంటి. అని అన్నారు.

**రిజర్వేషన్ల కోతతో బిసిలకు అన్యాయం :**

స్థానిక సంస్థల్లో బిసిలకు 20శాతం రిజర్వేషన్లను ఎన్టీఆర్ ప్రవేశపెడితే.,, దాన్ని 34శాతానికి తాను పెంచానని చంద్రబాబు తెలిపారు.. లక్షల మందిని నాయకులుగా తయారు చేశామని అన్నారు. నాయకుడిగా ఒక అవకాశం కల్పిస్తేనే తన ప్రతిభను నిరూపించుకునే అవకాశం వస్తుందన్నారు.. వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక 34శాతం ఉన్న రిజర్వేషన్లును 24శాతానికి తగ్గించిందన్నారు. దీంతో 16,500 మంది పదవులు కోల్పోయారని తెలిపారు..

**ఆదరణ పథకంతో బిసిలకు చేయూత**

బిసిలకు చేయూతనిచ్చేందుకు సమైక్యాంధ్రలోనే ఆదరణ పథం ప్రవేశపెట్టామన్నారు. ఆధునిక పనిముట్లు అందించామని తెలిపారు. వెయ్యి కోట్లు ఖర్చుపెట్టి లక్షల మందికి 90శాతం సబ్సిడీతో పరికాలు అందించామన్నారు. 5 లక్షలమందికి బిసి కార్పొరేషనర్ ద్వారా రుణాలు అందించామన్నారు.. కానీ ఈ నాలుగున్నరేళ్లలో బిసిలకు ఒక్క రూపాయి అయినా ఈ ప్రభుత్వం మీకు ఇచ్చిందా? అని ప్రశ్నించారు.

**ఏ మొఖంతో సాధికార యాత్ర చేస్తారు?**

బిసి సబ్‌ప్లాన్ ద్వారా పదేళ్లలోరూ.37వేల కోట్లు ఖర్చుచేశామని, అధికారంలో వస్తే ఏడాదికి రూ.15వేల కోట్లు ఖర్చుచేస్తామని చెప్పారని, ఒక్క రూపాయి అయినా బిసిలకు ఖర్చుచేశారా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఏడాదికి రూ.15వేల కోట్లు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా సాధికార యాత్ర చేసే హక్కు ఎవరిచ్చారని అన్నారు. అడుగడుగునా బిసిలకు నమ్మక ద్రోహమే చేశారన్నారు.

**వైఫల్యాలపై మాట్లాడితే తప్పుడు కేసులా?**

ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడతే కేసులు పెడుతున్నారని, అచ్చెనాయుడుతో బోణీ చేసి, హోదాను బట్టి కేసులు పెట్టారన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చా రాష్ట్రంలో 300 మంది బిసిలను పొట్టనబెట్టుకున్నారన్నారు. టిడిపికి చెందిన 74 మంది కార్యకర్తలను దారుణంగా చంపేశారన్నారు.

**పేదరికం లేని సమాజమే నా ఆలోచన:**

అంచలంచెలుగా బిసిలకు పెద్దపీట వేసింది టిడిపి అన్నారు.క్షేత్రస్థాయిలో వెళ్లినపుడు బిసిల్లో పలుకుబడి ఉన్న వాళ్లను పిలిచి వారి ఆలోచన తీసుకోండని, పేదరికం లేని సమాజమే నాఆలోచన అన్నారు. బిసిలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత టిడిపి తీసుకుంటుందన్నారు. జయహో బిసి ప్రచార రథాలను పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి చంద్రబాబు ప్రారంభించారు.. 25 పార్లమెంట్లకు గానూ ఒక్కో పార్లమెంట్‌కు 2 రథాల చొప్పున ప్రారంభించారు.. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో బిసి నేతలు పర్యటించి బిసిలక టిడిపి గతంలో ఏంచేసింది.. మళ్లీ అధికారంలోకి రాగానే ఏం చేయబోతోందన్నారు.



కబడ్డీపోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆశీర్వదిస్తున్న మంత్రి రోజా

# క్రీడాభివృద్ధికి పెద్దపీట : మంత్రి రోజా

**నగరి, జనవరి 4 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా క్రీడలకు పెద్దపీట వేస్తోందని మంత్రి రోజా అన్నారు. గురువారం తన నివాసం వద్ద జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వెళ్లే అండర్-17 బాలురను ప్రోత్సహించి జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిభను చాటి చెప్పాలని ఆశీర్వదిస్తూ సాగనంపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తగిన ప్రోత్సాహం ఉంటే క్రీడల్లో తాము రాణిస్తామంటూ రాష్ట్ర క్రీడాకారులు నిరూపిస్తున్నారన్నారు. ఎన్నడూ లేని ప్రోత్సాహం క్రీడలకు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తుండడంతో జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేవారి సంఖ్య జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించేవారి సంఖ్య పెరిగిందన్నారు. 48 క్రీడాంశాల్లో జాతీయ స్థాయిలో హాజరయ్యే క్రీడాకారులకు ఇప్పటి వరకు క్రీడా చరిత్రలో లేని విధంగా ట్రాక్‌షూట్, షూస్, మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు రిజర్వేషన్‌తో కూడిన రవాణా సౌకర్యం, ఎన్ని రోజులు క్రీడలు నిర్వహించినా అన్ని రోజులకు భోజన వసతి ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఇది క్రీడా రంగంలో 'నా భూతో-నా భవిష్యత్' అన్నారు. చౌడేపల్లిలో జరిగిన అంతర్ జిల్లాల పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు గత వారం రోజులుగా నగరి పట్టణంలో కోచింగ్ క్యాంపు జరుగుతోందన్నారు. క్యాంపులో శిక్షణ పొందిన వారు నేడు జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు తెలంగాణ కామారెడ్డిలో జరిగే పోటీలకు వెళుతున్నారన్నారు. ఆ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర ప్రతిభను చాటాలంటూ ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ తమకు ఎన్నడూ లేని ప్రోత్సాహం ప్రభుత్వం అందిస్తుంది కనుకే తాము ఉత్సాహంగా పాల్గొంటున్నామని జాతీయ స్థాయి వరకు వెళ్ళగలుగుతున్నామని అన్నారు. క్రీడాకారుల తరపున ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్‌బాబు, కోచ్‌లు ఎస్.మణి, ఎస్.రాజా, సుమన్, చంద్ర ప్రభుత్వానికి, క్రీడాశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



# బాధితులకి అండగా ఉంటాం

## బాధిత కుటుంబానికి నారా భువనేశ్వరి పరామర్శ

**బూర్జ ,ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం తోటవాడ గ్రామంలో స్వర్గీయ గేదెల సాంబమూర్తి కుటుంబాన్ని నారా భువనేశ్వరి గురువారం సాయంత్రం పరామర్శించారు. నవంబర్ 9వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో సాంబమూర్తి మరణించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబంతో మమేకమయ్యారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్యకు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.3లక్షలు విలువ చేసే చెక్కును అందజేశారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఆమెతో పాటు శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు. మండలంలో ధర్మానపేట గ్రామంలో గొర్లె తిరుపతిరావు (73) తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్‌తో గుండెపోటుకు గురై మృతి చెందారు. అలాగే ఇదే మండలం పాటూరు గ్రామానికి చెందిన గొండు ఎర్రయ్య (56) కూడా గుండెపోటుతో మృతి చెందారు. ఇరువురు కుటుంబ సభ్యులకు 3లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎంపీటీసీ గొర్లె సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాం

## - రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఐదేళ్లుగా రూ.83,556 కోట్లు ఖర్చు

## - రాష్ట్ర భూగర్భ గనులు, అటవీ, విద్యుత్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**చిత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త:** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారని రాష్ట్ర భూగర్భగనులు, అటవీ, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనాననరు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో గురువారం జిల్లా స్థాయి పెన్షన్ల పంపిణీ కానుక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కాగా జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్ప, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అర్టీసీ వైస్ ఛైర్మన్ ఎసి విజయానందరెడ్డి, డిఆర్ఓ రాజశేఖర్, మేయర్ అముదలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా అవ్వాతాతలకు 3 వేల రూపాయల పెన్షన్‌ను అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 8వ తేదీ వరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99.5 శాతం నెరవేర్చారన్నారు. సిఎం వైఎస్ జగన్ పేదరికం అర్హతగా నిర్ణయించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 5 సంవత్సరాల్లో 83.556 కోట్ల రూపాయలను పెన్షన్ల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. వాలంటీర్లు ప్రతి నెల 1వ తేదీ ఇంటి తలుపు తట్టి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. పాడి రైతును ఆదుకొనే విధంగా పాల మద్దతు ధరను పెంచడం జరిగిందన్నారు. జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల కష్టం విన్నాను! నేను వున్నాను! అంటూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల సామాజిక పెన్షన్లను మంజూరు చేసి నెలకు 1,200 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. గతంలో పెన్షన్ అర్హత 65 సంవత్సరాలు వుంటే దానిని సిఎం వైఎస్ జగన్ 60 సంవత్సరాలకు తగ్గించారన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పెన్షన్ కానుకకు గొప్ప స్థానం వుందన్నారు. ఈ ఆర్థిక సహాయం వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, వితంతువులు, కళాకారులు మొదలైన వారికి వైద్య, రోగు వారి ఖర్చులకు ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ దేశంలో పేదల గురించి ఆలోచిస్తున్న ఏకైన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాల్లోని పేద కుటుంబాలను సిఎం ఆదుకొంటున్నారన్నారు. ఎమ్మెల్యే ఆరణి



సామాజిక పెన్షన్ మెగా చెక్కును లబ్దిదారులకు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ రెడ్డప్ప, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు.

శ్రీనివాసులు మాట్లాడుతూ సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 వేల నుండి రూ.3 వేలకు పెన్షన్ మొత్తంను పెంచి పంపిణీ చేశారన్నారు. గ్రామ స్వరాజ్య స్థాపన కోసం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి గాంధీజీ కలలను సిఎం వైఎస్ జగన్ సకారం చేశారన్నారు. చిత్తూరు నియోజకవర్గంను పంచాయతీరాజ్, ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు.

చిత్తూరు నియోజకవర్గ పరిదిలో 30 వేల మందికి సామాజిక పెన్షన్లు అందిస్తున్న ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూ.2 వేల నుండి పెన్షన్ మొత్తంను రూ.3 వేలకు పెంచి వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికి చేరవేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, స్త్రీ శిశుసంక్షేమశాఖ జోనల్ ఛైర్‌పర్సన్ శైలజారెడ్డి, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, మెప్మా పిడి రాధామ్మ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యుటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 6న జెఎన్‌టియుఎ స్నాతకోత్సవం

## - హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్:విసి రంగజనార్ధన్



**అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త** జెఎన్‌టియుఏ 13వ స్నాతకోత్సవ వేడుకలను శనివారం (6న) నిర్వహించనున్నట్లు జెఎన్‌టియుఏ విసి రంగజనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏలో గురువారం విసి రంగ జనార్ధన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెఎన్‌టియుఏ 2008లో కాలేజీ నుంచి యూనివర్సిటీగా మారిందన్నారు. 2010లో మొదటి స్నాతకోత్సవం నిర్వహించారన్నారు. 13వ స్నాతకోత్సవం శనివారం జరగనుందని ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారన్నారు. అదే విధంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులకు హాజరు కానున్నారన్నారు. 2021-22, 2022-23కు విద్యా సంవత్సరానికి సంబంధించి 71 మందికి బంగారు పథకాలు ఈ సందర్భంగా అంద జేయడం జరుగు తుం దన్నారు. అదే విధంగా 265 మందికి పిహెచ్‌డి డిగ్రీ పట్టాలు అందించడం జరుగు తుందన్నారు. అదే విధంగా మూడు కేటగిరిలకు సంబంధించి 86,142 మందికి డిగ్రీలను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. గతంలో పోల్చితే గోల్డ్ మెడల్స్ ఈ ఏడాది పెరిగాయన్నారు.

జెఎన్‌టియుఏ ఆడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మికి నాలుగో గురువారం మార్గశిర మాసోత్సవాలు



విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో గత నెల 13న ప్రారంభమైన మార్గశిర మాసోత్స వాలు సందర్భంగా శ్రీ చక్ర నవ వర్ణార్చన, లక్ష్మీహోమం, వేదపారాయణ, సప్తశతి పారాయణ, మహా విద్యాపారాయణ నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 40 మంది ఉభయ దాతలు పాల్గొన్నారని అమ్మవారి దర్శనంకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పెందుర్తి, సింహాచలం, గాజువాక, మధురవాడ ప్రదేశాల నుంచి 4 ఉచిత బస్సు సర్వీసులను శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంకు - మిగతా 8లో

## గాజువాక... వై కా (పు)పాలో లొల్లి...!

-మాకు ఒక అవకాశం ఇవ్వండి...? -సామాజిక సమీకరణంగా... మేమూ అర్హులమే...? - చాప కింద నీరులా 'చందు' పదవికి ఎసరు..?

-వార్డు సభ్యురాలి ఫేస్ బుక్‌లో వైరల్ అవుతున్న 'మెసేజ్' - వర్గ పోరుకు తెరలేపిన.. 68వ వార్డు సభ్యురాలు భర్త..?




గాజువాక , జనవరి4,ప్రభాతవార్త

నియోజకవర్గం ఇంచార్జ్ మార్పుతో గాజువాక వైకాపాలో రగులుతున్న అసమ్మతి సెగలు ఇంకా చల్లారక ముందే, మాకూ..... ఒక చాన్స్ ఇవ్వాలంటూ కాపు సామాజిక వర్గంనకు చెందిన, కొడి గుడ్డు మంత్రి బంధువైన వార్డు సభ్యురాలి పేరుతో మేసేజ్ ఫేష్‌బుక్‌లో గురువారం వైరల్ అవడంతో ఫ్యాన్ పార్టీలో గుబులు రేకెత్తిస్తుంది. కొద్దిరోజుల క్రితం టిఎన్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో - మిగతా 8లో

## రికార్డు సమయంలో రామాయపట్నం పోర్టు

### - వైసిపి రాజ్యసభ ఎంపి విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త



కేవలం 18 నెలల్లోనే రామాయపట్నం పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధికి ఇస్తున్న ప్రాధన్యతకు ఇదో ప్రత్యక్ష ఉదాహరణని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా గురువారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. పోర్టులో తొలి నౌక త్వరలో లంగరు కానుందని అన్నారు. నెల్లూరు జిల్లాలో 4092 కోట్లతో నిర్మాణం చేపట్టిన పోర్టుకు 2022లో సీఎం జగన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. రామాయపట్నం పోర్టు వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతోందన్నారు.

**ఆరోగ్య సురక్షలో ఇంటి వద్దకే మందులు**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణే లక్ష్యంగా జగన్మోహన్ ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు చేపడుతోందని విజయసాయిరెడ్డి అన్నారు. జగనన్న సురక్షలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇంటి వద్దకే మందులు అందించేందుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి తపాలా లో విలేజ్ క్లినిక్స్‌కు మందులు సరఫరా చేసి, క్లినిక్స్ నుంచి సీహెచ్‌ఓల ద్వారా ప్రజలకు మందులు అందించేందుకు రంగం సిద్ధం చేసినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు.

**అమెరికా, పలు దేశాల్లో ఓటింగ్ పూర్తవగానే కౌంటింగ్**

ఎప్పుడో దేశ జనాభా నూరు కోట్లు దాటిన ఇండియాలో సాధారణ ఎన్నికలను - మిగతా 8లో

## 11 గ్రామాల్లో ఉప ముఖ్యమంత్రి సుడిగాలి పర్యటన

### - రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




8లో

## నేడు స్వర్గీయ పంచిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్న భువనేశ్వరి




8లో

## త్వరలో విశాఖ నుంచి సింగపూర్‌కి క్రూయిజ్ సేవలు

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక రంగంలో విశాఖకు ప్రత్యేక గుర్తింపు దక్కనుంది. చెన్నై నుంచి విశాఖ మీదుగా సింగపూర్ క్రూయిజ్ సేవలు మార్చిలో ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం లిట్టోరల్ క్రూయిజ్ లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్నామని అధికారులు తెలిపారు. భవిష్యత్‌లో విశాఖ నుంచి థాయిలాండ్ మలేషియా శ్రీలంక, మాల్దీవులకు కూడా క్రూయిజ్ సేవలు అందుబాటులోకి తెస్తామని అధికారులు వెల్లడించారు.



## బ్రాండిక్స్ ఉద్యోగుల ఆరోగ్యం, అభిరుచికి అనుగుణంగా ఆహార పదార్థాలు

### - మహిళా ఉద్యోగులతో కలిసి భోజనం చేసిన దొరస్వామి, అక్షయపాత్ర ప్రతినిధులు



8లో

## అవ్వా,తాతల పెన్షన్‌లు రూ.3వేలు చేసి మాట నిలబెట్టుకున్న సిఎం జగన్

జగదాంబ, జనవరి 4,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో అవ్వా, తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ. 3000కు పెంచి రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ పెన్షన్ పెంపు ఉత్స వాలు మునగపాక నందీశ్వ రుని ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గురువారం యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు), అనకాపల్లిజిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా మూడు వేల రూపాయల పెన్షన్లను అవ్వా, తాతలకు అందచేసారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, కార్యకర్తలు,ఫింఛన్ లబ్దిదారులు , వాలంటీర్లు, చివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాగర పరిశ్రమతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

### - కేంద్రమంత్రి పర్షోత్తమ్ రూపాలా



విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి

సాగర పరిక్రమ కార్యక్రమంతో మత్స్యకార్లుకు తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత ఆర్థిక భరోసా లభించనున్నదని కేంద్ర మత్స్య, పశు సంవర్ధశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా అన్నారు. ఫిషింగ్ హార్బర్ వద్ద గురువారం సాగర పరిక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు - మిగతా 8లో

## ఆడారి తులసీరావుకు ఘన నివాళి




విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

ఆడారి తులసీరావుకి డెయిరీ పాలకవర్గ సభ్యులు, యాజమాన్యం ఘన నివాళులర్పించింది. ఆంధ్ర కురియన్ ఉత్తరా ంధ్ర పాల విప్లవ పితామహులు ఉత్తరాంధ్ర రైతుల సంక్షేమ సారధి, ఆశాజ్యోతి విశాఖ డైరీ ఉద్యోగుల పాలిట పెన్నిధి స్వర్గీయ ఆడారి తులసికి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని విడిచి వెళ్లినా మీ జ్ఞాపకాలు నిరంతరం మాతోనే ఉంటాయని మీరు చేసిన సేవలు ఎనలేనివని వెలకట్టలేనివని అన్నారు.

## విశాఖలో రేంజ్‌లో 20 మంది సిఐలకు బదిలీ

### - నగరంలో భారీగా ఎస్సైల స్థానచలనం

8లో

## బ్యాంకుకు నష్టం కలిగించిన వ్యక్తికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

తీర్పు వెల్లడించిన సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం

8లో

## 55వ వార్డులో పలు అభివృద్ధి పనులకు కెకె రాజు శంకుస్థాపన

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త



ఉత్తర నియోజక వర్గం 55వ వార్డులో 1 కోటి 48 లక్షల 35 వేలు రూపాయల వ్య యంతో చేపట్ట నున్న బీటీ రోడ్లు, డ్రైనేజీ, కాలువలు, పలు అభివృద్ధి పనుల కోసం జాషువ నగర్ వద్ద శం కుస్థాపన కార్యక్రమం 55వ వార్డు కార్పొరేటర్ కెవిఎన్ శశికళ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర మేయర్ హరివెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, డిఈ భరణి, రత్నాకర్, గంగ మహేష్, సిద్దార్థ, ఎర్రంశెట్టి శ్రీను, వసంతల అప్పారావు, సోండి సురేష్, జామి దాస్, శివప్రసాద్, బద్రి మాధవ, ఎడ్ల శ్రీనివాస్, దివాకర్ రెడ్డి, ధర్మేంద్ర రెడ్డి, అనూరాధ, పద్మాప్రియ, ఎస్ఎస్ రెడ్డి, అంబటి శైలేష్, గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంశెట్టి చేతులమీదుగా పెన్షన్‌ల పంపిణీ




8లో

# రికార్డు సమయంలో రామాయపట్నం పోర్టు

7వ పేజీ తరువాయి..

దశలవారీగా నిర్వహించడం 20వ శతాబ్దం చివర్లో మొదలైంది. జనం ఓట్లేసే రోజున పోలింగ్ కేంద్రాల స్వాధీనం, ఇతర అక్రమాలు నివారించడానికి కొన్ని సమస్యాత్మక పెద్ద చిన్న రాష్ట్రాల్లో దశల వారీ ఎన్నికలు 21వ శతాబ్దంలో కూడా దేశంలో ఆనవాయితీగా మారాయి. లోక్‌సభ 17వ ఎన్నికలు 2019 ఏప్రిల్ మే మధ్య ఏడు దశల్లో జరిగాయి. ఏప్రిల్ 11న మొదటి దశ పోలింగ్, మే 19న చివరి ఏడో దశ పోలింగ్ నిర్వహించారు. ఓట్ల లెక్కింపు మే 23న పూర్తయింది. ఈ పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ పూర్తవడానికి 39 రోజుల సమయం అవసరమైంది. ఉత్తరప్రదేశ్ పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రాజకీయ వేడి, జనాభా, జనసాంద్రత ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో ఏడెనిమిది దశల్లో ఎన్నికలు నిర్వహించడం ఇటీవల సంవత్సరాల్లో చూశాం. 2021లో కేరళ, తమిళనాడుతో పాటు నిర్వహించిన పశ్చిమ బెంగాల్ ఎన్నికలు సుదీర్ఘకాలం జరిగిన ఎలక్షన్లుగా చరిత్రకెక్కాయి. మొత్తం 294 సీట్లలో 294 సీట్లలో 292 సీట్లకు 2021 మార్చి 27న తొలి దశ మొదలవ్వగా, ఏప్రిల్ 29న చివరి, ఎనిమిదో దశ ఎన్నికలు జరిగాయి. మిగిలిన రెండు స్థానాలకు కొన్ని కారణాల వల్ల ఆలస్యం చేసి సెప్టెంబర్ 30న నిర్వహించారు. మొదటి 8 దశల ఎన్నికల ఓట్ల లెక్కింపు 2021 మే 2 ఉదయం ప్రారంభించి ఫలితాలు ప్రకటించారు. చివరి రెండు స్థానాల ఫలితాలు అక్టోబర్ 3న వెలువడ్డాయి. ఆఖరి రెండు సీట్ల విషయం పక్కనబెడితే మొదటి దశ ఎన్నికల పోలింగ్‌కూ, ఓట్ల లెక్కింపు తేదికి మధ్య 36 రోజుల విరామం ఉండడం అమెరికా, ఐరోపా దేశాల ఎన్నికల విశ్లేషకులకు వింతగా కనిపిస్తుంది. అలాగే కిందటి ఏడాది దేశంలోనే జనాభా, లోక్‌సభ సభ్యుల సంఖ్య రీత్యా అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఏడు దశల్లో జరిగాయి. మొత్తం 403 సీట్లకు ఏడు దశల పోలింగ్ మొదట 2022 ఫిబ్రవరి 22న, చివరి ఏడో దశ పోలింగ్ మార్చి 7న జరిగాయి. మొత్తం స్థానాలకు ఓట్ల లెక్కింపు మార్చి 10న పూర్తిచేసి ఫలితాలు ప్రకటించారు. అంటే, యూపీలో కిందటి శాసనసభ ఎన్నికల ప్రక్రియ పూర్తవడానికి (మొదటి దశ పోలింగ్ నుంచి ఓట్ల లెక్కింపు వరకూ) 34 రోజులు పట్టాయి.

**అమెరికా, బంగ్లాదేశ్‌లో పోలింగ్ రోజే కౌంటింగ్**

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో (8న పోలింగ్ కౌంటింగ్ సోదర దేశమైన పాకిస్తాన్ సాధారణ ఎన్నికలు జరగనుండగా, జనవరి 7న మరో భారత ఉపఖండ దేశం బంగ్లాదేశ్ పార్లమెంటు (సనద్) ఎన్నికలు నిర్వహిస్తున్నారు. బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికలు, నిర్వహిస్తున్నారు. బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికలు, ఇంకా పాకిస్తాన్, నేషనల్ అసెంబ్లీ, వివిధ ప్రావిన్సుల చట్టసభల ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు ఒకే రోజు ఒక దాని తర్వాత ఒకటి జరుగుతాయి. అమెరికాలో సైతం అధ్యక్ష ఎన్నికలు, వాటితోపాటుత జరిగే ఇతర పదవులకు ఎన్నికలు ప్రతి లిప్ సంవత్సరం నవంబర్ మొదటి సోమవారం తర్వాత వచ్చే మొదటి మంగళవారం పోలింగ్ పూర్తయిన వెంటనే ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు పోలింగ్ తర్వాత ఎప్పుడనేది ఆయా దేశాల ఎన్నికల చట్టాల నిబంధలను బట్టి ఉంటుంది. అయితే ఏ దేశంలోనైనా పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభించి వీలైనంత త్వరగా ఫలితాలు ప్రకటిస్తేనే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందనే అభిప్రాయం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా బలపడుతోంది. అదిగాక, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యాంత్రాల వినియోగం, ఓట్ల లెక్కింపు పద్ధతుల ఆధునీకరణ వంటి పరిణామాల ఫలితంగా ప్రస్తుతం పోలింగ్ రోజే కౌంటింగ్ చేపట్టడం చాలా తేలికయ్యింది. ఒక దశలో పోలింగ్ జరిగినప్పుడు మాత్రమే ఎన్నికల రోజే ఓట్ల లెక్కింపు మొదలుపెట్టడం సాధ్యమవుతుంది. కాబట్టి ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య పంథాలో నడిచే దేశాల్లో ఒకే రోజు పోలింగ్ జరిగే దేశాల్లో ఎన్నికలు పూర్తయిన మరుక్షణమే ఓట్ల లెక్కింపు మొదలు బెట్టి దేశాల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. పోలింగ్ జరిగిన వెంటనే ఓట్ల లెక్కింపు ఆరంభించకపోతే ఆ తర్వాత వెలువడే ఎన్నికల ఫలితాలపై కొందరు అనుమానాలువ్యక్తం చేసే ప్రమాదం ఉంటుందనే మాట పాశ్చాత్య దేశాల్లో ఇప్పుడు బాగా వినిబడుతోంది. అయితే, 142 కోట్ల జనాభా, దాదాపు నూరు కోట్ల ఓటర్లు ఉన్న ఇండియాలో అమెరికా, పాక్, బంగ్లాదేశ్‌లో మాదిరిగా ఒకే రోజు పోలింగ్ అదే రోజు కౌంటింగ్ నిర్వహించడం సాధ్యం కాదనేది తిరుగులేని వాస్తవం.

# పరామర్శించనున్న భువనేశ్వరి

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రలో భాగంగా ఇటీవల చంద్రబాబునాయుడు జైల్లో ఉంచిన సంఘటనకు తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళనకు గురై గుండెపోటుతో మరణించిన 45వ వార్డు తాటిచెట్లపాలెం సీనియర్ కార్యకర్త పంచిరెడ్డి కనకారావు మృతి చెందగా నిజం గెలవాలి యాత్రలో భాగంగా నారా భువనేశ్వరి ఈనెల 5న వారి కుటుంబాన్ని పరామర్శించే కార్యక్రమం సందర్భంగా మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మృతిని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో మాట్లాడి భువనేశ్వరి పర్యటనకు కావల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయ్‌బాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పైలా ముత్యాల నాయుడు, వార్డు ప్రెసిడెంటు భరణికాన రాజు, సెక్రటరీ నరేంద్ర, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాబ్జి, జిల్లా పార్టీ కార్యదర్శి అప్పన్న, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాసుపల్లి రాజు, జిల్లా పార్టీ మహిళా కార్యదర్శి సౌజన్య, నూకరాజు లక్ష్మణ 14వ వార్డు ప్రెసిడెంటు గొంప ధర్మారావు, 48వ వార్డు ప్రెసిడెంటు, గొర్ల అప్పారావు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11 గ్రామాల్లో ఉప ముఖ్యమంత్రి సుడిగాలి పర్యటన

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలో రూ.10.27 కోట్ల రూపాయల అభివృద్ది పనులకు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గురువారం శంకుస్థాపనలతో బిజీ బిజీగా మండల ప్రజలతో మమేకమయ్యారు. ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అధ్యర్యంలో గురువారం ఉదయం 7గం. నుంచి మండలంలో కొండవాడ, శృంగవరం, పిండ్రంగి, గవరపాలెం, లంకవానిపాలెం, కేజే పురం, కె.అగ్రహారం, సూరెడ్డిపాలెం, సింగన్న దొరపాలెం తదితర గ్రామాల్లో 10 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మితమైన 20 అభివృద్ది పనులు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ది శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి బూడి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వైఎస్సార్ ప్రభుత్వం పార్టీలకతీతంగా అందించామన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని పునరుద్ఘాటించారు. వివిధ కారణాలతో కొందరికి అభివృద్ది ఫలాలు అందకపోయినా అధికారులకు తెలియజేస్తే తప్పకుండా వాటిని కూడా పరిష్కరిస్తానని అన్నారు. దేశంలోనే ఎంత అభివృద్ది సాధించిన ఆంధ్రరాష్ట్రంలో వైస్సార్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి వచ్చేందుకు మీ ఆశీర్వాదాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. అనంతరం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొని, తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని దానికి మీ సహకారం అందించాలని బూడి అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు జెడ్పీటీసీ అనూరాధ, ఎంపీపీరెడ్డి జగన్మోహన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

**అంతులేని అభిమానం... అడుగడుగునా నీరాజనం**

ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడికి ఘనస్వాగతం పలికిన లంకవానిపాలెం ప్రజానీకం సర్పంచ్ వేచలు దొరబాబు అధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్గత రహదారులు ప్రారంభోత్సవం అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామంలో రూ.20 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత రహదారులు ప్రారంభోత్సవానికి ఉప ముఖ్యమంత్రి పంచాయితీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరికి సర్పంచ్ వేచలు దొరబాబు అధ్వర్యంలో శాలువాతో పుష్పగుచ్చాలతో లంకవానిపాలెం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా అంతులేని అభిమానంతో ప్రభుత్వం అందించిన పథకాల గురించి కృతజ్ఞత తెలుపుతూ మంత్రికి అభిమానంతో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసరా, చేయూత, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా ప్రతి ఒక్కరికీ ఎంతో లబ్ధి చేకూరుతుంది అని తెలిపారు. ఈ నెల నుంచి పెన్షన్ కానుక రూ.3వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ ఉన్న మట్టి రోడ్లను తారురోడ్లుగా మార్చినట్లు తెలిపారు. ప్రతి మారుమూల గ్రామంలో అంతర్గత రహదారులు నిర్మించినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జెడ్పీటీసీ ఈర్లే అనూరాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్ ఉద్యోగుల ఆరోగ్యం, అభిరుచికి అనుగుణంగా ఆహార పదార్థాలు

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

బ్రాండిక్స్ సంస్థ కిచెన్‌లో ఉద్యోగుల అభిరుచికి అనుగుణంగా నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను అందిస్తున్నామని బ్రాండిక్స్ సంస్థ భారతీయ భాగస్వామి దొరస్వామి అన్నారు. బ్రాండిక్స్ సంస్థ కిచెన్ నిర్వహిస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా.ఎన్.భక్తదాస ప్రభుతో కలిసి దొరస్వామి సందర్శించారు. కిచెన్‌లో వేడిగా వండి వడ్డించిన ఆహార పదార్థాలను మహిళా ఉద్యోగులతో కలిసి స్వయంగా రుచి చూశారు. మహిళా ఉద్యోగులతో పదార్థాల రుచి, నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. కిచెన్‌లో ఆహారం వండే వారికి వండే పద్ధతులు, పదార్థాలు నిల్వ చేయడం, వివిధ ఉత్పత్తుల తాజాదనం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలు, శీతల పానీయాల ధరల అమలు, పదార్థాల విలువ, పదార్థాల కొలమాన వివరాలను పరిశీలించారు. ప్రస్తుతం కిచెన్‌లో లభిస్తున్న భోజనం, వివిధ ఫలహార పదార్థాల వంటి విషయంలో బ్రాండిక్స్ సంస్థ ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, మహిళా ఉద్యోగుల ఆరోగ్యం, అభిరుచి ప్రాధాన్య అంశాలుగా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు చెప్పారు. బ్రాండిక్స్ సంస్థ సొంతంగా రూ.5కోట్ల ఖర్చుతో ఎకరా స్థలంలో ఆధునిక హంగులతో ఏర్పాటు చేసిన కిచెన్‌లో అక్షయ పాత్ర సిబ్బంది ఆహార పదార్థాలను వండి, అన్ని యూనిట్ల ఉద్యోగులకు అందిస్తున్నారన్నారు. ఖర్చుకు వెనకాడకుండా ప్రతి రోజూ నాలుగైదు రకాల వెరైటీలతో రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు దొరస్వామి వివరించారు. వారి వెంట అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు, బ్రాండిక్స్ యూనిట్ 3 సిబ్బంది పాల్గొన్నారు.

# కనకమహాలక్ష్మికి మార్గశిర మాసోత్సవాలు

7వ పేజీ తరువాయి..

నిరంతరం తిరిగే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 11న ఆఖరి గురువారం నాడు సాయంత్రం 4గం. నుంచి శ్రీ అమ్మవారికి సహస్ర ఘటాభిషేకం ప్రారంభించబడును విశేష కార్యక్రమం సందర్భంగా మధ్యాహ్నం 3 గం. నుంచి రాత్రి 7 గం. వరకు దర్శనములు నిలిపివేయ బడునని, అమ్మవారికి ఆ రోజు సాయంత్రం 6 గం. నుంచి జరుగు పంచామృతాభిషేక సేవ టిక్కెట్లు సహస్ర ఘటాభిషేకం సందర్భంగా రద్దు చేయడమైనదని తెలిపారు.

# ముత్తంశెట్టి చేతులమీదుగా పెన్షన్‌ల పంపిణీ

జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టిశ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పంచాయతీ నాయకులు ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అవంతికి జై జగన్ జైఅవంతి నినాదాలతో అడుగడుగునా తాళ్ళవలస పంచాయతీ ప్రజలు నాయకులు, అభిమానులు సాదర స్వాగతం పలకడం జరిగింది. భీమిలి మండలం నుంచి 4వేలకు పైగా ప్రజలు హాజరై జగనన్న పాలనకు మద్దతు తెలిపారు.వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలను అభిప్రాయం తెలపాలని ఎమ్మెల్యే అవంతి కోరగా గత ప్రభుత్వాలు మా పేదలను ఓటు బ్యాంకుగానే చూసాయి తప్పా,మాకు చేసిందేమి లేదని నేటి వైసిపి పాలనలో మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేసారు. అనంతరం అవంతి లబ్దిదారులతో ప్రజలతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటుపడితే వైసిపి ప్రభుత్వం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి విద్య, వైద్యానికి ప్రాముఖ్యతనిచ్చి దీంతోపాటు ప్రజల సంక్షేమ అభివృద్ధికోసం పాటుపడుతున్నారన్నారు. ప్రభుత్వంలో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులంమతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు అధికారుల చుట్టు తిరగకుండా వాలంటీర్లు ద్వారా నేరు గార్పజలకే సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. అన్ని వర్గాలకుపెద్దపేఈ వేసి ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి అని మరలా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా అక్క, చెల్లెళ్లుకు పెద్దపీట వేయడంతోపాటు వారికి పతకాలు చేపట్టి చిరువ్యాపారులుగా చేసి వారికాళ్ళమీద వారు నిలబడి యజమానురాలిగా చేసిన గొప్ప ఘనత వైఎస్ జగన్మోహనరెడ్డిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలో నా గెలుపునకు తోడ్పడాలని, ఈ నాలుగున్నరేళ్ళలో 1000కోట్లు కుపైగా సంక్షేమం అభివృద్ధి కింద వెచ్చించండం జరిగిందని వివరించారు. కార్యక్రమంలోప్రభుత్వ అధికారులు, భీమిలి మండలం శ్రేణులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, చివలయం కన్వీనర్‌లు, ఋహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగర పరిశ్రమతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

7వ పేజీ తరువాయి..

చేస్తుందని, అందులో మత్స్యకారుల కోసం అనేక కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఈ పథకాలలో సాగర పరిక్రమ కార్యక్రమం ఒకటని, పదవ విడత కార్యక్రమాన్ని విశాఖలో నిర్వహించకుంటున్నట్లు చెప్పారు. మత్స్యకారుల సమ గ్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. 2019లో మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సాగర పరిక్రమ ద్వారా కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులకు చేస్తున్న కార్యక్రమాలను వివరించడం, వాటిని వినియోగించుకునేలా చేయ డం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తీరప్రాంతాల్లోని బాగా పనిచేసే ఫార్మసికల్, ఫిష్ ఫీడ్ అసోసియేషన్ , ఎక్స్‌పర్ట్ అసోసియేషన్, ప్రాసెసింగ్ ఇండ స్ట్రీస్,నేచురల్ అసోసియేషన్ వద్దకు స్వయంగా వెళ్లి కష్టాలు తెలుసుకున్నానని, వాటిని పరిష్కార మార్గాలు కనుక్కొని వెంటనే అమలు చేస్తామన్నారు. మహిళ మత్స్యకారులు ఎక్కువగా వచ్చారనా న్నరు. రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదరి అప్పలరాజు తనకు చాలా విషయాలు వివరించారన్నారు. వాటిని త్వరలోనే పరిశీలిస్తానన్నారు. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనలో మొత్తం మీద అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ అనుమతులు , ఎక్కువ సబ్సిడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిందన్నారు.రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సీదరి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం సాగర పరిక్రమ ఎంతో గొప్ప కార్యక్రమన్నారు.దేశంలో గుజరాత్ తర్వాత రెండో అతిపెద్ద తీర ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. గుజరాత్‌లో మొదలు పెట్టిన ఈ కార్యక్రమం విశాఖ వరకు వచ్చిందన్నారు. ప్రధాన మంత్రి , సీఎంలు సహకారంతో ప్రతి జిల్లాలో ఒక హార్బర్ నిర్మించుకుంటున్నామన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ , కేంద్ర మత్స్యశాఖ జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్ , రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ కె.కన్నబాబు, రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చందర్, కార్పోరేటర్ చెన్న జానకిరామ్ లతో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికార్లు పాల్గొన్నారు.

# విశాఖలో రేంజ్‌లో 20 మంది సిఐలకు బదిలీ

## నగరంలో భారీగా ఎస్సైల స్థానచలనం

విశాఖ క్రైం- ప్రభాతవార్త

విశాఖ రేంజ్‌లో 20 మంది సిఐలను బదిలీ చేస్తూ ఐజి హరికృష్ణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రేంజ్ విఆర్‌లో ఉన్న ఆర్.రాంబాబు, సిహెచ్ శ్రీధర్‌లను, విశాఖ సిటీకి బదిలీ చేశారు. సిటీలో ఉన్న సిహెచ్ సూరి నాయుడును శ్రీకాకుళం డిసిఆర్బీకి నల్లి సాయిను శ్రీకాకుళం పాతపట్నం సర్కిల్‌కి ఎం.అవతారంను శ్రీకాకుళం ట్రాఫిక్‌కి అక్కడ ఉన్న కామేశ్వరరావును రేంజ్ విఆర్‌కు సిటిలో ఉన్న ఇమ్మాన్యూల్ రాజ్‌ను శ్రీకాకుళం టాస్క్‌ఫోర్స్‌కి రేంజ్ విఆర్‌లో ఉన్న దేముళ్లను శ్రీకాకుళం పిసిఆర్‌కి మురళీరావును విజయనగరం ఎస్.కోటకి అక్కడ ఉన్న బాల సూర్యారావును విఆర్‌కి విఆర్‌లో ఉన్న షణ్ముఖరావును విజయనగరం ఎస్.కోట సర్కిల్‌కి ప్రభాకర్‌రావును గజపతినగరం సర్కిల్‌కి అక్కడ ఉన్న అప్పలనాయుడును అనకాపల్లి కొత్తకోట సర్కిల్‌కి అక్కడ ఉన్న ఇలియాస్ మహ్మద్‌ను విఆర్‌కి, విఆర్‌లో ఉన్న రమణను అనకాపల్లి సబ్బవరం పిఎస్‌కు అక్కడ ఉన్న రంగధామన్‌ను విఆర్‌కు అక్కడ ఉన్న రంగథామన్‌ను విఆర్‌కు పాతపట్నం సర్కిల్‌లో ఉన్న వినోద్ బాబును అనకాపల్లి కశింకోటకు విఆర్‌లో ఉన్న స్వామినాయుడును అనకాపల్లి కె. కోటపాడు సర్కిల్‌కు అనకాపల్లి వినోద్ బాబును అనకాపల్లి కశింకోటకు, విర్‌లో ఉన్న స్వామినాయుడును అనకాపల్లి కె.కోటపాడు సర్కిల్‌కు, అనకాపల్లి విఆర్‌లో ఉన్న కుమారస్వామిని అనకాపల్లి సోషల్ మీడియా సైబర్ సెల్‌కు బదిలీ చేశారు. ఇదిలా ఉండగా విశాఖ నగర పరిధిలో 34 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# బ్యాంకుకు నష్టం కలిగించిన వ్యక్తికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

విశాఖ క్రైం- ప్రభాతవార్త

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నష్టం కలిగించినందుకు మాస్టర్ స్టీల్ ట్యూబ్స్ ప్రైయివేట్ కంపెనీ మేనేజింగ్ పార్టనర్ ఎం.సుధాకర్ రావుకు సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 28న అప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ మాస్టర్ స్టీల్ ట్యూబ్స్ ప్రైవేట్ కంపెనీ మేనేజింగ్ పార్టనర్ ఎం. సుధాకరరావులు విశాఖలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఫైనాన్స్ బ్రాంచ్‌ను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో బ్యాంక్ వాల్యూయర్లతో కలిసి కుట్ర పన్నారు. రూ.52.50 లక్షల నగదు క్రెడిట్, రూ.39 లక్షల ఇన్‌ల్యాండ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ రూ.39 లక్షల ఇన్‌ల్యాండ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ రూ.2 లక్షల కారుకు టర్మ్‌లోన్, పెంచిన తాకట్లు, అదనపుతాకట్లు సెక్యూరిటీలపై నకిలి లారీని మంజూరు చేశారు. దీంతో బ్యాంకుకు రూ.60,49,227లు నష్టం వాటిల్లింది. ఈ మేరకు దీంతో నిందితులపై కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం 2002 మే, 15న నిందితులపై చార్జీషీటు దాఖలు చేశారు. విచారణ సమయంలో అప్పటి చీఫ్ మేనేజర్‌తో సహా ఇద్దరు నిందితులు మరణించారు. ఈ మేరకు ఈ కేసు ట్రయల్‌కి రావడంతో న్యాయస్థానం ఎం.సుధాకర్ రావుని దోషిగా నిర్ధారించి శిక్షవిధించింది.

# గాజువాక... వై కా (పు)పాలో లొల్లి...!

7వ పేజీ తరువాయి..

ఉరుకూటి రామచంద్రరావు(చందు)అభ్యర్థిత్వాన్ని బలపర్చాలని సాక్షాత్తు ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ వేదికమీద ఉన్న వైవి సుబ్బారెడ్డితోపాటు ఉన్న స్థానిక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య సాక్షిగా.....ఈ నిర్ణయంపై మేజార్టీ కార్పోరేటర్లు, నాయకులు, మహిళా నేతలు,కార్యకర్తలు తిరుగుబాటు ప్రకటించారు. ఎట్టిపరిస్థితులలో ఒప్పుకోమని, తిప్పల నాగిరెడ్డికే మా మద్దతు అంటూ నినాదాలు చేసారు. సామాజిక సమీకరణలో భాగంగా యాదవ సామాజికవర్గానికి గాజువాక వైకాపా టికెట్టు కేటాయించినట్లు నచ్చ జెప్పేందుకు వైవి సుబ్బారెడ్డి ప్రయత్నించిన... వ్యతిరేకతలు ఆగలేదు. సామాజిక సమీకరణలే అభ్యర్థిత్వానికి కొలమానం అయితే నియోజవర్గంలో కాపు సామాజిక వర్గం బలంగా ఉందని, ఒక సారి గాజువాక ఎమ్మెల్యేగా గెలిచానని, కాపు సామాజిక వర్గానికి చెందిన తనకు ఈ సారి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య అనడంతో మూడు వర్గాలలో గందరగోళం నెలకొంది. దీంతో అసహనానికి గురైన వైవి సుబ్బారెడ్డి వేదిక దిగి వెళ్ళిపోయారు. ఇదిలా ఉంటే పక్కజిల్లా కోడిగ్రుడ్డు మంత్రి బంధువైన వార్డు సభ్యురాలు భర్త గాజువాక టికెట్టు ఆశిస్తున్నట్లు తన ఫేస్‌బుక్‌లో పెట్టిన ' మేసేజ్ 'వైరల్ కావడంతో గాజువాకలో వైకా(పు)పాలో లొల్లి బయట పడింది. సభ్యురాలి భర్త చాప క్రింద నీరులా ప్రయత్నాలు మొదలు పెట్టాడనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికే రెండు వర్గాల మధ్య గాజువాక వైకాపాలో వర్గ పోరు నడుస్తుండగా మధ్యలో మూడో వర్గపోరు కాపు సామాజిక వర్గం నుంచే రావడంతో కేడర్‌కు దిక్కులేని పరిస్థితి నెలకొంది. దింతో ఇక్కడ బరిలో నిలిచిన వైకాపా అభ్యర్థికి డిపోజిట్లు కూడా దక్కవనే వాదన బలంగా వినబడుతుంది. పార్టీలోనే ఉంటూ చాపక్రింద నీరులా వర్గ పోరుకు తెరలేపుతున్న వార్డు సభ్యురాలు, భర్త లపై అధిష్ఠానం చర్యలు చేపడుతుందా....?లేక ప్రకటించిన అభ్యర్ధిని కాదని కాపు సామాజిక వర్గానికి బెర్త్‌ను ఖాయం చేస్తుందా...? వర్గపోరును చల్లార్చి గెలుపును సొంతం చేసుకునేందుకు వైకాపా అధిష్ఠానం ఎలా వ్యూహాన్ని రచిస్తుందో వేచి చూడాల్సిందే.

# బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

ఈ నెల 6న జరగనున్న సామాజిక సాధికారిక బస్సు యాత్ర నేపథ్యంలో ఆర్ అండ్ బి మెరిట్ హోటల్ దగ్గర నుంచి మాధవధార, మురళీనగర్, ఎన్జీజీవోస్ కాలనీ, పోర్ట్ క్వార్టర్స్ మీదుగా పోర్ట్ హాస్పిటల్ దగ్గర గల ఇన్‌ర్బిట్ మాల్ రోడ్డులో సభా ప్రాంగణం వరకు జరగనున్న బైక్ ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీకార్యాలయంలో జరిగిన సమావేశంలో దిశ నిర్దేశం చేశారు. డిప్యూటీ మేయర్ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శైలేష్, నీలి రవి, ఎం. సునీల్, ముప్వల సంతోష్, నాయకులు, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# వాదనల మధ్య కొనసాగిన కూనవరం

కూనవరం, జనవరి 4, (ప్రభాతవార్త):



మండల కేంద్రమైన కూనవరం మేజర్ పంచాయతీ పరిధిలో ప్రారంభమైన పోలవరం నిర్వాసితులకు పరిహారం అందించే ఇంటి స్ట్రెక్చర్‌కు సంబంధించిన అవార్డు ఎంక్వయిరీ గ్రామసభ వాగ్వివాదాల మధ్య కొనసాగింది. నాలుగు రోజుల పాటు కొనసాగే ఈ అవార్డు గ్రామ సభలు బుధ వారం ప్రారంభించిన రోజునే నిర్వాసితుల వాదనలతో కొనసాగడం జరిగింది. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసే నిర్వాసితులకు అన్యాయం జరిగే విధంగా ఇంటి విలువను నిర్ధారించకుండా సంతకాలను ఏ విధంగా పెట్టాలని అధికారులను నిర్వాసితులు ప్రశ్నించడం జరిగింది. నిర్వాసితుల నుండి ఖాళీగా ఉన్న ఫారంపై సంతకాలు తీసుకుంటే తాము అన్యాయమై పోతామని, తమకు దక్కాల్సిన పరిహారం అందదని ఎంత ఇస్తే అంత తీసుకోవాల్సివస్తుందని అధికారులను నిలదీశారు.నిర్వాసితులలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరు ఆమోదం తెల్పుతూ ఫారాలపై సంతకాలు పెట్టి అధికారులకు ఇవ్వగా మరికొందరు ఆమోదం తెల్పకుండా నిరాకరించారు. ఈ గ్రామసభలో ఎస్‌డిసి కార్యాలయం నుండి డిప్యూటీ తహసీల్దార్ నాగబాబు, సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, స్థానిక మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ జెల్లి సత్యనారాయణ, విఆర్వో వెంకన్న, ఎంపిపి పాయం రంగమ్మ, సర్పంచ్ హేమంత్, ఎంపిటీసీ అనంతలక్ష్మి, జేఏసి కన్వీనర్ ఆవుల మరియాదాస్, మేరు కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీ కాశ్యప్ డిగ్రీ జూనియర్ కళాశాల స్పోర్ట్స్ మీట్



విశాఖసిటీ , జనవరి 4, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ద్వారకనగర్ శ్రీ కాశ్యప్ విద్యాసంస్థలో తమ విద్యార్థులను మరింత శక్తివంతంగా దృఢంగా తీర్చిదిద్దేందుకు స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించింది, కళాశాలలో ఆటలు క్రీడలకు ఏర్పాట్లు చేశారు. అకడమిక్ సెషన్స్ ను ఆసక్తికరంగా మార్చేందుకు జనవరి 3,4వ తేదీలలో నగరంలోని పోలీస్‌గ్రౌండ్స్ స్పోర్ట్స్ మీటు నిర్వహించారు. రెండురోజుల పాటు విద్యార్థులు ఉత్సాహంగా క్రీడలలో పాల్గొన్నారు. ఈ క్రీడల సందర్భంగా క్రికెట్ , త్రోబాల్ కోకో , అథ్లెటిక్స్ ,షటిల్ , బాడ్మిటన్, కబడ్డి మొదలైన అవుట్డోర్ గేమ్స్ , చెస్, క్యారమ్స్ తదితర ఇండోర్ గేమ్స్ నిర్వహించారు. సెలక్షన్స్, సెమీ, ఫైనల్ .ఫైనల్‌రౌండ్లు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కళాశాల కరస్పాండెంట్ టిఆర్‌యస్.వర్మ హాజరైనారు. టిఆర్‌యస్ వర్మ మాట్లాడుతు విద్యార్థులను శారీరకంగా చురుగ్గా తీర్చిదిద్దేందుకు వారి భవిష్యత్‌లో క్రీడల్లో ఎదుగుదలకు అవసరమని శ్రీ కాశ్యస్ కళాశాల ప్రతి సంవత్సరం ఈ స్పోర్ట్స్ మీట్ను నిర్వహిస్తుండడం అభినందనీయం అని చెప్పారు. డైరెక్టర్ యస్.నారాయణ మూర్తి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యం సాధించడం కోసం ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీటు నిర్వహిస్తామని తెలిపారు. సుమారు 1600 మంది విద్యార్థులు ఉత్సాహతో పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సపాల్ యల్,జ్యోత్స్న రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ బి.యస్.రవి.స్టూడెంట్స్ స్పోర్ట్స్ సెక్రెటరీ జి.శ్రీనివాస్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పండిట్ నరేష్‌మల్‌హోత్రా హిందుస్థాన్ శాస్త్రీయ సంగీత కచేరి

జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త



విశాఖపట్నంలో పండిట్‌నరేష్ మల్హోత్రా హిందుస్థానీ సంగీత కచేరీ జరుగనుంది. ద్వాకానగర్‌శ్రీమాతా కళాపీఠం వేదికపై మల్హోత్రా హిందుసాబీనీ సంగీత కచేరీ సంగీత ప్రియులనుఅలరించనుంది. ఉస్తాద్‌మెహమ్మద్ హుస్సేన్‌ఖాన్, సంగీత్ మహ్ఫిల్ పూణే-2015, రేణుకా సంగీతసభ బెంగుళూరు-2015,డబ్ల్యుఐసి, పండిత్ విదుర్, మల్లిక్, సంగీత్ సమరోన్ డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్) -2015 మాస్టర్ రతన్‌లాల్ సంగీతం,సొసైటీ గొరయా (జలంధం(-2015 ఇండో-రుస్సేన్ సంగీత కచేరీ, జైపూర్-2015 సప్తక్, భారత్‌భవన్, భోపాల్-2016 లక్ష్మణ్ ప్రసాద్ సంగీత సమరోహ బృందాబన్-2016 మృందాంగ్ మందిర్, శంకర్ సంగీతాంజలి,దుర్తవ్, కోల్కోటా-2016, ఉస్తాద్ అమీర్‌ఖాన్ సంగీత్ సమర్చ ఢిల్లీ-2016 పాల్కాన్ లాల్ భట్ సంగీత సమ్మన్, అలహాబాద్ -2016 ఘరానాయొక్క సారాంశం, పండిట్‌కి నివాళి, పన్నాలాల్ గంధరన్ సూరత్ సీమోరా, ఇల్లీ-2017 సత్నా అహ్మదాబాద్ జనవరి 2018, భారతరత్న పండిట్ భీంసేన్ జోషి గీత హోత్సవ్-ఔంధ్ పూణె-2.6.2018 తదితర సంవత్సరాల్లో జరిగిన కార్యక్రమాలు ఆయన జీవితంలోమైలురాళ్ళుగా నిలిచాయి.

# పన్ను చెల్లింపుదారుల హబ్

## ఆదాయపన్ను శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ రాజీవ్‌కుమార్ సింగ్



విశాఖసిటీ, జనవరి 4, ప్రభాతవార్త

ఆదాయ పన్నుశాఖ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తేదీన పన్ను చెల్లింపుదారుల హబ్‌ని నిర్వహిస్తోందని ఆదాయ పన్నుశాఖ ప్రిన్సిపల్ కమిషనర్ రాజీవ్ కుమార్ సింగ్ చెప్పారు. డాబాగార్డెన్స్‌లోని అయంకర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంతో సహా దేశంలోని ఏడు నగరాల్లో సిబిడిటి టాక్స్ పేయర్స్ హబ్‌ను నిర్వహింస్తుదని చెప్పారు. విశాఖ సాగర తీరంలోని ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రక్కన మూడు రోజులపాటు టాక్స్‌పేయర్స్ హబ్ జరగుతుందన్నారు. టాక్స్‌పేయర్స్ హబ్‌ను డీజీట్ అర్చన చౌదరి ప్రారంభించనున్నారని చెప్పారు. ఆదాయపన్నుశాఖ ఉన్నతాధికారులు ఎం.భూపాల్‌రెడ్డి, మిథాలిమధుస్మిత, ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్ ఏ.కె.మహాపాత్ర హాజరువుతున్నారని పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుల సేవలు, స్వేచ్ఛంద వర్తింపుల కోసం డిపార్టుమెంట్ అందిస్తున్న సేవలను ప్రదర్శించనున్నామని చెప్పారు. ప్రతి పన్ను చెల్లింపుదారుడు జాతీయ నిర్మాత అనే థీమ్‌తో ప్రజలకు అవగాహన కల్పించడం చేరువ చేయడం.టిపిహెచ్ యొక్క థీమ్ అన్నారు.

# విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాలి



జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త

ఇస్కాన్ అనుబంధ విద్యాసంస్థ డివైన్‌టచ్ 13వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్‌గొలగాని హరివెంకటకుమారిముఖ్య అతిధిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుకు సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలన్నారు. పిల్లల మనస్తత్వాన్ని తెల్సుకుని తద్వారా వారిభవిష్యత్‌కు చక్కనిబాటలు వేయాలన్నారు. డివైన్ టచ్ పాఠశాల పనితీరును ప్రశంసించారు. స్కూలు ప్రిన్సిపాల్ నేహాదాస్ మాట్లాడుతూ తమ పాఠశాల ద్వారా విద్యార్థులందరికీ చక్కని విద్యాభోధన చేస్తున్నామని తెలిపారు. ఇస్కాన్ జిబిసిచైర్మన్‌రేవతిరామన్‌దాస్‌చ ఎక్తి వేదాంత మిషన్‌స్కూల్ ప్రిన్సిపల్ భక్తిక ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎంవిరాజశేఖర్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన పాఠశాల వార్సికోత్సవం ప్రసన్న వందన సమర్పణతో ముగిసింది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకువిద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని కట్టిపడేసాయి.

# ఇంటి వద్దే పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం మాది : ఎమ్మెల్యే





రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త

అవినీతికి తావులేకుండా ఇంటి నుంచి కాలు బయటకు పెట్టకుండా ఆన్‌లైన్‌లో అర్జీ చేసుకున్న వెంటనే ఇంటివద్దకే పించన్లను అందిస్తున్న చరిత్రగల ఏకైక ప్రభుత్వ వైసిపి ప్రభుత్వమని అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో యంపిపి గోమువెంకటలక్ష్మి అధ్యక్షతన నూతన పించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగాఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చెప్పినవారికే నూతన పించను మంజూరు అయ్యేదన్నారు.ఆపించను కూడా ఎవరైన పించను లబ్ధిదారుడు చనిపోతేనే నెలలు తరబడి ఆశగా ఎదురు చూసేవారని వెల్లడించారు. గత పాలన రాజవొమ్మంగి మండలంలో 5,500 మంది పించన్లు పొందగా నేడు 6,670 మందికి పించన్ల లబ్ధిపొందుతున్నట్లు తెలిపారు. నాలుగున్నర యేళ్ళ పాలనలో రాజవొమ్మంగి మండలంలో పించన్లకు రూ.90కోట్లు ను ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. డ్వాక్రా రుణమాఫీలో భాగంగా 11 మండలాల్లో రూ.80కోట్లుకు ఇప్పటివరకూ రూ.60 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 25 యేళ్ళ టిడిపి పాలనకు నేడు వైసిపి పాలనను ప్రజలు చూసారని ఎమ్మెల్యే తెలిపారు. నూతన పించను పత్రాలను ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఉజ్వల ఉచిత గ్యాస్ పథకంలో ఇండియన్ గ్యాస్‌కు చెందిన 200 మందికి గ్యాస్‌స్టవ్, గ్యాస్‌బండ, పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, యంపిడిఓ యం.విజయరంగారావు, ఏపియం ఆదినారాయణ మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు,, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, ఆవుగడ్డ నిర్మలాదేవి, కోసూరి చిన్నాలమ్మ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, మిరియాల గణిలక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల సత్యవతి, చీడి శివ, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, ,వైసిపి నేతలు జుర్రా జాన్‌బాబు, సప్పా ప్రసాద్, నాగులపల్లి కుశరాజు, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి వీరబాబు, చప్పా ప్రసాద్, బొడ్డు వెంకటరమణ, శింగిరెడ్డి రవి, అంజిబాబు, పార్టీ శ్రేణులు, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# 10 లీటర్ల సారాతో పట్టుబడిన వ్యక్తికి రిమాండ్

రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గ్రామ చీడిపల్లివారివీధిలో సారా అమ్ముతున్నట్టు సిఐ స్వామినాయుడుకి వచ్చిన సమాచారం మేరకు యం.ప్రసాద్‌బాబు (31) సం.అనే వ్యక్తిని పట్టుకున్నట్లు గురువారం ఉదయం రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య తెలిపారు. అడ్డతీగల కోర్టు సారాతో పట్టుబడ్డ వ్యక్తిని హాజరుపర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

# జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాబు



విశాఖసిటీ జనవరి 4, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాబు ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే లు , ఎంపీలు గుడ్‌బై చెప్పాతున్నారని టీడీపీ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కిడారి శ్రావన్‌కుమార్ అన్నారు. గురువారం ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎదురోకనే ధైర్యం లేక వైసీపీ ఎమ్మెల్యే లు, ఎంపీలు, గడ్‌బై చెప్పుతున్నారని 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీ కి గుడ్ బై చెపుతున్నారని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని రాజీనామాలు చేస్తున్నారని వైసీపీలోని చాలామంది ఎంపీలు తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. జగన్‌రెడ్డి నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్ అంధకారమే అని భావించి పార్టీ మారుతున్నారని వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్లు వెనక్కి నెట్టబడిందని దీంతో ప్రజల నుంచి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే వైసీపీ గుడ్‌బై చెప్పి ఇతర పార్టీలకు మారుతున్నారని చెప్పారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని రాజీనామా చేసే వారికి పార్టీలో నిలిపేందుకు జగన్‌ప్రయత్నిస్తున్నారని 2024 ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ జగన్‌రెడ్డిలో అధికారం కోల్పోతామని భయం పట్టుకుందని అందు కోసం స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను ఒక నియోజకవర్గం నుంచి మరోక నియోజకవర్గానికి మార్చుతున్నారని ఆయన ఎద్దేవాచేసారు. ప్రజా సేవ చేయడంలో వైసీపీ పూర్తిగా వైఫల్యంచెందిందని ఈ కారణంగా వైసీపీ తన సోంత పార్టీ అభ్యర్థలను పార్టీలో కొనసాగాలని సూచిస్తోందని మరో వైపు శక్తివంచన లేకుండా అభ్యర్థులను మార్చుతోందని ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఓటమి భయంతో ఒక్క ఛాన్స్ తో ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్‌రెడ్డి ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమె మ్మెల్యేలు ప్రజలకు భయపడి సొంతసీటులో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరని ఆయన చెప్పారు.

# మహిళా సాధికారతే భారత ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యం

## మిజోరాం రాష్ట్ర గవర్నర్ కంభంపాటిహరిబాబు ప్రభుత్వ మహిళా కళాశాల నూతన విద్యార్థుల వేడుకలు కళాశాలలో మొక్కలు నాటిన గవర్నర్

జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త



మహిళా సాధికారతే ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యమని మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. ముందుగా ఆయన హిళా కళాశాల వ్యవస్థాపకులు శృంగవరపు సూర్యారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జ్యోతిప్రజ్వలన అనంతరం చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి కళాశాల వరణలో పూల మొక్కలను నాటారు. కళాశాలప్రిన్సిపల్ డా.ఎస్.శోభారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోని ఆమె కళాశాల అభివృద్ధిని గురించి తెలిపెదుకలను తెలియచేసారు. ముఖ్యఅతిథిగా హాజరైన మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ మహిళా సాధికారత-మహిళా విద్య కేంద్రప్రభుత్వ లక్ష్యమన్నారు. పంచంలోనే 65 శాతం యువత ఉన్న దేశం భారతావని అన్నారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు గవర్నర్ పతకాలు, గ్రిఫికేట్స్ అందచేసారు. కార్యక్రమంలో మహిళాకళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మి, అరుణపద్మ, డా.గీతాంజలిఅహ్మద్, ధరణి, శర్మ, క్యాథిరామ్, రాజీ, రాజు, తీయ అప్ గ్రేహిత రూపాకుల రవికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# ఈఎన్‌సి వైస్అడ్మిరల్‌రాజేష్ పెంధార్కర్ ఒడిశా గవర్నర్‌తో భేటీ



విశాఖసిటీ, జనవరి 4, ప్రభాతవార్త

ఈఎన్‌సి ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మ్ రాజేష్‌పెంధార్కర్ ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ ను భువనేశ్వర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఒడిశాలో భారతనౌకాదళ చేపడుతున్న సముద్రకార్యకలాపాలు, సామర్థ్యాల పెంపుదల ప్రణాళికలు తోపాటు బెటాలియన్ కార్యకలాపాలపై గవర్నర్‌కు వివరించారు. రాజీవ్ పెంధార్కర్ , సంధ్యారావు పెంధార్కర్ అధ్యక్షురాలుతో కలిసి రెండు రోజులపాటు భువనేశ్వర్ సందర్శిస్తున్నారు.

# అలరించిన స్వరగీతికలు

జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త



స్వరగీతిక, శారదా స్వర సంగమం సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. సంస్థల అధినేతలు రాజారావు, లోకేష సారథ్యంలో అందగాడా నిండు చందురుడా..బదులే సితారే శీర్షిక జరిగిన సినీ సంగీత విభావరిలో సోషల్ మీడియారాష్ట్ర అధ్యక్షుడు సన్‌మార్గ, ఆయుసంధర్, ఐఎఎస్ ఉన్నతాధికారుల జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ కెఎల్‌రావు, స్వర్ణ పువ్వుల్లే నవ్వులే నవ్వులే..రాజారావు, దేవి అందగాడా నా చందురుడా..లోకేష్ లావ్‌యులు కుఱ్ఱం కుఱ్ఱంభ్యార్‌రే...కందర్పరావు కళ్యాణంలో మల్లికన్ను తెల్లనా... రాంబాబు పూర్తామామని పంచదార చెట్టు...బొమ్మిడి సత్యనారాయణ కంటిపాపకుపాపుడు.జిల్లాని మాధురి ఆదిరింది మామ...సురేస్ కన్నా రేఖాక ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అలిలక్ష్మి, దేవదాను, తదితరులు మధుర గీతాలను ఆలపించారు. లక్ష్మి స్వరావ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# పాడేరు అసెంబ్లీ టిక్కెట్ యువతకే కేటాయించాలి

## టిడిపి మాజీ రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు



పాడేరు,జనవరి4,ప్రభాతవార్త:

జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పాడేరు అసెంబ్లీ టిక్కెట్ యువతకు కేటాయించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయును కోరినట్టు ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ రూరల్ మాజీ అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు కోరారు.బుధవారం టిడిపి సెంట్రల్ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడు ను కలిసి పాడేరు అసెంబ్లీ టిక్కెట్ తనకు కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో విజయం సాదిస్తానని పాడేరు నియోజకవర్గంలో తనకు ఉన్న సామాజికతో వర్గంతో పాటు ఉద్యోగులు,ఉపాధ్యాయులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో గెలుపొందనున్నామని కావునా ఈ సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ టిక్కెట్ తనకు కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షులను కోరడం జరిగిందని సుబ్బారావు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడుకు టిడిపి బలోపేతానికి,పటిష్టతకు తాను చేస్తున్న కృషిని అలాగే గడిచిన ఎమ్మెల్యే,ఎంపి ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థుల గెలుపుకు చేసిన సేవలను వివరించినట్టు సుబ్బారావు తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ టిక్కెట్ వైసిపి యువకుడుకు కేటాయించినట్టు తెలిందని దీంతో పాడేరు టిడిపి టిక్కెట్ యువతకే ప్రాధాన్యత కల్పించే విషయంలో అధిష్ఠాణం ఆలోచించే అవకాశాలు ఉన్నాయని పార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడు పేర్కొన్నట్టు టిడిపి మాజీ రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు.యువతకు ఈ ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే టిడిపి సత్తా చూపుతామని సుబ్బారావు అన్నారు. ఆయన వెంట సర్పంచ్ బాకూరు వెంకటరమణరాజు,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర ఉన్నారు.

# మోదకొండమ్మను దర్శించుకున్న కేంద్రప్రభుత్వ అధికారి



పాడేరు,జనవరి4,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్యం ప్రజల ఇలవేల్పు పాడేరు మోదకొండమ్మ తల్లి అమ్మవారిని కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ సెక్రటరీ మనోజ్ కుమార్ బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. డిప్యూటీ సెక్రటరీ మనోజ్‌కుమార్‌కు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాన్ని అందజేసారు.అమ్మవారిని దర్శించుకున్న అనంతరం డిప్యూటీ సెక్రటరీ మనోజ్‌కుమార్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,సభ్యులు డి.బాబురావు,కొట్టగుల్లి రామారావు సత్కరించారు. ఐటిడిఏ ఎపిఒ ఎం.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్‌టిల సర్వీసు క్రమబద్దీకరణకు చర్యలు : డిడి

పాడేరు,జనవరి4,ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న సిఆర్‌టిలకు సర్వీసు క్రమబద్ధీకరణ చేయుటకు గాను 2.6.2014 ముందు విధులలోచేరి నేటి వరకూ విధులు నిర్వహిస్తున్నటువంటి సిఆర్‌టిల యొక్క సర్వీసు మరియు డ్యూటీ సర్టిఫికేట్స్,విద్యార్హత సర్టిఫికేట్స్ మొదలైనవి ధృవీకరించి వారి యొక్క వివరాలు డైరెక్టర్,గిరిజన సంక్షేమశాఖ,విజయవాడ,ఆంధ్రప్రదేశ్ ఈ నెల 6వ తేదీలోగా పంపించవలసిందిగా పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తదనుగుణంగా పాడేరు ఉప సంచాలకుల కార్యాలయంలో సిఆర్‌టిల యొక్క సర్వీసు,డ్యూటీ సర్టిఫికేట్స్ మరియు విద్యార్హత సర్టిఫికేట్స్ మొదలైనవి పారదర్శకంగా ధృవీకరణ జరగనున్నాయని డిడి కొండలరావు తెలిపారు.ధృవీకరణకు సంబందించి కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూళ్ల చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చినట్టయితే వారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టవలసి ఉంటుందని డిడి హెచ్చరించారు.కాబట్టి ఈ విధమైన కార్యకలాపాలు మరియు వేరే వ్యక్తుల ద్వారా ప్రభావితం చేయరాదని డిడి కొండలరావు స్పష్టం చేసారు.

# మాజీమంత్రి కొణతాల జన్మదిన వేడుకలు



పాడేరు,జనవరి4,ప్రభాతవార్త:

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు ఉత్తరాంధ్ర చర్యావేదిక సభ్యులు లంకెల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాడేరు అశ్రమంలో కొణతాల బర్త్‌డే కేకును అనాధపిల్లల మధ్య కట్ చేసి వారందరికీ తిలిపించారు. కార్యక్రమంలో సభ్యులు సుబ్రమణ్యం,మల్లేశ్వరరావు, రమాకాంత్,భువనేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల అరుదైన వ్యాధులపై ఎపిఎస్సీపిసిఆర్ సమీక్ష



జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త

పిల్లలు ఎదుర్కొంటున్న వివిధ అరుదన యధులపై గురువారం కెజిహెచ్‌లో నిపుణులైన పిల్లల వైద్యులతో ఆసుపత్రి సూపరింటెండెంట్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల ఇరక్షణ ఇషన్ (ఎపిఎస్సీపిసిఆర్) చైర్‌పర్సన్‌కేసలి అపాపరావు, సభ్యుఉ గొండుసీతారామ్ సమీక్షసమావేశం నిర్వహించారు. సమీక్షకు మునుపు పిల్లల వార్డుల్లో పర్యటించి తల్లిదండ్రులుతో మాట్లాడి వివిధ దీర్ఘకాలిక , అరుదైన యధులపై సమాచారం సేకరించారు. అపాపరావు సీతారాంలు ఆసుపత్రి పర్యాల్షణాధికారి డాక్టర్ పి.అశోక్‌కుమార్, పిల్లవార్డు అధిపతి డాక్టర్ ఎంఎస్‌రాజు, డాక్టర్‌చక్రవర్తి గైనకాలజీవిభాగాధిపతి డాక్టర్ కెవిఎస్‌ఎం సంధ్యారాణి, డిసిఎస్ ఆర్ఎంఒడాక్టర్ లక్ష్మి తులసి తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో స్కూల్ హెల్త్ థకంలో భాగంగా 140 పాఠవాలల్లోని 20 వేలమంది విద్యార్థులకు సరిపడి నంతమంది సాధారణ, దంత వైద్యుతో నిర్వారామ సేవలు అందిస్తున్నారా, ఖాళీ పోస్టులు నానయా, పిల్లల ఐసియు వార్డుల ఐసియుల్లో ఏప్రాతిపదికన స్టాఫ్ నర్సులు, ర రా మెడికల్ సిబ్బంది ని వినియోగిస్తున్నారు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోన పిల్లల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా ప్రధానకేంద్రాల సుపత్రుల్లో క్షలు నిరహ్త్రించి లోటుపాట్లుంటే రాజుష్ట ప్రభుతా ్వనికి, ల్లాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, హాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాల హక్కుల షోూక్షణ ఇషన్ ఆదేశాలు జారీచేయనున న్టట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపత్రి సూపరింటెండెంట్ పి.అశోక్‌కుమార్ మాట్లాడుతూ బాలలహక్కుల రిరక్షణలో కమిషన్ ఆదేశాలు అనుసరించి తన పరిధిలో పరిష్కారమయ్యేవాటికి ప్రాధాన్యతనిస్తామని బాలల హక్కులను షోూక్షించేందుకు తమ వంతు కృషిచేస్తామని చెప్పారు. సమీక్ష సమావేశంలో జిల్లాచైల్డ్ వెల్ఫేర్‌కమిటీ ఐర్మన్ ఎంఆర్ఎల్‌రాధ, ఐసిడిఎస్ ప్రోజెక్ట్ డైరెక్టర వెంకటేశ ్వరి, జిల్లా ప్రొబేసనరీ అధికారి ఎం.శరత్, సిడిపిఒ శ్రీలత, ఇల్లా బాలలల సంరక్షణ అధికారి లక్ష్మి పిఒఐసి రమేష్, వన్‌స్టాఫ్ సెంటర్ ప్రతినిధిశరణ్య పాల్గొన్నారు.

# ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేక ఆందోళనకు బి.వి.రామ్ సంఘీభావం



విశాఖసిటీ, జనవరి 4, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళన గురువారానికి 1057 వ రోజులకు చేరుకుంది. ఈసందర్భంగా వారికి తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం సేవల ఉక్కు కర్మాగారం , కర్ణాటక లోని భద్రావతి ఉక్కు కర్మాగారాలను కేంద్ర ప్రభుత్వ ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించినప్పుడు ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పోరాడి,,ప్రైవేటీకరణ ఆపించారని ప్రస్తావించారు. మన ఆ ంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ను ఆపించకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మరోపైపు పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్ తన బాధ్యతలను చంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మంత్రి గుడివాడకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే జగన్‌కు మద్దతుపలకడం మానేసి విశాఖ కర్మాగారం పరిరక్షణ కోసం నిరాహార దీక్షకు కూర్చోవాలని ఆదీక్షకు తాను కూడా ఒక సోదరుడుగా మద్దతునిస్తానని రామ్ పేర్కొన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిగా ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేని గుడివాడ అమర్‌ని ఆయన దుయ్యబట్టారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెప్పు కోసం తన శాఖ బాధ్యతలను పక్కనపెట్టి మరీ చంద్రబాబును . పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్న గుడివాడ అమర్‌పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. వైసీపీ విడుదల చేసిన అభ్యర్థుల మొదటి రెండు జాబితాలలోనూ గుడివాడ అమర్నాథ్ పేరు ఉంటుందో లేదో కూడా గ్యారెంటీ లేదన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబునాయుడిని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్న గుడివాడ అమర్ తక్షణమే అతినికి క్షమాపణలు చెప్పాలన్నారు. అదేవిధంగా పవన్‌కళ్యాణ్‌తో గుడివాడ ఫోటో దిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ తాను పవన్ ఎద్దేవాచేసారని దీనికి నవ్వులపాలయ్యారన్నారని ఆయన చెప్పారు.

# నేడు ఓటు హక్కు వినియోగంపై అవగాహన : తహసీల్దార్

రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలో ఇవియం మిషన్లు ద్వారా ఓటుహక్కు వినియోగంపై ఓటర్లుకు గురువారం నిర్వహించాల్సి న కార్యక్రమం వాయిదా పడిందని తహశీల్దారువై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. శుక్రవారం రాజవొమ్మంగి, బడదనాంపల్లి, అమ్మిరేకుల గ్రామాల్లో అవగాహన సదస్సులు యథావిధిగా జరుగుతాయని అన్నారు. ఓటర్లు, ప్రజాప్రతినిధులు ఈకార్యక్రమాల్లో పాల్గొనాలని తహశీల్దారు కోరుచున్నారు.

# దూసరపాము గ్రామ పొలాల్లో తాగునీటి చేతిపంపు ప్రారంభం



రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామం నుండి మొల్లిమెట్ల వెళ్ళే రహదారి ప్రాంతంలో రైతు సత్తిబాబు పొలం వద్ద రైతులకు త్రాగునీటి సౌకర్యం సర్పంచ్ చీడి శివ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిపంపును గురువారం సర్పంచ్ ప్రారంబించారు. చేతిపంపు ఏర్పాటుపై రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వేసవిలో ఈచేతిపంపు యాలా ఉపయోగకరమని రైతులు హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో దూసరపాము సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, వైసిపి మండల ఉపాధ్యక్షులు మంతెన ముసలయ్య, సొసైటీ బోర్డు మెంబరు కనిగిరి పరంజ్యోతిరాజు, సచివాలయ కన్వీనరు కలవలపల్లి రాంబాబు, అద్దేపల్లి లోవరాజు, రైతులు పాల్గొన్నారు.

# 6న భవానీల దీక్షా విరమణకు యాత్ర : గురుభవాని



రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో భవానీ దీక్షను చేపట్టిన దీక్షాపరులు మండల, అర్థమండలి దీక్షలు పూర్తి అయిన నేపద్యంలో ఈనెల 6తేదీన విరుముడితో విజయవాడ యాత్రకు బయలుదేరి వెళ్ళడం జరుగుతుందని జెడ్డంగి గురుభవాని తోట సూరిబాబు తెలిపారు. 7 తేదీన ఇంద్రకీలాద్రిపై జరిగే చండీయాగంలో పాల్గొని అక్కడ దీక్షను విరమించడం జరుగుతుందన్నారు. దీక్షవిరమణ అనంతరం అమ్మవారికి దర్శించుకుని ఇంటికి వచ్చి ఇంటిలో అప్పటివరకూ పూజ చేసిన అమ్మవారి పీఠంలో మరలా పూజ చేసి నైవేద్యం పెట్టి పూజలను చేయడం జరుగుతుందని గురుభవాని కళ్యాణం అన్నారు. భక్తిశ్రద్ధలతో చేసిన ఈదీక్ష వల్ల మనిషి సత్ప్రవర్తనకు దోహదపడుతుందని సూరిబాబు వివరించారు.

# ఉద్యమాలపై పోలీసుల నిర్బంధం ఆపాలి





విశాఖసిటీ, జనవరి 4, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరగుతున్న కార్మిక, ప్రజా ఉద్యమాలపై పోలీసుల నిర్భంధం ఆపాలని అంగన్‌వాడీ , మున్సిపల్, సమగ్రశిక్షాభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ ప్రభుత్వానికి డిమండ్ చేసారు. ఈ రోజు జగదాంబ సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్‌వాడీలు గత 24 రోజుల నుండి మున్సిపల్ కార్మికులు 10 రోజుల నుండి సమగ్రశిక్షాభియన్ ఉద్యోగస్తులు 15రోజుల నుండి నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వం వీరి న్యాయమైన డిమండ్‌లు పరిష్కరించకుండా వీరిపై నిర్భంధం ప్రయోగించడం అన్యాయమన్నారు. నిన్న జరిగిన అంగన్‌వాడీ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో పోలీసుల అత్యుత్సాహం చూపించి మహిళలపై ఇష్టం వచ్చినట్లు దాడుతు చేసారన్నారు. మహిళల మీద మగపోలీసులు విచక్షణ రహితంగా వ్యహరించారన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి గౌరవ సలహాదారు బృందవతి బలమైన గాయాలు అయ్యాయన్నారు. ప్రభుత్వం వీరి న్యామైన డిమాండ్‌లను పరిష్కరించకుండా సమ్మెను విరమించి విధులలో చేరకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరిస్తూ నోటీసులు ఇవ్వడం మానుకోవాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వీరి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కారం చేయాలన్నారు. లేనిచో రాష్ట్రంలో కార్మిక వర్గం యావత్తు వీరికి సంఘీభావంగా ప్రత్యేక్షంగా పోరాటాలకు దిగుతామన్నారు. ప్రభుత్వం నిర్బంధాలతో ఉద్యమాన్ని అణిచివేయాలనుకోవడం అవివేకమన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శిలు జి.అప్పలరాజు.ఎం.సుబ్బారావు, శ్రామిక మహిళా సమన్వయకమిటీ నాయకురాలు పి.మణి అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ

## ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరు



ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు పరిధిలోగల జోడుగుళ్ళపాలెంలో వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ తుగ్లక్ పరిపాలన లో అభివృద్ధి శూన్యమని గ్రామస్తులు చెప్పుకొచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రబాబు ప్రవేశపెట్టిన మానిఫెస్టోను అమలు చేస్తారని, ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బాదరు బాలరాజు, మారుపిళ్ల చిన్నారావు, గరికిన నూకరాజు, మైలపిల్లి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మిసెస్ క్వీన్ పోటీల్లో మిస్ విశాఖ క్వీన్ 2023గా పావని



విశాఖసిటీ, జనవరి 4, ప్రభాతవార్త

ఫ్యాషన్ రంగంపై ఉన్న ఇష్టంతో పాటు తన కుటుంబ సభ్యుల సంపూర్ణ సహకారంతోనే తాను మిస్ అండ్ మిసెస్ క్వీన్ పోటీల్లో మిస్ కేటగిరి లో మిస్ విశాఖ క్వీన్ 2023 విజేతగా నిలిచానని పావని అన్నారు. విశాఖ పౌరగ్రంధాలయంలో క్వీన్ ఈవెంట్స్ పోటీల్లో విజేతగా ట్రోఫిని సాధించిన నేపథ్యం సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం చాలా మంది మహిళలు ఫ్యాషన్ రంగంలోకి రావాలంటే బయపడుతున్నారని ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా కేరేర్‌పై ఇష్టంతో ఈ పోటీల్లో తన ప్రతభను గుర్తించి తనను విజేతగా ఎంపిక చేశారన్నారు. తాను ఈ పోటీల్లో పాల్గోనేందుకు తన కుటుంబ సభ్యులు సహకారం లేని కారణంగా వారిలో ఉన్న కళను ప్రదర్శించలేకపోతున్నారని ఈ కారణంగా చాలా మంది మరుగునపడి పోతున్నారని అటువంటి వారికి ఆదర్శంగా ఉండాలనే ఆలోచనతోనే తాను ఈ పోటీల్లో పాల్గొన్నాట్లు పావని తెలిపారు. క్వీన్ ఈ వెంట్స్ నిర్వాహకరాలు ఉషారాణి మాట్లాడుతూ విశాఖలో చాలా మంది మహిళల్లో టాలెంట్ ఉన్నావారు ఉన్నారని వారిని ఫ్యాషన్ రంగానికి పరిచయం చేయాలనే ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో పలువురు విజేతలు సభ్యులు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ / ఇండియన్ బ్యాంక్
అనకాపల్లి శాఖ
2-2, గోగులరాజు కాంప్లెక్స్, చోడవరం బస్టాప్ ఎదురుగా, అనకాపల్లి - 531 001, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్:08924-222584.

స్వాధీనత ప్రకటన

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు [illegible]

[illegible]

తేది : 30-12-2023
ప్రదేశం : అనకాపల్లి
సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## నేడు మధురవాడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జనవరి 4, ప్రభాతవార్త

ఈనెల 5న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి మధురవాడ, 11కెవి హిల్-1 ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని మధురవాడ మెయిన్ రోడ్, భగవాన్ దాస్ కాలనీ, ఎంఎస్ఆర్ లే అవుట్, సాయి ప్రియా లే అవుట్, చంద్రం పాలెం, భాస్కర్ నగర్, సంపత్ నగర్, ఉజ్వల హాస్పిటల్ ఏరియా, అయోధ్య నగర్, ఆర్టిసి కాలనీ, మానం ఆంజనేయల కాలనీ, సాక్షి పేపర్, పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



పీఎం పాలెం, జనవరి 4, ప్రభాతవార్త

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు అంబేద్కర్ కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో గల మాధవధార, విద్యుత్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో శంకువాని పాలెం, బుచ్చిరాజుపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో బుచ్చిరాజుపాలెం-4లు సందర్శించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు, డెంటల్‌తో సహా ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజీ, జనరల్ మెడిసిన్ మరియు ఆర్తోపెడిక్, డెంటల్‌కు సంబంధించి చూస్తారని తెలియచేస్తారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అందచేస్తారని తెలిపారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మొత్తం 605 శిబిరాలు జూన్ నెలాఖరు వరకు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భనలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, స్థానిక గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## మిరియాల సాగుపై స్పైసెస్ బోర్డు కళాజాత



అరకులోయ, జనవరి 4, ప్రభాతవార్త

ఏజెన్సీలో మిరియాల సాగుపై స్పైసెస్ బోర్డు ఆధ్వర్యంలో కాళాజాత కార్యక్రమాల ద్వారా గిరిజన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డు అధికారి బొడ్డు కళ్యాణి చెప్పారు. గురువారం చినలబుడు పంచాయితీ తుడుము, దొరవలస గ్రామాల్లో కళాజాత కార్యక్రమాలు నిర్వహించి మిరియాల సాగులో సస్యరక్షణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పరిశుభ్రతపై రైతులకు కళాజాత ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో మిరియాల సాగును మిరింత విస్తరణకు కృషి చేస్తున్నామన్నారు. మిరియాల రైతులకు రాయితీపై మిరియాలు వలిచే యంత్రాలను రైతులకు అందించడం జరుగుతోందన్నారు. నాణ్యమైన మిరియాలు ఉత్పత్తిపై గిరిజన రైతులను చైతన్యం చేస్తున్నామని చెప్పారు. కళాజాతల ద్వారా వివరిస్తున్న వ్యవసాయ పద్ధతులను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారి కె.శిరీష, చినలబుడు సర్పంచ్ బురిడి ఉపేంద్ర, కె.దశరథ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వాన్ని మార్చాలి

### దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ



ముంచంగిపుట్టు, జనవరి 4, ప్రభాతవార్త

ముంచింగీపుట్టు మండలము దారెల పంచాయితీలో జరిగిన గ్రామ సభలో ప్రజలు కొన్ని సమస్యలు తీర్చాలని మంచి నీరు రోడ్డు సమస్యలు పరిష్కరించం డని చెప్పగా గ్రామ సభలో సర్పంచ్ పాండు రంగ స్వామీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పేరుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం కేటాయిం చిన పంచాయితీ నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తుందని అలా జరిగినప్పుడు పంచాయితీ అభివృద్ధి ఎలా సాధ్యం అని ఇది ప్రజలలో చైతన్యం రావాలని దానికి విరుద్ధంగా పరిపాలన జరుగుతున్నపుడు ప్రజలు ప్రభుత్వాన్ని మారిస్తే పంచాయితీల అభివృద్ధి జరుగుతాయని ఏంజీఎన్‌అర్జిస్ ద్వారా పనులు గుర్తించామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయని ప్రభుత్వ పరిస్థితులు బాగోలేదని త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని పంచాయి తీలకు నిధులు కేటాయించి ప్రభుత్వాలను ఎన్ను కోవాలని ప్రజలని సర్పంచ్ పాండు రంగ స్వామీ కోరారు.ఈ గ్రామ సభలో పంచాయితీ కార్యదర్శి జి అర్జయ్య, ఇంజినీరింగ్ అసిస్టంట్ గిరీష్ దొర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి పరుషోత్తం రూపాలాకు ఘనంగా వీడ్కోలు



గాజువాక జనవరి 4,ప్రభాతవార్త

కేంద్ర మత్స్య, పసుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి పరుషోత్తం రూపాలాకి విశాఖ విమానాశ్రయంలో గురువారం గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు ఉక్కునగరం మండల అధ్యక్షులు పి.నాగేశ్వరరావు తదితరులు ఘణంగా వీడ్కోలు పలికారు. వీరితో పాటు కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి డా.ఎల్.మురగన్, తెలంగాణ బీజేపి ప్రధాన కార్యదర్శి జయశ్రీ ఉన్నారు.

## నూరు శాతం ఓటర్ల నమోదు లక్ష్యంగా అంతా పనిచేయాలి



గాజువాక జనవరి 4,ప్రభాతవార్త

నూటికి నూరు శాతం అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయడమే లక్ష్యంగా అంతా పనిచేయాలని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ హుస్సేన్ సాహెబ్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో స్వీప్ (ఎస్ విఇఇపి) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ– అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు. యువత ఓటు హక్కు విలువ తెలుసుకొని, ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ములగాడ మండల రెవెన్యూ అధికారి వీరభద్రరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. యువత ఓటు విలువపై విస్తృత ప్రచారం చేయాలని ఆయన అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ ప్రతి ఓటు విలువైనదే అని అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయ దేవి, ఇండస్ట్రియల్ కాలనీ సచివాలయ ఎడ్మిన్ వసంత్, సచివాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలక భూమిక : పేట ఆర్వో రామలక్ష్మి



నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారుల పాత్ర కీలకమైనదని పాయక రావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడి కార్యాలయంలో నిర్వహించిన సెక్టార్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ వీరికి మెజిస్టీరియల్ అధికారాలు ఉంటాయన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ లకు ప్రతినిధులుగా సెక్టార్ అధికారి సెక్టార్ పోలీస్ అధికారి వ్యవహరిస్తారని చెప్పారు. వల్నరబుల్ (దుర్బల) పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించవలసి ఉంటుందన్నారు. అంతకు ముందు జరిగిన ఎన్నికలలో పోలింగ్ శాతం ఎక్కువగా ఉండి వాటిలో ఎక్కువ శాతం ఒకే అభ్యర్థికి ఓట్లు వచ్చినట్లయితే, ఓటర్లను బెదిరించడం, ఓట్లు వేయడానికి లేకపోతే వేయకుండా భయం కల్పించడం, పోలింగ్లో పాల్గొన దానికి ఓటర్లే అనాసక్తతతో ఉండడం వంటి పోలింగ్ స్టేషన్ ప్రాంతాలను గుర్తించ వలసి ఉంటుం దన్నారు. అటువంటి పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో ఓటర్లను చైతన్య పరచడం, వారి ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అవసరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఎన్నికలలో పాల్గొనే ఉద్యోగులు పిఓలు ఏపిఓలతో సమన్వయం చేసుకుంటూ ఉండాలన్నారు. ఓటర్లను చైతన్య పరిచేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రశాంత, నిష్పక్షపాత ఓటింగ్ సరళి చేపట్టే విధంగా సెక్టార్ అధికారులు ప్రణాళికలతో ముందస్తు పరిస్థితిని కల్పించాలన్నారు. ఆ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులు, సంఘ వ్యతిరేక కార్యక్రమాలు మొదలైన వాటిని గుర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను అనుసరిస్తూ ప్రశాంత వాతావరణం కల్పించా న్నారు. ముందుగా వివిధ ఎన్నికల నిర్వహణ అధికారుల సమన్వయంతో నిష్పక్షపాత పోలింగ్ నిర్వహణకు సిద్ధం చేయాలన్నారు. తహశీల్దార్లు అంబేద్కర్, విజయ్ కుమార్ జయప్రకాష్, జానకి, పోలీసు అధికారులు వి విభిషణ రావు, ప్రసాద్, ఎండివోలు వి.శ్రీనివాసరావు, సాంబశివరావు, వర్మ తోపాటు వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు ఉప తహశీల్దార్ ఎంవిఎస్ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం ఉదయం గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులకు నూతన వస్త్ర అలంకరణలు పూర్తి చేశారు. కొండపై గల మూల విరాట్‌కు కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి మరియు ఉపాలయాలలోనూ ఆలయ అర్చక బృందం నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనము పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవరాటి సన్నిధిలో తిరుప్పావై వ్రత దీక్షలో భాగంగా ముప్పత్తు మూవర్ అమరర్కు మున్ శెన్రు 20వ పాశురముతో ప్రత్యేకంగా నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి ప్రసాద్ వినియోగము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్రావు తన అనుచరులతో టిడిపిలో చేరిక...



నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం అమలాపురం వైఎస్సార్సీపీ గ్రామ సర్పంచ్ పేదపూడి శంకరరావు బుధవారం రాత్రి టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వంగలపూడి అనిత సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో టీడీపీలో చేరారు. అమలాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో 50 కుటుంబాలతో టీడీపీలో చేరారు. వీరందరిని అనిత టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారందరికీ అనిత కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ గెలుపు కోసం కలిసి పనిచేయాలని, భవిష్యత్‌లో మీ అందరికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆమె వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల టిడిపి నాయకులు కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, గింజల లక్ష్మణరావు, గోసల చిన్న తాతారావు, కొప్పిశెట్టి బుజ్జి, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, వైబోయిన వెంకటరమణ, ఎర్రిపల్లి అప్పలరాజు, మెరుగు నాగేశ్వరరావు, అల్లాడ తాతారావు, మీసాల బాబులు, గూడుపు సింహాద్రి, వెలగా శ్రీనివాసరావు, గోనగాల రామకృష్ణ సీనియర్ నాయకులు సిహెచ్ఆర్ఎస్ రాజు, (పెంకుల రాజు) ఈగల గూడుపు తదితరులు ఉన్నారు.

## కంబాల జోగులను సత్కరించిన వైకాపా శ్రేణులు...



నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

ప్రస్తుత రాజాం శాసనసభ్యులుగా ఉన్న కంబాల జోగులను పాయకరావుపేట నియోజకవర్గానికి సమన్వయకర్తగా నియమించడంతో బుధవారం పాయకరావుపేట నియోజకవర్గంలో కార్యకర్తలతో పరిచయ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి వచ్చారు. ఇక్కడికి వచ్చిన ఆయనకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు పార్టీ కార్యాలయం వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఒక్కొక్కరిని రామకృష్ణ ఆయనకు చెప్పగా పరిచయం చేసుకున్నారు. ఆయనకు రామకృష్ణ సత్కరించి ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. జోగులను కలిసిన వారిలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసాల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌పై శబరిమలకు బయల్ధేరిన స్వాములు



నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

నక్కపల్లికి చెందిన ముగ్గురు అయ్యప్ప దీక్షాపరులు బుధవారం ఉదయం సైకిల్‌పై శబరిమల యాత్రకు బయలుదేరారు. కొల్లాటి సాయి, అప్పారావు, అల్లాడ చిన్న అయ్యప్ప దీక్ష స్వీకరించారు. మకర సంక్రాంతి రోజు అయ్యప్ప జ్యోతి దర్శనం కోసం బుధవారం ఉదయం సైకిల్‌పై శబరిమలై బయలుదేరారు. ముందుగా నక్కపల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేశారు. స్థానిక పెద్దలు, పలువురు భక్తులు వీరి యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ఓటు విలువైనది ఉపయోగించుకోండి : బిఆర్ఓ రామలక్ష్మి



నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

ఓటు చాలా విలువైనదని వినియోగించుకునే విషయంలో నిర్లక్ష్యం వద్దని ఆ నిర్లక్ష్యం వహిస్తే దేశ స్థితిగతుల మారి పోతాయని పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్‌వి రామలక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని గురువారం సాయంత్రం రాజయ్యపేట గ్రామంలో ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. నిర్లక్ష్యం వద్దని ఓటు వినియోగించుకోవాలని ఆ విషయంలో చైతన్యవంతులు కావాలని కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ ఎంవిఎస్ నీరజ, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, సిబ్బంది కన్నబాబు, వీఆర్వో మూర్తి తదితరులు ఉన్నారు.

## పోలింగ్ బూతులు పరిశీలన




నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ సూచనలను అనుసరించి మండలంలోని పలు పోలింగ్ బూత్లను గురు వారం బూతు లెవెల్ అధికారులు పోలీస్ సిబ్బంది వీఆర్వోలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సక్రమంగా ఉన్నాయో లేవా లేకపోతే నివేదిక అందజేయాలని ఉంటే పూర్తి స్థాయిలో ఇంకేమైనా చేయాలా అనే విషయాలను పరిశీలించి నివేదిక సిద్ధం చేశారు. ఆర్ఓ రామలక్ష్మి ఆధ్వర్యంలో ఈ నివేదికను తహశీల్దార్ అంబేద్కర్ సారధ్యంలో అందజేయను న్నారు. పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, విఆర్ఓ కామరాజు తదితరులు ఉన్నారు.



## తంగేడిలో కంబాల..

నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్తగా నియమి తులైన రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు గురువారం కోటవురట్ల మండలం తంగేడిలో తంగేడి రాజుల కుటుంబా లను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, దత్తుడు బాబు జోగులను అందరికీ పరిచయం చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా పెంచిన పింఛన్ల సొమ్మును జోగులు చేతుల మీదుగా అందజేశారు. జోగులను తంగేడు రాజులు సత్కరించారు. ఆయనతోపాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా చింతకాయల సింహాద్రి



నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏఐసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మంగళవారం ప్రకటించారు. ఈ ప్రకటించిన జాబితాలో నక్కపల్లి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు చోట్ల లభించింది. జిల్లా పార్టీ కార్యదర్శిగా నక్కపల్లి మండలం అమలాపురంకి చెందిన చింతకాయల సింహాద్రి లను నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా తనపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర పార్టీ ఇంచార్జ్ రాకెట్ రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, పీసీసీ కార్యదర్శి జగతా శ్రీనివాసరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల సుబ్బన్న, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



### జనసేనపార్టీ పాడేరు ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య

పాడేరు, జనవరి4, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గం నుంచి జనసేనపార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అం దుకు మండలం ప్రధాన నాయకత్వానికి ఈ బాధ్య తలు అప్పగిస్తూ ఇకపై క్షేత్రస్థాయి పర్యటన జనసైని కుల సమీ కరణ గిరిజన ప్రజల ఆకాంక్షలు తెలుసు కోవాలని అలాగే అన్ని మండలాల్లో బలమైన క్యాడర్ భాగస్వామ్యం ప్రధానం గా ఉండాలని జనసేనపార్టీ పాడేరు ఇన్ఛార్జ డా.వంపూరు గంగులయ్య పిలుపు నిచ్చారు. బుధవారం పాడేరు జనసేనపార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశంలో నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో జనసేనపార్టీ సంస్థాగతంగా, క్రియాశీలకంగా పనిచేస్తున్నటు వంటి క్యాడర్‌ని గుర్తించి వాళ్ళందరిని కూడా పంచాయితీ కమిటీ, బూత్ కమిటీలతో భాగస్వామ్యం చేయాలనీ ఆయన అన్నారు. జనసైనికుల సంపూర్ణ సహాయ సహకారాలు

## బెదిరింపులకు పాల్పడవద్దు.. అంగన్వాడి ఆందోళనలో కార్యకర్తలు...



నక్కపలి, జనవరి 4, ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పెద్ద ఎత్తున చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన 24వ రోజుకి చేరింది. గురువారం ప్రభుత్వ కార్యాలయాలు కాంప్లెక్స్ వద్ద నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు జనసేన, టిడిపి పార్టీలతో పాటు కాంగ్రెస్ మద్దతు పలుకుతూ వస్తున్నారు. ఈ మేరకు యూనియన్ నాయకురాలు సుబ్బలక్ష్మి పోరాడు సాధిస్తాం.. అంటూ నినాదాలు చేశారు న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే పోరాటాన్ని అణచి వేసేందుకు ప్రయత్నించడం దారుణమని బెదిరింపులకు బెదిరేది లేదని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణితోపాటు నాగమణి, బొడ్డు వరలక్ష్మి, ఇందుకూరు కవిత పి.రమణమ్మ లక్ష్మీ రాజ్యం తదితరులు ఉన్నారు.

## నేషనల్ హెల్త్ మిషన్ వైద్య ఆరోగ్య శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఎం పాలెం, జనవరి 4, ప్రభాతవార్త

మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా.ప్రశాంతి చేతుల మీదగా నేషనల్ హెల్త్ మిషన్ వైద్య ఆరోగ్య శాఖ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సంఘ నాయకులు వి.వీర బ్రహ్మం, గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో ప్రీ-స్ట్రెస్డ్ సిమెంట్ కాంక్రీటు రూపకల్పన, నిర్మాణంపై ఒకరోజు సెషన్




మాధవధార, జనవరి 4, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రీ-స్ట్రెస్డ్ సిమెంట్ కాంక్రీటు రూపకల్పన, నిర్మాణంపై ఒకరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జపాన్‌కు చెందిన రామ్ తేజ్ టెక్నాలజీస్ క్రాప్, సోఆరి డిజైన్ కంపెనీ, టెక్నికల్ డైరెక్టర్ డా.శశిపల్లి వి.ఎస్.రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులకు ప్రీ-కాస్ట్ కాంక్రీట్ నిర్మాణాల సంక్లిష్టతలను, తాజా డిజైన్ సూత్రాలు, నిర్మాణ పద్ధతులను విపులంగా వివరించారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు విద్యార్థులను ఉద్దేశిస్తూ, సౌందర్యాన్ని కార్యాచరణతో, సుస్థిరతను సమర్థతతో మిళితం చేసి, మానవ ప్రగతికి నిదర్శనంగా నిలిచే నిర్మాణాలను రూపొందించడంలో నిబద్ధతను అలవరుచుకోవాలి విద్యార్థులకు సూచించారు. సీతం ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ప్రీ-స్ట్రెస్డ్ సిమెంట్ కాంక్రీటు మన నగరాలను అందంగా తయారు చేయడానికి, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు మరింత స్థితిస్థాపకంగా, స్థిరంగా, దృశ్యపరంగా అద్భుతమైన నిర్మాణాత్మక వాతావరణం వైపు అడుగులు వేయిస్తుందని, విద్యార్థులు అందుకు అనుగుణంగా రూపుదిద్దుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు మార్గదర్శకమని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సివిల్ విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.జి. రవికిషోర్, సివిల్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న ఆటో కార్మికుల భారీ బహిరంగ సభ

విశాఖసిటీ, జనవరి 4, ప్రభాతవార్త

వాల్తేరు రైల్వే స్టేషన్ వద్ద ఆటోస్టాండ్ ముందు ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి ఉపాధిని కాపాడాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు ఆంధ్రప్రదేశ్ లో ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తానన్న ప్రతిపక్షం పాలకపక్షం నాయకులు ప్రకటించడం చాలా సంతోషించదగ్గ విషయమే అని అన్నారు. అయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది లక్షలమంది ఆటో కార్మికులు ప్రజా రవాణా నే నమ్ముకుని జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ఆటో రంగంలో కాపాడాలని ఆటో కార్మికుల రక్షణ కల్పించాలని ఉపాధి చూపించాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఆటో రిక్షాకార్మిక కార్మిక సంఘ: సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 8న భారీ ర్యాలీ నిర్వహిస్తూమని హెచ్చరించారు,

## అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లకు దరఖాస్తులు ఆహ్వానం

ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త

సింబియాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ) తన కింద ఉన్న ఇన్స్టిట్యూట్‌లలో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగామ్‌లలో ప్రవేశాన్ని సులభతరం చేస్తూ ప్రవేశ పరీక్షల దరఖాస్తు తేదీలను ప్రకటించింది. ఈ పరీక్షలలో ఎస్ఈటీ - జనరల్ (సింబియాసిస్ ఎంట్రన్స్ టెస్ట్), ఎస్ఈటీ-లా, ఎస్ఎల్ఏటీ, ఎస్ఐటీఈఈఈ ఉన్నాయి. ఇవి భారతదేశంలో 76 నగరాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సిబీటీ) విధానంలో నిర్వహించనున్నారు. ఔత్సాహిక అభ్యర్థులు ప్రతి పరీక్షలకు నమోదు చేసుకోవచ్చు, అధికారిక వైబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేయడం ద్వారా తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోచ్చునని తెలిపారు.

## మెరుగైన విక్రాయాలు సాధించిన స్కోడా

ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఇండియా తన అమ్మకాలు వేగాన్ని కొనసాగించందని, గత రెండు సంవత్సరాల్లో లక్ష కార్లను విక్రయించడంలో ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇది భారతదే-కేంద్రీకృత ఉత ్పత్తి వ్యూహానికి నిదర్శనమని ఇది రెండు ప్రపంచ స్థాయి ఉత్పత్తులు-కుషాక్, స్లావియాను ప్రారంభించిందన్నారు. ఈ రెండు మోడల్లు ఈ వాల్యూమ్ లను సాధించడంలో కీలక పాత్ర పోషించాయని, ఈ మైలు రాయిని చేరుకోవడానికి కంపెనీకి గతంలో ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పట్టిందన్నారు. ఈ రెండు కార్లు కుషాక్, స్లావియాల ప్రవేశం తర్వాత 2022 సంవత్సరం స్కోడా ఆటో ఇండియాకు రికార్డ్ సంవత్సరంగా నిలిచిందని 2023లో, సరఫరా సమస్యలు, సంబంధిత అడ్డంకుల వల్ల వేగం కొద్దిగా తగ్గిందని పూర్తై పునరుద్ధరణకు కృషి చేస్తున్నప్పుడు, స్కోడా జనవరి 1 నుండి డిసెంబర్ 31, 2023 మధ్య కాలంలో 48,755 యూనిట్ల విక్రయాలకు సాధించిందన్నారు. అమ్మకాల పనితీరుపై మాట్లాడుతూ, మిస్టర్ పీటర్ జనేబా, బ్రాండ్ డైరెక్టర్ , స్కోడా ఆటో ఇండియా 2022 రికార్డు స్థాయి తర్వాత 2023 లో కూడా మా జోరును కొనసాగించడం మాకు చాలా ముఖ్యంగా మారిందని 2023లో మా ప్రయత్నాలు మా ఉత్పత్తి శ్రేణిలో నిరంతరం మెరుగుదలల ద్వారా మా పొజిషన్ ను ఏకీకృతం చేయడం, నెట్వర్క్ విస్తృతం చేయడం మరింత సంతృప్తి చెందిన కస్టమర్ల కోసం అమ్మకాలు, అమ్మకాల తర్వాత కూడా నాణ్యతను మెరుగుపరిచడంపై దృష్టి సారించాయియన్నారు.

## నైపుణ్య శిక్షణతో ఆర్థికాభివృద్ధి : ఆరిలోవ ఎస్.ఐ సూర్యనారాయణ



ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త

నైపుణ్య శిక్షణతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించవొచ్చని ఆరిలోవ ఎస్.ఐ సి.హెచ్. సూర్య నారాయణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆరిలోవ పోలీసు స్టేషన్ దరి ఉరివి విక్రమ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరుగుతున్న టైలరింగ్ శిక్షణకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. అనంతరం యు.వి.సి.టి సంస్థ వారు మహిళలకు ఉచితంగా అందజేస్తున్న టైలరింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ నాయుడు, స్థానిక నాయకులు బోని శ్రీనివాస్, ఉరివి విక్రమ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ హరివెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ జి. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఫౌండేషన్ సహకారంతో వసంత కృపా ఆవిష్కరణ



ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త

ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో గురువారం పాలకుర్తి ఫౌండేషన్ వారి సహకారంతో వసంత కృపా విజన్ ఎయిడ్ సెంటర్‌ను ఆవిష్కరించారు. విజన్ రిహాబిలిటేషన్ అధిపతి డా.బ్యూల క్రిస్టీ మాట్లా డుతూ కార్టికల్ సెరిబ్రల్ దృష్టి లోపం (సివిఐ)తో బాధ పడుతున్న పిల్లల జీవితాలను మెరుగుపరిచే దిశగా ఈ సెంటర్ ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. సివిఐ లోపం ఉన్న పిల్లలకు కళ్ళు కనిపిస్తాయి కానీ దృష్టి లోపం ఉంటుందని, దృశ్య సమాచారాన్ని మెదడు గ్రహించు సామర్థ్యత బలహీనపడుతుందన్నారు. పిల్లల దృష్టి లోపంలో ఇది ఒక ప్రముఖ కారణమని, సుమారు 30-40శాతం పిల్లలు ఈ సివిఐ వ్యాధి బారిన పడుతున్నారన్నారు.డా॥ బావిక్ పాంచల్ మాట్లాడుతూ సివిఐ ఉన్న పిల్లలను ఆత్మవిశ్వాసంతో స్వాతంత్ర్యంగా ప్రపంచాన్ని చూడగలిగేటట్లు వారిని శక్తివంతులుగా చేయటమే తమ లక్ష్యమని, సివిఐ పిల్లలలో కలిగే సానుకూల మార్పు పట్ల మేము ఉత్సాహంగా ఉన్నామని, వారి జీవితాల్లోకి వెలుగులు తీసుకురావాలన్నారు. పాలకుర్తి పౌండేషన్ ప్రశాంత్ పాలకుర్తి, ఎల్వీ ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొణతాల రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు



విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు కొణతాల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం అగ్రహారం సాయి బాబా ఆలయంలో పాలాభిషేకం చేయించి, కొనవానిపాలెం గ్రామంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కోన అప్పలరాజు, పీలా నాని, సాలాపు మధు, కొర్రా శివయాదవ్, సింహాద్రి, దుర్గా రావు, గంగాధర్, పాల్గొన్నారు.

05-1Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:43 AM Page 1



## ప్రయాగలో రైల్వే అభివృద్ధి పనులు

### ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే పలు రైళ్ల రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, జనవరి 4 ప్రభాతవార్త** అలహాబాద్‌లోని ఉత్తర మధ్య రైల్వే జోన్, ఆగ్రా డివిజన్, పాల్వాల్-మధుర సెక్షన్‌లో యార్డు పునర్నిర్మాణం పనులు దాదాపుగా పూర్తికావడంతో రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తే ప్రీ-ఎన్ఐ/నాన్ ఇంటర్లాకింగ్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినందున ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలురైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** యశ్వంతపూర్ నుంచి ఢిల్లీ సరాయి రోహిల్లా వెళ్లే నెంబర్ 12213 ఎసి దురంతో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 27 ఫిబ్రవరి 03 తేదీల్లోను, ఢిల్లీ సరాయి రోహిల్లా నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12214 ఎసి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 22, 29 ఫిబ్రవరి 05 వరకు రద్దు చేశారు. యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌వెళ్లే నెంబర్ 12629 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23, 25, 30 ఫిబ్రవరి 1 వరకు, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12630 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 26, 31 ఫిబ్రవరి 02, 07 తేదీల్లోను, యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 22, 24, 26, 27, 28, 29, 31, ఫిబ్రవరి 02, 03, 04 తేదీల్లోను, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 25, 27, 28, 29, 30, ఫిబ్రవరి 01, 03, 04, 05, 06 తేదీల్లో రద్దు చేశారు. మైసూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12781 స్వర్ణ జయంతి ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 12, 19, ఫిబ్రవరి 02 తేదీల్లోను, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12782 స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15, 22, ఫిబ్రవరి 05 తేదీల్లోను, హుబ్లీ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 20657 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12, 19, 26, ఫిబ్రవరి 02 తేదీల్లోను, హజరత్ నిజామద్దీన్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 20658 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 14, 21, 28, ఫిబ్రవరి 04 తేదీల్లో, యశ్వంతపూర్ నుంచి చండీఘర్ వెళ్లే నెంబర్ 22685 సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 24, 27, 31, ఫిబ్రవరి 03 తేదీల్లోను, ఛండీఘర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22686 సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23, 27, 30, ఫిబ్రవరి 03, 06 తేదీల్లో రద్దు చేశారు. కోయంబత్తూరు నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12647 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 21, 28 తేదీల్లో, హజరత్ నిజాముద్దీన్ నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 12648 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 24, 31 తేదీల్లో రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రతా పనుల కారణంగా రాష్ట్రం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే పలు రైలు సర్వీసులను విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మార్గం మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గౌహతి వెళ్లే నెంబర్ 12509 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 05, 10, 12, 17, 19, 24, 26 తేదీల్లో టాటా నగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 18111 ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 11, 18, 25 తేదీల్లో హరియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18637 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06, 13, 20, 27 తేదీల్లో హరియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07, 09, 14, 16, 21, 23, 28 తేదీల్లో, టాటానగర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12889 ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 05, 12, 19, 26 తేదీల్లో పైన పేర్కొన్న మార్గం మీదుగా మళ్లించారు. జోద్‌పూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 16533 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10న కొడియార్ మీదుగా, ఈ నెల 06న జోద్‌పూర్ నుంచి బెంగళూరుకు బయల్దేరే నెంబర్ 16507 ఎక్స్‌ప్రెస్‌ను చండ్లోడియా మీదుగా ఈ నెల 05, 07 తేదీల్లో అజ్మీన్ నుంచి మైసూర్‌కు బయల్దేరే నెంబర్ 16209 ఎక్స్‌ప్రెస్‌ను సబర్మతి మీదుగా ఈ నెల 08న అజ్మీర్ నుంచి బెంగుళూరకు బయల్దేరే నెంబర్ 16531 ఎక్స్‌ప్రెస్‌ను అహ్మదాబాద్‌లో మీదుగా మళ్లించామన్నారు.

## జిఎస్‌డిపిలో 11.97 శాతంతో అగ్రస్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో తెలంగాణ తన సత్తా చాటింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 11.97 శాతం వృద్ధి రేటను నమోదు చేసింది. తద్వారా 3,08,732 కోట్ల రూపాయల జీఎస్‌డీపీతో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ అగ్ర స్థానంలో నిలిచింది. ఈ మేరకు వీటి వివరాలను తాజాగా విడుదల చేసింది. ఈ టాప్ 10 జాబితాలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉండగా, తర్వాత కర్నాటక, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ టాప్ 10లో 7వ స్థానంలో ఉంది. జీఎస్‌డీపీ టాప్ 10 జాబితాలో కర్నాటక రాష్ట్రం 3,01,673 కోట్ల రూపాయలతో రెండో స్థానంలోను, 2,96,685 కోట్ల రూపాయలతో మూడో స్థానంలో హర్యానా, 2,73,288 కోట్ల రూపాయలతో నాల్గవ స్థానంలో తమిళనాడు, 2,42,247 కోట్ల రూపాయలతో 5వ స్థానంలో మహారాష్ట్ర, 2,33,565 కోట్ల రూపాయలతో 6వ స్థానంలో ఉత్తరాఖండ్, 2,19,518 కోట్ల రూపాయలతో 7వ స్థానంలో ఆంధ్రప్రదేశ్, 1,73,873 కోట్ల రూపాయలతో 8వ స్థానంలో పంజాబ్, 1,56,149 కోట్ల రూపాయలతో రాజస్థాన్ 9వ స్థానంలో, 1,40,583 కోట్ల రూపాయల జీఎస్‌డీపీతో మధ్యప్రదేశ్ రాష్ట్రం 10వ స్థానంలో నిలిచింది.



## ఎన్నికల పటిష్ట నిర్వహణపై ఇప్పటి నుండే కార్యాచరణ

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి :** రానున్న సాధారణ ఎన్నికలను పటిష్టంగా సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా సంబంధిత శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. రానున్న ఎన్నికల సన్నద్ధతపై గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు సహా ఎన్నికల విధులతో నేరుగా సంబంధం ఉన్న వివిధ అధికారుల ఖాళీల భర్తీతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపు అంశాలపై సిఈఓ ముఖేష్ కుమార్ మీనాతో సిఎస్ జవహర్ రెడ్డి చర్చించారు. వెంటనే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని స్పష్టం చేశారు. అదే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధుల నిర్వహణతో సంబంధం ఉండి ఒకే ప్రాంతంలో మూడు నాలుగేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న అధికారుల తప్పనిసరి బదిలీ, కొత్తవారికి పోస్టింగులు వంటి వాటిపై కూడా వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్ డా జవహర్ రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల వారీగా ఉండాల్సిన కనీస సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ఆయన సిఇఓ ఇతర అధికారులతో సమీక్షించారు. రానున్న ఎన్నికల్లో డబ్బు, మద్యం వంటివి అక్రమ రవాణా నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో కూడిన అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులను ఏర్పాటు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడినడ సమీక్షించారు. సరిహద్దు నిఘా అంశాలకు సంబంధించి ముఖ్యంగా ఎపి, ఒడిస్సా రాష్ట్ర అధికారులుతో త్వరలో ఒక సమన్వయ సమావేశం నిర్వహించాలని దీనిపై ఒడిస్సా సిఎస్ తో తాను మాట్లాడతానని చెప్పారు. రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణపై ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రవాణా, ఆర్ అండ్బి, పంచాయితీరాజ్, విద్యా, మున్సిపల్ తదితర శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికలను అత్యంత పారదర్శకంగా సజావుగా సకాలంలో నిర్వహించాల్సిన ప్రక్రియని కావున ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతా యుతంగా పనిచేయాల్సి ఉంటుందని ఆదిశగా సంబంధిత శాఖలన్నీ తగిన సన్నాహక కసరత్తును మొదలు పెట్టాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల సన్నాహక ఏర్పాట్లపై సమీక్షకు కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 9వ తేదీన రాష్ట్రానికి రానుందని తెలిపారు. 10వ తేదీన విజయవాడలో సిఎస్, డిజిపి, సిఒఓ సహా ఎక్సైజ్, వాణిత్య పన్నులు, ఆర్ అండ్బి, అటవీ, విద్యా తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నున్నారని వివరించారు. రాష్ట్రంలో 46వేల 165 పోలింగ్ కేంద్రాలున్నాయని వాటిలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు గురించి తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ దృష్టికి తీసుకువచ్చి వీటిపై జిల్లా ఎన్నికల అధికారులైన జిల్లా కలక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సి ఉందని సిఎస్ కు చెప్పారు. అదే విధంగా వివిధ పోలింగ్ కేంద్రాల్లో విభిన్న ప్రతిభావంతులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై కూడా జిల్లా ఎన్నిక అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయమాల్లో ఎన్నికల విధుల నిర్వహానకు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమించాల్సి ఉందని సిఇఓ జవహర్ రెడ్డి సూచించారు. ఇంకా ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ లాజిస్టిక్ ఏర్పాట్లు, మెన్ అండ్ మెటీరియల్, కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలు అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

రాష్ట్ర ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ యం రవి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 29 ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులున్నాయని వాటిని పటిష్టంగా నిర్వహించడం ద్వారా డబ్బు, మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.

వీటితో పాటు రాష్ట్రంలో 76 పోలీస్, చెక్కు పోస్టులు, 14 అటవీ చెక్కు పోస్టులున్నాయని వీటన్నిటి ద్వారా నిఘాను మరింత ముమ్మరం చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ గిరిజా శంకర్, అదనపు పిసిసిఎఫ్ విజిలెన్స్ గోపీనాథ్,

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డైరెక్టర్ యం రవి ప్రకాశ్, రావాణా శాఖ కమీషనర్ మణీశ్ కుమార్ ఎస్ఎల్బిసి కన్వీనర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆదే విధంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి రాజశేఖర్, రజత్, భార్గవ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, కమీషన్ స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కె భాస్కర్, సిడిఎంఏ కోటేశ్వరరావు తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## విజయవాడలో 19న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ

## అదే రోజు స్మృతివనం ప్రారంభం

### పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి నాగార్జున ఆదేశం



**అమరావతి, జనవరి 4,ప్రభాతవార్తప్రతినిధి:**జుదేశంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అన్ని ప్రాంతాల నుంచి అంబేద్కర్ అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం అందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ నెల 19న జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం 125 అడుగుల విగ్రహాలను ఈనెల 19న ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో నాగార్జన సమీక్షించారు. ఈ కార్యక్రమం కోసమే జనభాగీధారి పేరిట అన్ని ప్రాంతాల నుంచి జనసమీకరణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. దేశంలో మరెక్కడా లేనంత ఎత్తులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటుగా స్మృతివనంలో అంబేద్కర్ జీవిత విశేషాలను తెలిపే విగ్రహాలు, చిత్రాలు, ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. స్వరాజ్ మైదానంలో రెండు దశలుగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనం పనులను తొలి దశలో రూ.268.46 కోట్లతోనూ, మలి దశలో రూ.106.64 కోట్లతోనూ చేపట్టారన్నారు. సుమారుగా రూ.400 కోట్లతో స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. విగ్రహా నిర్మాణం ఇది వరకే పూర్తి కాగా దీనికి సంబంధించిన లైటింగ్, పెయింటింగ్ పనులు కోనసాగుతున్నాయని, మినీ థియేటర్, మ్యూజియం, స్కైలైటింగ్, షౌంటెన్లు, విగ్రహం ముందు, వెనుక భాగాల్లో ఉద్యానవనాలతో సుందరీకరణ, భవనాలు, ప్రహారీ గోడల నిర్మాణం, లిఫ్టులు, వెహికల్ పార్కింగ్, ఫుడ్ కోర్ట్ తదితర ప్రధానమైన పనులన్నీ దాదాపుగా పూరనతయిపోయామని తెలిపారు. సందర్శకులకు అంబేద్కర్ చరిత్ర పూర్తిగా అవగతం కావడంతో పాటుగా ఒక అనిర్వచనీయంవైన అనుభూతిని కలిగించేలా అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందని తెలిపారు. ఈ నెల 19న జరిగే అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి దళితులు, దళిత సంఘాల నేతలతో పాటుగా అంబేద్కర్ భావ జాలాన్ని అభిమానించే వారందరూ హాజరు కావాలని నాగార్జున పిలుపునిచ్చారు. ప్రస్తుతం అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి అంచనాలకు మించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని నాగార్జున అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన రీతిలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి ప్రస్తుతం చేస్తున్న ఏర్పాట్లను గురించి మంత్రికి వివరించారు. ప్రస్తుత నిర్ణీత కర్యాక్రమాల్లో కొన్ని మార్పులను మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సాంఘీక సంక్షేమశాక ప్రిన్సిపల్ సెక్రటరీ జి జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా జేసీ సంపత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్, సాంఘీక సంక్షేమ శాఖ అడిషన్ డైరెక్టర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి పొగాకు రైతులకు కేంద్రం వడ్డీ లేని రుణాలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త** ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో పాటు, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచే ఉద్దేశ్యంతో కేంద్రం కొత్త పథకాలను ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా తుపాను ప్రాభావంతో ఆంధ్రప్రదేశ్‌లో నష్టపోయిన వర్జీనియా పొగాకు రైతులను ఆదుకునేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు ఎపిలోని పొగాకు రైతులకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. మాండోస్ తుపానుతో నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకునేందకు చర్యలు చేపట్టింది. అర్హులైన ప్రతీ పొగాకు రైతుకు 10 వేల రూపాయల మేర వడ్డీ లేని రుణాలను అందించనుంది. ఇందుకు 28.11 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీనికి అర్హులైన రైతులకు వడ్డీ రహిత రుణాన్ని పొగాకు బోర్డుచే నిర్వహించబడుతుందని కేంద్రం తెలిపింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లోని 10 జిల్లాల్లో ప్రధానంగా వాణిజ్య పంటగా రైతులు వర్జీనియా పొగాకును పండిస్తున్నారు. ఇది దాదాపు 1.66 లక్షల ఎకరాల్లో రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారు. తద్వారా ఏటా 121 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి జరుగుతుంది.

## దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం సకలచర్యలు

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో డా.లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బ్రెయిలీ 217వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** దేశంలో దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, దివ్యాంగులకు కేంద్రం ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలిచిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అంధుల అక్షర ప్రధాత డా.లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడులను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మూడు శాతం మంది దివ్యాంగులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రధాని మోడి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. మోడి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వికలాంగుల హక్కుల చట్టం 2016ను తీసుకుని వికలాంగుల రిజర్వేషన్ మూడు నుంచి నాలుగు శాతం పెంచామని తెలిపారు. దివ్యాంగుల వైఫల్యాలను ఏడు నుంచి 21 రకాలకు పెంచిన ఘనత ప్రధానిది అన్నారు. దేశంలో దివ్యాంగులకు కావాల్సిన సహాయపరికరాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యఓఉలు కొల్లి నాగేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, రామచందర్, పులిపాటి శ్రీనివాస్ పాండు, చంద్రప్పలు పాల్గొన్నారు.

## 'రైతుబంధు' సొమ్ములు జమ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హాయంలో నిలిచిపోయిన రైతు బంధు పథకం నిధులను రేవంత్‌రెడ్డి సర్కార్ తిరిగి రైతుల ఖాతాలకు జమ చేయడం ప్రారంభించింది. గురువారం నుండి ఒక ఎకరం నుండి రెండు ఎకరాల భూమి ఉన్న రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం డబ్లులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మిగిలిన రైతులందరికీ ఒకటి లేదా రెండు రోజుల్లోగా వారి బ్యాంకు ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేయనున్నారు. కాగా తెలంగాణలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో రైతు బంధు నిధుల విడుదలకు బ్రేక్ పడింది. మూడు వారాల క్రితమే రైతు బంధు సొమ్ములు విడుదలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న రైతు బంధు పెట్టుబడి సాయాన్ని రైతులకు చెల్లించాలని స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం తొలుత 10 గుంటల భూమి ఉన్న రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేసింది. తదుపరి ఎకరం ఉన్న వాళ్లకు అలా నిధులు జమ చేమ చేస్తూ వచ్చినా ఎన్నికల నేపథ్యంలో అని నిలిచిపోయింది. దీంతో నిలిచిపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేయడం ప్రారంభించింది. మరోపక్క కొత్తగా పట్టాదార్ పాసన పుస్తకాలు వచ్చిన రైతుల నుండి పంట పెట్టుబడి సాయం కోసం మొన్నటి వరకూ దరఖాస్తులను స్వీకరించారు.

అయితే రెండు రోజుల క్రితం సంబంధిత వెబ్ సైట్‌ను అధికారులు ఫ్రీజ్ చేసి దరఖాస్తుల స్వీకరణను నిలిపివేశారు.

అయితే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసాకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దీంతో వెబ్ సైట్‌ను తాత్కాలికంగా నిలిపి వేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ భవన్‌కు రెవెన్యూ శాఖ నోటీసులు

### వారంలోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ భవన్‌కు రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో వాణిజ్య కార్యకలాపాలు (టీవీ చానల్) జరుగుతున్నాయనీ, ఎప్పటి లోగా ఖాళీ చేస్తారో వారం లోపు వివరణ ఇవ్వాలని తెలంగాణ భవన్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డికి నోటీసులు అందజేసింది. పార్టీ వ్యవహారాలకు సంబంధించిన తెలంగాణ భవన్ కార్యాలయంలో 2011 నుంచి టీవీ చానల్ వ్యవహారాలను నిర్వహిస్తున్నారు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమి అనతంరం మరో భవనానికి షిఫ్ట్ చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాజాగా, రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేయడంతో ఆ ప్రక్రియను వేగవంతం చేసినట్లు సమాచారం.

## రూ.1.62 కోట్ల విలువైన 650 కిలోల గంజాయి పట్టివేత

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 4, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న నిషేదిత 650 కేజీల గంజాయిని తరలిస్తున్న లారీని లక్ష్మీదేవిపల్లి పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై తన సిబ్బందితో రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక టాటా లారీ బేరింగ్ నంబర్ ఆర్‌జే 21 జీబీ 5297 నంబర్ గల లారీ గంజాయి తీసుకొని పోతుండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీ స్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. రాజస్తాన్ రాష్ట్రం బికనీర్ జిల్లా నోఖా ప్రాంతానికి చెందిన ఏ1 ముద్దాయి ఓంప్రకాష్, ఆంద్రప్రదేశ్‌కు చెందిన ఏ4, ఏ5 నిందితులు పరారీలో ఉండగా, ఏ2 ముద్దాయిగా రాజస్తాన్ రాష్ట్రం నాగూర్ జిల్లా ఆలాయి గ్రామానికి చెందిన సుందర్‌రామ్ లారీ డ్రైవర్, ఓనర్, అదే ప్రాంతానికి చెందిన సురేష్ క్లీనర్లు పట్టుబడ్డారు. అయితే లారీ డ్రైవర్ సుందర్‌రాం, క్లీనర్ సురేష్‌లు ఇద్దరు కలిసి గత నెల 22వ తేదీన మూంగ్‌దాల్ లారీలో లోడ్ చేసుకొని నాగూర్ నుంచి రాజమండ్రికి బయలుదేరి 28వ తేదీన సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రాజమండ్రిలో మూంగ్‌దాల్ అన్‌లోడ్ చేసి తర్వాత ఓం ప్రకాష్ చెప్పిన విధంగా గంజాయి తీసుకొని వెళ్దామనుకొని డిసెంబర్ 31వ తేదీన రాజమండ్రి నుంచి చింతూరుకు బయల్దేరి రాత్రి 8 గంటల సమయంలో చింతూరుకు దగ్గరగా అటవీ ప్రాంతానికి వచ్చి ఓం ప్రకాష్‌కు ఫోన్ చేయగా గంజాయి రావడం కోసం రెండు రోజులు పడుతుంది, అక్కడే ఉండమని చెప్పారు. తాము రెండు రోజులుగా అక్కడే ఊరి చివరన మా లారీ పెట్టుకొని ఉన్నామని, అటవీ ప్రాంతం లోపలికి తీసుకొని వెళ్లి అక్కడ తమ లారీలోకిసుమారు 650 కేజీలు గంజాయిని రూ.8 లక్షలకు కొనుక్కొని లోడ్ చేసుకొని రాజస్తాన్‌కి 3వ తేదీ రాత్రి 11 గంటలకు బయల్దేరారు.

## ఎస్‌సిఇఆర్‌టి ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ఉండాలి

### టీచర్లు-విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు అవసరం

### సమీక్షలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(ఎస్‌సీఈఆర్‌టీ) ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ఉండాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. ఎస్‌టీఈఆర్‌టీపై ముఖ్యకార్యదర్శి గురువారం సమీక్షను నిర్వహించారు. సమీక్షలో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ, ఓపెన్ స్కూల్స్, పాఠశాల విద్య ఆర్‌జేడీ, గ్రంథాలయ శాఖ, ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు పాల్గొన్నారు. ఎస్‌సీఈఆర్‌టీలో సంస్కరణలు తీసుకురావాలని బుర్రా వెంకటేశం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌సీఈఆర్‌టీలో విద్యా శిక్షణ,

పరిశోధన సంస్థ ప్రమాణాలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచే లా మంచి శిక్షణ, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు ఉండా లన్నారు.

### సెలూన్లు, లాండ్రీలు, దోబీఘాట్లకు ఉచిత విద్యుత్ కొనసాగింపు

### బిసి సంక్షేమ మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన సెలూన్లు, దోబీఘాట్లు, లాండ్రీలకు సంబం ధించి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వీటికి విద్యుత్ సరఫరాను నిలిపివేయవద్దని ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో ఉచిత విద్యుత్ సరఫరా విషయంలో రజకులైన లబ్దిదారులు 76,060 మందికి సంబంధించి 78.55 కోట్ల రూపాయలు, 36,526 మంది నాయి బ్రాహణులకు గానఉ 12.34 కోట్ల రూపాయలు, ఈ నెల 3వ తేదీ నాటికి విద్యుత్ పంపిణీ సంస్థలకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల నఉండి ఈ బకాయిల సొమ్మును విడుదల చేయాల్సి ంది.

## యాసంగిలో వరి వద్దు

### ఆరుతడి పంటలపై దృష్టి పెట్టండి

### పలుచోట్ల రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సరిపడా లేనందున ప్రస్తుత యాసంగి సీజనులో వాటి ఆయకట్లు కింద భూముల్లో వరి పంటను సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వరికి బదులుగా ప్రత్యమ్నాయంగా ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని చెబుతున్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని శ్రీరాంసాగర్, కాళేశ్వరం ప్రాజెక్టుల నుండి పుష్కలంగా నీరందడంతో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని దాదాపు 9 లక్షల ఎకరాలకు నీటి సరఫరా గతంలో జరిగింది. అయితే ప్రస్తుతం మారిన పరిస్థితుల్లో నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు రైతుల్లో వరి సాగుపై అవగాహనకు శ్రీకారం చుట్టారు.

# పాకశాస్త్ర ప్రావీణ్యానికి గుర్తింపుగా..



కొంతమంది మహిళలు ఇంటి కోసం కెరీర్‌ను త్యాగం చేస్తుంటారు. మరికొందరు వృత్తి ఉద్యోగాల్లో పడిపోయి ఇంటికి తగిన సమయం కేటాయించలేకపోతారు. అయితే ఈ రెండింట్లో దేన్నీ త్యాగం చేయడానికి ఇష్టపడని వారూ కొందరుంటారు. కెరీర్ దారి కెరీర్‌దే.. ఇల్లు-పిల్లల బాధ్యతా ముఖ్యమే అంటారు. కశ్మీర్ లోయకు చెందిన డాక్టర్ రుక్సార్ సాఖిబ్ ఖాద్రి కూడా ఇదే మాట చెబుతున్నారు. ఆసక్తితో, పిల్లలకూ తగిన సమయం కేటయించవచ్చన్న ఉద్దేశంతో ఉద్యోగానికి బదులు వ్యాపారానికి ప్రాధాన్యమిచ్చారామె. ఓ ఫుడ్ వెంచర్ ప్రారంభించి కశ్మీర్ రుచుల్ని సరికొత్తగా ఆహార ప్రియులకు చేరువ చేస్తూ అనతికాలంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న రుక్సార్. ఇప్పుడు 'మాస్టర్ చెఫ్ ఇండియా' రియాల్టీ షోలోనూ దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన తొలి కశ్మీరీ మహిళగా ఘనత సాధించిన ఆమె.. అమ్మగా, వ్యాపారవేతగా బిజీగా ఉన్న రుక్సార్ ప్రయాణం మాస్టర్ చెఫ్ దాకా ఎలా సాగిందో తెలుసుకుందాం రండి..

కశ్మీర్ పుల్వామాలోని పామ్‌పోర్ అనే ప్రాంతంలో పుట్టి పెరిగింది రుక్సార్. ఆహారంపై మక్కువతో తనను తాను ఫుడ్ లవర్‌గా పరిచయం చేసుకునే ఆమె.. ఇంట్లో ఖాళీ సమయాల్లో విభిన్న రకాల వంటకాలు తయారుచేసేది. అంతేకాదు. వివిధ రకాల వంటకాలు, వాటి తయారీ, ప్రిజర్వేటివ్స్ ఉపయోగించకుండా సహజసిద్ధంగానే వాటిని నిల్వ చేసే పద్ధతులు. తదితర విషయాల గురించి ఎక్కువగా తెలుసుకోవడానికి ఆసక్తి చూపేది. ఇలా ఆహారంపై ఆమెకున్న అమితాసక్తితోనే ఫుడ్ టెక్నాలజీలో పిహెచ్‌డి పూర్తి చేసింది రుక్సార్.

**రుచికే కాదు.. శుచికీ ప్రాధాన్యం....** శీతలీకరించిన ఆహార పదార్థాల్ని అందించే వేదిక ఇది. ఈ క్రమంలో మాంసాహారంతో చేసిన స్నాక్స్, బేకింగ్ పదార్థాలు.. ఇలా ప్రతిదీ విభిన్న రుచుల్లో ఆరోగ్యకరంగా మార్కెట్లోకి తీసుకొస్తున్నారు రుక్సార్. ఉద్యోగం చేస్తే నేనొక్కదాన్నే లాభపడతాను. అదే వ్యాపారం ప్రారంభిస్తే మరికొందరికి ఉపాధి కల్పించచ్చు. పైగా ఎదిగే పిల్లలకు తల్లి అవసరం చాలానే ఉంటుంది. కాబట్టి ఇటు బిజినెస్ పనులు చేసుకుంటూనే.. అటు పిల్లల్నీ చూసుకోవచ్చనిపించింది. అందుకే ప్రభుత్వోద్యోగం చేసే అవకాశం వచ్చినా దాన్ని వదులుకున్నా. ఇక మార్కెట్లో ఫ్రోజెన్ ఫుడ్స్ చాలానే ఉన్నాయి. అయితే వాటిలోనూ కృత్రిమ ప్రిజర్వేటివ్స్ కలిపినవి, కల్తీ ఉన్నవే ఎక్కువగా దొరుకుతున్నాయి. అందుకే వీటికి భిన్నంగా పూర్తి ఆరోగ్యకరంగా, సహజసిద్ధమైన ప్రిజర్వేటివ్స్ కలిపి తయారుచేసిన ఫ్రోజెన్ ఫుడ్స్‌నే మార్కెట్లోకి తీసుకొస్తున్నా. కశ్మీర్‌లో ప్రాచుర్యం పొందిన రుచులకు ప్రాధాన్యమిస్తున్నా. ప్రస్తుతం మా వద్ద.. చికెన్ కీమా సమోసా, కలరీ ఛీజ్ సమోసా, చికెన్ పాప్‌కార్న్, చికెన్ స్ట్రిప్స్, చికెన్ స్ప్రింగ్ రోల్స్.. ఇలా వెరైటీ మాంసాహార స్నాక్స్, శాకాహార స్నాక్స్, ఇతర బేకింగ్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయి. ఆయా పదార్థాల్ని బట్టి ఎన్ని రోజుల వరకు వాటిని ఉపయోగించచ్చో లేబుల్‌పై తినడానికి సిద్ధంగా ఉఆంక్షన్న ఇలాంటి పదార్థాలు స్కూలుకెళ్లే పిల్లలకు, ఉద్యోగాలు చేసే మహిళలకు.. ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. అందుకే మా ఉత్పత్తుల్ని చాలామంది మహిళలు/అమ్మలు ఆదరిస్తున్నారు. అంటున్నారీ ఫుడ్ లవర్.

**'మాస్టర్ చెఫ్' టైటిల్ వేటలో..** ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా తన ఉత్పత్తుల్ని విక్రయిస్తోన్న రుక్సార్. త్వరలోనే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికం పైకీ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు. అయితే తన పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని మరింతమందికి చేరువ చేసే అరుదైన అవకాశాన్ని 'మాస్టర్ చెఫ్ ఇండియా' రియాల్టీ షో ఆమెకు అందించింది. ప్రముఖ రియాల్టీ షోకు ఎంపికైన తొలి కశ్మీరీ మహిళగా గుర్తింపు పొందిన ఆమె.. తాజాగా టాప్-12లో



చోటు దక్కించుకుంది.

ఆంక్షలు కట్టుబాట్ల కారణంగా మా ప్రాంతంలో చాలామంది అమ్మాయిలు ఆసక్తి ఉన్నా ఇలాంటి కార్యక్రమాల్లో పోటీల్లో పాల్గొనలేకపోతున్నారు. ఈ మూసధోరణుల్ని బద్దలు కొడుతూ ధైర్యంగా అడుగు ముందుకు వేయాలి. అప్పుడే మన శక్తి సామర్థ్యాలేంటో బయటపడతాయి. ఇలాంటి ఔత్సాహిక యువతీ యువకుల్ని ప్రోత్సహించడానికే భవిష్యత్తులో ఓ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాలనుకుంటున్నా. పాకశాస్త్రంతో ముందుకెళ్లగలుగుతారు. అంటూ తనలోని సామాజిక స్పృహ చాటుకుంది రుక్సార్. ఇలా తన పాకశాస్త్ర ప్రావీణ్యానికి గుర్తింపుగా పలు అవార్డులు-రివార్డులూ ఆమె సొంతమయ్యాయి. ❑



# 20వ పాశురం

**'ముప్పత్తుమూవర్ అమరర్కుమున్ శెన్టు,**
**కప్పమ్ తవిర్కుమ్ కలియే ! తుయిలెళాయ్,**
**శెప్పముడైయాయ్! తిఱలుడై యాయ్! శెత్తార్కు**
**వెప్పం కొడుక్కుమ్ విమలా! తుయిలెళాయ్**
**శెప్పన్న మెన్ములైచ్చెవ్వాయ్ చ్చిఱు మరుఙ్గుల్**
**నప్పిన్నైనఙ్గాయ్! తిరువే! తుయిలెళాయ్**
**ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై**
**ఇప్పోతే యెమ్మై నీరాట్టేలో రెమ్బావాయ్**

## తిరుప్పావై



**భావం:** ముప్పది మూడుకోట్ల దేవతలకు ఆపద వచ్చునేమోయని, వారి భయమును పోగొట్టు టకై శత్రువులను భయపెట్టువాడు, మనోవ క్కాయ కర్మలచేత ఆశ్రితశత్రువులకు భయ జ్వరము కలిగించువాడు. బలము గలవాడు అయిన ఓ కృష్ణా మేల్కొనుము' 'బంగారు చెండులవంటి మరియు సుకుమారమైన స్థనసౌందర్యముకల ఎర్రని పెదవులుకల సన్నని నడుము కల లక్ష్మీసంపన్నురాలా! నీలా! నిద్ర మేల్కొని నడిచిరావమ్మా! విసనకర్ర మరియు అద్దము ఇవ్వవ్మా! నీ వల్లభుని మాతో స్నామాడుటకు ఒప్పించవమ్మా!' అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు.

**ఫలం :** అన్యోన్నదాంపత్యం. ❑

# వెచ్చదనాన్నిచ్చే గింజలు !



**చలి వల్ల మనకు చాలా బద్ధకంగా ఉంటుంది. ఏమీ తినాలనిపించదు. వెచ్చగా దుప్పటి కప్పుకొని అలా ఉండిపోతే చాలనిపిస్తుంది కదూ! ఇలాగైతే రోజూ గడవదు. అనారోగ్యాలూ పలకరిస్తాయి. ఈ గింజలు తినండి. వెచ్చ దనంతోపాటు ఒంటికి చురుకుదనాన్నీ ఇస్తాయి.**

**వాల్‌నట్స్ :** యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఒంట్లో చురుకుదనాన్ని పెంచడమే కాదు. చర్మానికి తగిన తేమ, మెరుపునీ ఇస్తాయి. మెదడు పని తీరునీ మెరుగు పరుస్తాయి.

**వేరు శనగ..** ప్రొటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు పుష్కలంగా ఉండి తక్షణ, దీర్ఘకాలిక శక్తినిచ్చి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయి. వీటిని రోజుకి ఒక గుప్పెడు, లేదా బెల్లంతో కలిపి తీసుకున్నా ఐరన్ లోపాన్ని నివారించవచ్చు. అమ్మాయిలకి ఈ కాలం నెలసరి సమయంలో అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. వీటిని దూరం చేయాలన్నా పల్లీలు మంచి పరిష్కారం.

**జీడిపప్పు..** గ్రేవీలు, స్వీట్లకు రుచి రావాలంటే ఇవి తప్పనిసరి కదూ! అధిక కొవ్వు అని చాలామంది పక్కన పడేస్తారు. కానీ వీటిల్లోని ఫ్యాటీ యాసిడ్లు చెడు కొవ్వులను తగ్గిస్తాయి.

**బాదం, గుమ్మడి ..** బాదంలో మెగ్నీషియం, విటమిన్ ఇ.. గుమ్మడిలో క్యాల్షియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధకతనుపెంచుతాయి. రక్తప్రసరణ బాగా జరిగేలా చేసి శరీరానికి వెచ్చదనాన్నిస్తాయి. ❑

# స్వెట్టర్ల జాగ్రత్తలు



**చలికాలంలో మొదలైంది రాత్రి చల్లగా ఉంటుంది. చలికాలం కాకపోయినా వాతావరణం చలిగా అనిపిస్తే పిల్లలకు స్వెట్టర్లను వేస్తాం. జ్వరం, జలుబు వంటి అంటురోగాలకు దూరంగా ఉండేందుకు ముందుజాగ్రత్తల్ని పాటిస్తాం. ఇలా స్వెట్టర్లను వాడుతున్నప్పుడు ఒకటి ఉతికినపుడు మరొకటి వేయవచ్చు. మామూలు బట్టలు ఉతికినట్లు స్వెట్టర్లను ఉతికితే పనికిరాకుండా పోయే అవకాశం ఉంది. వాటినెలా ఉతకాలో, మరో సంవత్సరానికి ఎలా భద్రపరచుకోవాలో తెలుసుకుందాం.**

◆ డిటర్జెంట్లు అసలు వాడకూడదు. గోరువెచ్చని నీటిలో కొంచెం సేపు ఉంచి మామూలు సోపుతో సున్నితంగా పైన ఉండే ఊలుకు ఏమాత్రం దెబ్బ తగలకుండా బ్రష్ చేయాలి.

◆ బాగా వేడినీటిని వాడకూడదు. సోపు పూర్తిగా పోయేవరకు నీటిలో జాడించాలే గానీ పిండకూడదు.



◆ ఉతికిన తర్వాత హేంగర్‌కు తగిలించి ఆర వేయాలి. అంతేగాని క్లిప్పులకు పెట్టి వేలాడ దీయ కూడదు.

◆ ఎక్కువ సమయం ఎండలో ఆరవేయ కూడదు. రంగుపోయే అవకాశం ఉంది.

◆ ఇస్త్రీ చేసేట ప్పుడు స్వెట్టర్‌పైన కాగితంగాని లేదా (వేరుచేసిన) వస్త్రంగాని ఇస్త్రీ చేసుకోవాలి.

స్వెట్టర్లను రగ్గులను లాండ్రీకి వేయడం కంటే సొంతంగా ఇంట్లో ఉతుక్కోవడం స్వెటర్ల మన్నిక విషయంలో ఎంతైనా అవసరం. ❑

# టొమాటో ఉప్మా

**కావల్సినవి :** బొంబాయి రవ్వ - ఒక కప్పు, టొమాటో ముక్కలు - పావు కప్పు, క్యారట్ తరుగు-పావు కప్పు, ఉల్లిపా తరుగు-అరకప్పు, బఠాణీ-అరకప్పు (నానబెట్టుకోవాలి), పచ్చిమిర్చి-1, అల్లం తరుగు-కొద్దిగా, కరివేపాకు-ఒకరెబ్బ, కొత్తిమీర తరుగు -కొద్దిగా, జీడి పప్పు-గుప్పెడు (నేతిలో వేయించాలి), ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర-1 టీ స్పూన్ చొప్పున, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి -సరిపడా, నీళ్లు-3 కప్పులు.



**తయారీ విధానమిలా:** ముందుగా చిన్న సెగ మీద.. రవ్వను నేతిలో దోరగా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. అనంతరం అదే కళాయిలో టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని.. తాలింపు సామాన్లు వేసుకుని ఆ వెనుకే ఉల్లిపాయ ముక్కలూ వేసి వేయించుకోవాలి. అనంతరం టొమాటో ముక్కలు, కార్యట్ తరుగు, ఆ తర్వాత బఠాణీలు వేసి మగ్గనివ్వాలి. కరివేపాకు వేసుకుని వేగిన తర్వాత పసుపు వేసుకుని మరోసారి గరిటెతో తిప్పాలి. క్యారట్ ముక్క 80 శాతం ఉడికిన తర్వాత నీళ్లు పోసుకుని.. ఎసరు మరగనివ్వాలి. అనంతరం రవ్వ వేసుకుంటూ ఉండలు కాకుండా గరిటెతో తిప్పుతూ ఉండాలి. దగ్గరపడే సమయంలో కొత్తిమీర తురుము, జీడిపప్పు, మిగిలిన నెయ్యి వేసుకుని బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ❑

# మనసు విప్పి మాట్లాడండి..

**మనసు విప్పి మాట్లాడండి.. ఈ తరానికి ఓపిక తక్కువ. చాలామంది పెద్దవాళ్లు అనే మాటే ఇది. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఆలుమగలిద్దరూ పనిచేయక తప్పని పరిస్థితి.** ఆ ఒత్తిళ్లు, అసమానాలు ఇంటిదదాకా రావడం ఒకెత్తయితే. ఇద్దరి మధ్యా అన్యోన్యత తగ్గడం తో కారణం. కొనసాగిస్తే.. పిల్లలపైనా ప్రభావం పడదూ? అలా జరగొద్దంటే..

❖. ఎడతెరిపిలేని పనులతో ఒత్తిడి, ఆందోళన వేధిస్తున్నప్పుడు ఆత్మీయుల పలకరింపు చాలా బాగుంటుంది కదూ! పెదాలపై చిరునవ్వు పూయించడమే కాదు. మనసు భారాన్నీ తగ్గించేస్తుంది. ఆఫీసులో ఏమాత్రం విరామ దొరికినా భాగస్వామికి ఓ మెసేజ్ పెట్టండి. తిన్నావా అన్న ప్రశ్న. పోనీ ఒక స్మైలీ చిన్నదేకానీ. మనసుల్ని దగ్గర చేస్తుంది. ఎంతసేపూ నేనే పెట్టాలా అన్న పోటీ వద్దు. మీవంతుగా పెడుతూ వెళ్లండి. అటు నుంచీ పలకరింపు ప్రారంభమవుతుంది.

❖ శ్రీవారూ.. మీకు ఒక్క బాధ్యతే! దానికే తలనొప్పి వస్తోంటే.. ఇల్లు, పిల్లలు.. ఆఫీసు పనులనూ చూసుకుంటున్న ఇల్లాలి సంగతేంటి? చిన్న చిన్న పనులు అందుకోండి. తను ధరించిన దుస్తులు, వంట.. ఇలా ఏది బాగున్నా.. చిన్న మెచ్చుకోలు ఇవ్వండి. ఆ గుర్తింపు చాలరూ.. ఆమెకు మీపై ప్రేమ పొంగడానికి?

❖ ఇద్దరూ ఉద్యోగస్తులైతే వచ్చామా.. వేళకింత తిన్నామా అన్నదాంతోనే సరిపోతుంది. ఇక కబుర్లు చెప్పుకోవడానికి సమయమేది? ఇది కూడా దూరానికి కారణమే. రోజూ కలిసి భోజనం చేయడం.. వారంలో ఒకరోజు భాగస్వామికే అని పెట్టుకోవడం చేయండి. మరీఅత్యవసరం అయితే తప్ప నియమాలను విస్మరించొద్దు. అప్పుడు అన్యోన్యత పెరుగుతుంది.

❖ నేనే కష్టపడుతున్నా అనుకోవడంలో తప్పు లేదు. కానీ ఎదుటివారి జీతం తక్కువనో సామర్థ్యాన్ని తక్కువ అంచనా వేయడమో చేస్తేనే ఇద్దరి మధ్యా దూరం తెలియకుండానే



పెరుగుతుంది. ఆందోళనతో ఉన్నప్పుడు సాయం చేయండి. నేనున్నా అంటూ భరోసా ఇవ్వండి. కోపంలో ఏమైనా అన్నా మీరూ తిరిగి అనాలనుకోవద్దు. ఆ క్షణం మౌనంగా ఉన్నా చాలు. తర్వాత వాళ్లే కారణం చెబుతారు. లేదంటే మీరే తెలుసుకొని తోచిన సలహాను ఇవ్వండి. ఇది వారికి మనో ధైర్యాన్నిస్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తనకంటూ ఒకరున్నారన్న ఆలోచన కొత్త శక్తినిస్తుంది. ఏ నిర్ణయమైనా ఉమ్మడిగా తీసుకుంటూ ఒకరికొకరు అండగా నిలుస్తూ సాగండి చిన్న చిన్న అలకలే కానీ.. విభేదాలకు తావుండదు. ఇక అసహానాలు, కొట్లాటలకు ఆస్కారమేది? ❑

# మెడను మెరిపిద్దాం !

**వాతావరణ కాలుష్యం,** సరైన శ్రద్ధ చూపించకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యాలతో మెడ చుట్టూ నల్లగా మారుతుంది. దీనికి ఈ ఇంటి చిట్కాలు కొంతవరకూ పరిష్కారం చూపిస్తాయి.



మెడ చుట్టూ ఉండే చర్మాన్ని మెరిపించేందుకు బేకింగ్ సోడా వాడొచ్చు. ఇది స్కిన్ క్లెన్సర్‌గా పని చేస్తుంది. ఇందుకోసం మూడు చెంచాల బేకింగ్ సోడాలో కొన్ని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని మెడకు రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడిగేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తే క్రమంగా సమస్య అదుపులోకి వస్తుంది.

◆ చర్మంలో పిహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నా ఇలా నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు రెండు చెంచాల ఆపిల్ సిడార్ వెనిగర్‌కు కొన్ని నీళ్లు కలిపి మెడ చుట్టూ రాసుకోవాలి. ఆపై అరగంట ఆరనిచ్చి చల్లటి నీళ్లతో కడిగేయాలి. ఇది చర్మంపైనున్న మృతకణాలను, నలుపు ఛాయానూ దూరం చేసి సహజ కాంతిని తెచ్చిపెడుతుంది.

◆ పావుకప్పు బంగాళదుంప రసాన్ని సమస్య ఉన్న చోట రాసి ఆరనివ్వాలి. ఓ ఇరవై నిమిషాలు ఆగి గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఈ దుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అక్కడి నలుపు క్రమంగా పోతుంది. ❑

# ముత్యాల ముగ్గు



16 చుక్కలు
2 వరుసలు
ఇటు అటే వదిలి
2 వరకు



- సింధూషా
కె.ఆర్.ఆర్.హిల్స్
హైద్రాబాద్

11-6
మధ్య చుక్క





జాస్తి. భాగ్యలక్ష్మి
జయపురం
కృష్ణా జిల్లా

## ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

### అప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్



విజయనగరం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

దివ్యాంగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధి కె.దయానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం లోయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా దివ్యాంగులు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దివ్యాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కానూరు శంకరరావు అధ్యక్షతన ఈ దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ దర్నాకు అప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్ మద్దతు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగుల చట్టం 2016ను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, బ్లాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, అర్హులైన దివ్యాంగులకు తొలగించిన పింఛన్లను పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పింఛన్ల పెంపు తదితర డిమాండ్లతో పోరాటం చేస్తున్నారని ప్రభుత్వం వీటిని పరిశీలించి పరిష్కార దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట కన్వీనర్ పూసపాటి ప్రతాప్‌వర్మ, సహయ కార్యదర్శి బూరాడ శ్రీనివాసరావు, సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎన్.జేసుదాసు, జాయింట్ సెక్రటరీలు జి.రాజ్వేరరావు, దువ్వ చిన్న, నెల్లిమర్ల మండలాధ్యక్షుడు రామారావు, సెక్రటరీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి ముస్లింలకు ఎంతో మేలు చేశారు

### ముస్లిం మైనారిటీ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.డి నసీద్

విజయనగరం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త



గత ప్రభుత్వాలు కంటే నేటి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో మేలు చేశారని ముస్లిం మైనాటిరీ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.డి నసీద్ అన్నారు. గురువారం జిల్లాలో ఉన్న ముస్లిం సోదరులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముస్లింలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విశ్లేషించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ముస్లింలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఇంకా మైనారిటీ క్షేత్రస్థాయిలో చాలా సమస్యలతో సతమతమవుతున్నారని వాటిన్నింటినీ రాష్ట్ర డైరెక్టర్‌గా తాము తెలుసుకుని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి నివేదిస్తానన్నారు. రానున్న రోజుల్లో జగన్మోహన్‌రెడ్డికి ముస్లిం మైనారిటీ సోదరులంతా సహకరించి ఆయనకు తమవంతు సహాయం చేయాలని ముస్లిం సోదరులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఅప్షన్ సభ్యులు నూరు బాష, డైరెక్టర్ మదీన, పార్టీ సీనియర్ నాయకులు వాజిద్, బాష తదితరులు పాల్గొన్నారు.

## కూరలమ్మిన చిన్నశ్రీను వాళ్ళ అమ్మ



విజయనగరం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

మానవసేవే మాదవసేవ అన్న లక్ష్యంతో చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర పని చేస్తున్నారు. అందులో భాగంగా విజయనగరం స్థానిక కోట వద్ద గల బంకుల దిబ్బ మార్కెట్ వద్ద గురువారం నాడు కూరల వ్యాపారస్తుల అమ్మేతీరును పరిశీలించి వారితో మమేకమై కూరగాయలను అమ్మారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరి జీవన స్థితిగతులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రోజువారీ కూరగాయలు అమ్మితే ఎంత సొమ్ము వస్తుందని వారిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ వ్యాపారస్తులతో మమేకమై కూర్చొని వారితో కలిసి అలా ఫ్రహారం అరగించారు. స్థానికుల వ్యాపారస్తులతో ఒక్కసారిగా చిన్నశ్రీను అమ్మాయి వచ్చిందని ఆనందంతో సిరిమ్మకు ప్రేమ అనురాగాలు కురిపించారు. మా మార్కెట్‌కి సిరమ్మ రావడం ఒక పండుగ వాతావరణం నెలకొందని వారంతా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారందరికీ చీర, పసుపు కుంకుమలు అందజేశారు. స్థానికులందరూ సిరమ్మ మీరు చేస్తున్న సేవలు మేమంతా చూస్తున్నామని ఇంకా ఎన్నో సేవాకార్యక్రమాలు చేయాలని ఆమెకు దీవెనలు అందజేశారు.

## జాతీయ సైక్లిన్ పోటీలకు గణేష్ ఎంపిక

విజయనగరం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త



28వ సీనియర్, జూనియర్, సబ్‌జూనియర్ జాతీయ సైక్లింగ్ పోటీలకు విజయనగరం జిల్లా గంట్యాడ మండలం ఆర్.వసంత గ్రామానికి చెందిన దమరసింగ్ గణేష్ ఎంపిక కావడం పట్ల ఒలిపింక్ అసోసియేషన్ అద్యక్షుడు గురాన అయ్యలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం తనను కలిసిన దమరసింగ్ గణేష్‌కు తమవంతు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం విజయపూర్‌లో ఈ పోటీలు జరగనున్నాయని అందుకు ఆంధ్రప్రదేశ్ స్లైకింగ్ టీమ్ తరపున గణేష్ పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. గణేష్ ఈ పోటీలలో తప్పనిసరిగా పతకాన్ని సాధిం చాలని ఆశీర్వదించారు. విజయనగరం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, సి.హెచ్.వేణుగోపాలరావు, ఎం.ఎస్.ఎన్.రాజు, సపక్‌తక్రా కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి రాష్ట్ర నాయకులు అకాల మరణం అత్యంత బాధకరం



### జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి

విజయనగరం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

ఆర్.ఎం.పి రాష్ట్ర నాయకులు గౌరినాయుడు మృతి తీవ్ర లోటని ఆర్‌ఎంపి డాక్టర్ల జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి అన్నారు. ఆయన ప్రతినిత్యం ప్రజలకు సేవ చేసే మనిషి అని తెలిపారు. డెంకాడ మండలం రాజాపులోవ జంక్షన్‌లో 20 సంవత్సరాలుగా ఆర్‌ఎంపి డాక్టర్‌గా ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. అంతేకాక సామాజిక కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రస్థాయిలో ఫెడరేషన్ నాయకునిగా సేవలు అందించడం ప్రభుత్వం అబ్దుల్ కాలం అవార్డును కూడా ప్రకటించిందన్నారు. రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడం ప్రైవేటు ఆసుపత్రిలో చేరి గురువారం మృతి చెందడం అత్యంత బాధకరమన్నారు. వారి మృతి పట్ల ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యులు సంఘం అధ్యక్షులు జంగం జోషి, జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## పాంచాలి గ్రామంలో జోరుగా పారిశుద్ధ్య పనులు



పాచిపెంట, జనవరి 4 ప్రభాతవార్త

పాంచాలి గ్రామంలో గత రెండు రోజుల నుంచి పారిశుద్ధ్య పనులు సర్పంచ్ ఆధ్వర్యంలో జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామంలో ప్రతి వీధిలో రోడ్డుకి ఇరువైపులు ఉన్న కాలువలు నుంచి చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తొలగిస్తున్నారు. సర్పంచ్ జి.యుగం ధర్ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటి ముందు కాలువలో చెత్త వేయకుండా తమకు ఇచ్చిన చెత్తబుట్ట వద్ద ఇంట్లో వృదాగా ఉన్న చెత్తను పారవేయాలని ఆయన గ్రామస్తులను సూచించారు. ప్రతి ఒక్కరూ ఎవరి ఇంటి ముందు వారు పరిశుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాని సర్పంచ్ యుగంధర్ ప్రజలకు కోరారు.

## బొబ్బిలి మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకి మద్దతు

బొబ్బిలి, జనవరి 4 ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా బొబ్బిలి మున్సిపాలిటీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారు. వారికి మద్దతుగా గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్ర మాల నిర్వహణ కార్యదర్శి పాలూరు బాబు మద్దతు పలి కారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి ఏవైతే హామీలిచ్చారో ఆ హామీలని నిలబెట్టుకోవాలన్నారు. కరోనా కాలంలో సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు వాళ్ల అడిగిన డిమాండ్లు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. మండలాధ్యక్షుడు సంచాన గంగాధర్, పల్లెం రాజు, రేవళ్ల కిరణ్‌కుమార్, ఎందవ సత్యనారాయణ, ఆబోతుల రాజు, సాయిరాం, వీర మహిళలు పాల్గొన్నారు.

## వైఎస్సాఆర్ పింఛన్ కానుక ప్రారంభం



బలిజిపేట, జనవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గురువారం జరిగిన వైఎస్సార్ పింఛన్ కానుక ప్రారభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజానీకం ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిన విధంగా మన రాష్ట్రంలో పింఛణ్ పెంపు చేపట్టి అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వమేనన్నారు. జడ్పీటీసీ రవి, ఎంపిపి గుడివాడ నాగమని, వైస్ ఎంపిపిలుఏ వి.సాయిరాం, సర్పంచ్‌లు ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## అర్హత ఉంటే చాలు వైఎస్సార్ పథకాలు మీ ఇంటికే వస్తాయి

కురుపాం, జనవరి 4 ప్రభాతవార్త



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వైఎస్సార్ ప్రభుత్వంలో అందిస్తున్న పథకాలు నేరుగా ఇంటికే చేరుతాయని ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పన్షన్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నేరుగా వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటికి తెచ్చే పథకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థ ప్రవేశ పెట్టారని ఆమె అన్నారు. వైఎస్సార్ ప్రభుత్వంలో రాజకీయాలకు తావు లేకుండా మతాలకు తావు లేకుండా ఏ పారీ వ్యక్తికైనా అర్హత కలిగి ఉంటే పెన్షన్ వారి ఇంటి వద్దకే వస్తున్నాయని ఆమె అన్నారు. గత ప్రభుత్వం ఏం చేసిందో ఆలోచించి కల్లబొల్లి మాటలు చెప్పి వారికి బుద్ధి చెప్పాల్సిన సమయం అసన్నమైందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, డిఆర్‌డిఏ పి.డి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సిపి అదికారి ప్రతినిధి సెట్ నాగేశ్వరరావు, జిల్లా కోప్షన్ సభ్యులు, షేక్ నిషార్, మండల ఎంపిటిసిలు, మండల కో అప్షన్ సభ్యులు జిలాని, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు, మాజీ ఎంపిపి ఇందిరా కుమారి, కురుపాం సర్పంచ్ గార సుజాత వైస్ సర్పంచ్ షేక్ అదిత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం వితరణ



శృంగవరపుకోట, జనవరి 4 ప్రభాతవార్త

ఎస్.కోటలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 70 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఎస్.కోట చెందిన స్నేహ స్వచ్ఛంద సంస్థ 48 వేల రూపాయలు విలువ చేసే యూనిఫాంలను గురువారం పంపిణీ చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఎ.ఎస్.వెంకట్రావు, కార్య దర్శి మంత సుబ్బారావు, ఉపాధ్యక్షులు బుగత వెంకటేశ్వరరావుల సమక్షంలో కార్మికులకు యూనిఫాంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎన్.మూర్తి, వి.శ్రీరామమూర్తి, వి.ప్రసాద్, డాక్టర్ వేణు, ఎం.రామకృష్ణ, కె.శ్రీను, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, ఎంబిఎస్ ప్రసాద్, ప్రవీణ్, వి.రాము, పి.దేముడులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జనసేన జనంలోకి : లోకం మాధవి

భోగాపురం (పూసపాటిరేగ), జనవరి 4 ప్రభాతవార్త



మండలంలోని నడిపిల్లి గ్రామంలో లోకం మాధవి ఇంటింటి జనసేన జనంలోకి తీసుకెళ్ళారు. గురువారం జనసేన పార్టీ సిద్దాంతాలను, జనసేన పార్టీ మేనిఫెస్టోను జనాలకు వివరించడం జరిగిందని లోకం మాధవి అన్నారు. ఆయా గ్రామాలలో డిగ్రీ చదువుతున్న నిరుద్యోగులు ఉన్నారు. రోడ్లు, కాలువలు వీధి దీపాలు సరిగా లేవని, పథకాలు అమలు తీరులో అధికార వైసిపి ప్రభుత్వం పక్షపాతి తీరు వ్యవహరిస్తుందని ప్రజలు ఆమె వద్ద వాపోయారు. వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత అధికార వైసిపి ప్రభుత్వానికి పొరపాటున కూడా ఓటు వేయమని ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పని తీరు అసలేమీ బాగాలేదని అర్హులైన లబ్దిదారులకు పథకాలు చేరటం లేదన్నారు. ప్రతీ ఒక్క కుటుంబానిన నా కుటుంబ సభ్యులుగా బావిస్తూ నిష్పక్షపాతంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

## సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త : సోరు సాంబయ్య



సాలూరు, జనవరి 4 ప్రభాతవార్త

భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి సావిత్రిబాయిపూలే 193వ జయంతి సభ అంబేడ్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభలో ముందుగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సామాజిక సంఘం సంస్కర్త అని మహిళలకు విద్య, సమానత్వం, ఆత్మ గౌరవాన్ని అందించినందుకు ఎంతో పోరాటం చేశారన్నారు. ఆమె సతీ సహగమనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని వితంతు, కులాంతర వివాహాలను ప్రోత్సహించారన్నారు. అలాగే భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆమె స్పూర్తితో స్త్రీ విముక్తి కోసం రాజ్యాంగంలో ఏర్పాటుకు 1951లో హిందూ బిల్లును ప్రవేశ పెట్టారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్ల అధ్యక్షుడు ఎండ గోపాలరావు, నాయకులు చల్లపల్లి అప్పారావు, సత్తి వెంకటరావు, ఇంకా మహిళలు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో అభివృద్ధి పథంలో దేశం

గరివిడి, జనవరి 4 ప్రభాతవార్త



మోడీ సర్కార్ పాలనలో దేశం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని చీపురుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పాలవలస, గొట్నంది గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రదాన మంత్రి భారత్ వికసిత సంకల్పయాత్ర కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సమిష్టి కృషి జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఉచిత బియ్యం, ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ అయుష్మాన్ బారత్ హెల్త్ కార్డు, తదితర 11 పథకాలను సంబందించిన వివరాలు ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు సారధి మోడీ అని ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో పలువురు బాజాపా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శతశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఉప విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ

రామభద్రపురం, జనవరి 4 ప్రభాతవార్త



మండలంలో ఆరికతోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బొబ్బిలి ఉప విద్యాధికారి పి.బ్రహ్మాజీరావు పర్యవేక్షణలో ప్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాలలో నుంచి వచ్చిన సబ్జెక్టు నిపుణులు పాఠశాల ఉపాధ్యాయులు మాదిరి పాఠ్యబోధనను పరిశీలన, రికార్డులు, రిజిస్టర్స్ తనిఖీ మధ్యాహ్నం భోజనం పాఠశాల, పరిసరాలు విద్యార్థులు విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలన చేశారు. తరువాత ఉప విద్యాశ్రాఖ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించి మాదిరి పాఠ్య బోదనపై తమ విలువైన సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం వ్యాయామ విద్య,యోగ అంశాలను కూడా గ్రౌండ్లో పరిశీలించడం జరిగింది. అన్ని విషయాలలో సంతృప్తి వ్యక్తం చేస్తూ వెనుకబడిన విద్యార్థులకి ప్రత్యకత నిర్వహించాలని రాబోయే పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించానలి ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు తిరుమల ప్రసాద్, పెంటయ్య ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## జగనన్న మీకు శతకోటి దండాలు : అంగన్వాడీలు



సాలూరు, జనవరి 4 ప్రభాతవార్త

సాలూరు అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరుకొనగా అంగన్వాడీ జీతాలు పెంచాలని ఒంటి కాళ్లతో నిలబడి జగనన్న మీకు శతకోటి దండాలు అని చెబుతూ వినూత్న నిరసన తెలిపారు. గురువారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీ జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పట్టించుకకుండా వారి ఆవేదన అర్థం చేసుకోకుండా నోటీసులు జారీ చేయడం అన్యాయమన్నారు. ఈ నెల 5న కేంద్రాలను తెరవక పోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం దారుణమన్నారు. ఇలాంటి బెదిరింపులకు అంగన్వాడీలు భయపడేది లేదని సమస్యలు పరిష్కరించుకుంటే మరింత పోరాటం ఉదృతం చేస్తామన్నారు. నారాయణమ్మ, శ్యామల, తిరుపతమ్మ, జానకి, కుమారి, అంగన్వాడీలు మినీలు ఆయాలు పాల్గొన్నారు.

## జగనన్నతోనే అభివృద్ధి సంక్షేమం

శృంగవరపుకోట, జనవరి 4 ప్రభాతవార్త



జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం జామి మండలం పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్ పింఛన్ కానుకలో భాగంగా పెంచిన నూతన పింఛన్ పంపిణీ కార్యక్మమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ పాదయాత్రలో అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు మూడు వేల రూపాయలు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీ జగనన్న నెరవేర్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సబ్బవరపు అరుణ, వైస్ ఎంపిపి గేదెల వెంకటరావు, జేసిఎస్ మండల ఇన్‌చార్జి చంద్రునాయుడు, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ గుడివాడ రాజేశ్వరరావు, సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, డైరెక్టర్ సత్యరారావు, అల్లు పద్మ, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న దీక్షలు

సీతంపేట,జనవరి 4 ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కోరుతు వర్కర్‌లు చేస్తున్న దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక ఐటిడిఎ కార్యాలయం ప్రధాన గేటు ఎదురుగా నిర్వహిస్తున్న శిబిరంలో వర్కర్‌లు వినూత్నరీతిలో నిరసన తెలిపారు.తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతు మోకాళ్ల పై నిరసన తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్‌ల ప్రతినిధులు అంజలి, పార్వతీలు మాట్లాడుతు తాము ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## నారా భువనేశ్వరమ్మకు ఘనస్వాగతం

సీతంపేట,జనవరి 4 ప్రభాతవార్త



నిజం గెలవాలి పేరుతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి ఎన్ భువనేశ్వరి చేపడుతున్న నిజం గెలవాలి కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా పాలకొండ నియోజకవర్గంలో గురువారం నారా భువనేశ్వరి పర్యటించారు. గురువారం సీతంపేట మీదుగా భామిని మండలానికి వెళుతున్న సందర్భంగా పార్టీ శ్రేణులు నారా భువనేశ్వరమ్మకు ఘణస్వాగతం పలికారు.స్థానిక బస్‌స్టాండ్ ఆవరణలో తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో మహిళలు పెద్దఎత్తున చేరుకొని పూలదండలతో స్వాగతం పలికారు.రానున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావాలని,నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని నినాదాలు చేసారు.నిమ్మక జయక్రిష్ణ నాయకత్వం వర్ధిల్లాలని మహిళలు నినదించారు.ఈ సందర్భంగా మహిళలకు,పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తు భువనేశ్వరి ముందుకు సాగారు.ఈ పర్యటనలో ఆమెతో ఎమ్మెల్సీ అనురాధ,మాజీ మంత్రి,పోలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట్రావు,తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ,కలమట సాగర్,మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం,తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసింది చంద్రబాబే

రామభద్రపురం, జనవరి 4 ప్రభాతవార్త



జన్మభూమి కమిటీలు ప్రవేశ పెట్టి సర్పంచ్‌కు, ఎంపిటిసిలకు విలువ లేకుండా చేసింది చంద్రబాబేనని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. గురువారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని సాయిబాబా గుడి వద్ద వైకాపా నాయకుడు లెంక శ్రీనివాసరావు సహకారంతో జరిగిన నిత్యాననదాన కార్యక్రమానికి హాజరై సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి విజయవాడలో జరిగిన పంచాయతీ రాజ్ సమావేశంలో సర్పంచ్‌కు విలువలేదని, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ప్రజల ఓట్లతో గెలిచిన స్థానిక సంస్థలను జన్మభూమి కమిటీలు వేసి నిర్వీర్యం చేసింది ఎవరో ప్రజలందరికీ తెలుసునన్నారు. తప్పుడు ఆరోపణలు, దుష్ప్రచారాలను ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, బాడంగి జడ్పీటీసీ పెద్దింటి రామారావు, జెసిఎస్ కన్వీనర్ చింతల సింహచలంనాయుడు, పాల్గొన్నారు.

## దత్తిలో పిడిఎస్ బియ్యాన్ని పట్టివేత

దత్తిరాజేరు, జనవరి 4 ప్రభాతవార్త



మండలంలోని దత్తి గ్రామంలో పిడిఎస్ బియ్యాన్ని షావుకారులు అక్రమంగా కొంటున్నారని సమాచారం ఇవ్వడంతో శ్రీకాకుళం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్మెసంట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సింహచలం పిడిఎస్ బియ్యాన్ని గురువారం పట్టుకున్నారు. సత్యారావు రెండు క్వింటాల 35 కేజీలు వాసు రెండు క్వింటా 35 కేజిలు మురళి నాలుగు క్వింటాల ముపై ఐదు కేజీలు పట్టుకున్నామన్నారు. వీరి ముగ్గురిపై కేసు నమోదు చేశామని అన్నారు. వాటిని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కి అప్పగించారు. ఆయన వెంట పురుషోత్తం ఆర్.ఐ విఆర్‌ఒ విఆర్‌ఎ ఉన్నారు.




### వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో

## దేవిశ్రీకి రజత పతకం

నెల్లిమర్ల, జనవరి 4 ప్రభాతవార్త

అరుణాచల్ ప్రదేశ్‌లో జరగుతున్న జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన జీనపాటి దేవిశ్రీ సబ్ జూనియర్ విభాగంలో రజత పతకం సాధించిందని కోచ్ చల్లా రాము వివరించారు. ఈమెను అసోసియేషన్ ప్రతినిధులు బి.లక్ష్మినారాయణ, ఎం.లక్ష్మి, ధింసాబాబు, బడేటి వెంకటరామయ్య అభినందించారు.

empty file:Layout 1 1/1/02 6:47 AM Page 1



# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల' సాంగ్

ప్రణవ్, షజ్ఞ శ్రీ హీరో హీరోయిన్సుగా పులకురం దర్శకత్వంలో కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వస్తున్న సినిమా ప్రభుత్వ జూనియర్ కళాశాల ... గతంలో ఈసినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్, టీజర్, సాంగ్ విడుదలై మంచి స్పందన అందుకున్నాయి... ఇపుడు ఈసినిమాకు సంబంధించిన రెండోపాట చల్లగాలి... అంటూ సాగే రొమాంటిక్ .. వీడియో సాంగ్‌ను విడుదల చేశారు.. ఇప్పటి వరకు లిరికల్ సాంగ్స్ రిలీజ్ అవ్వటమే కానీ ఫస్ట్‌టైం మూవీకి సంబంధించిన వీడియో సాంగ్ మూవీ రిలీజ్‌కి ముందే రిలీజ్ చేయటం కొత్తగా ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు ప్రభు హాజరయ్యారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, 2000కి బ్యాక్‌డ్రాప్ నేటివిటికీ తగ్గట్టుగా సినిమాను తీసుకొచ్చారు.. విజువల్స్ చాలా



బాగునాననయి... మంచి సినిమా , మంచి కంటెంట్‌కి మీడియా సపోర్ట్ ఎపడూ ఉంటుందన్నారు.. దర్శ కుడు శ్రీనాథ్ పులకురం మాట్లాడుతూ, ఈ కాలంలో ప్రైవేటు కాలేజీలు తప్ప ప్రభుత్వ జూనియర్ కళాశాల అనే మాట తక్కువ విన్పిస్తోందని అన్నారు.. 2000కు బ్యాక్ డ్రాప్‌లో పుంగనూరు గ్రామం లో జరిగిన రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించటం జరిగిందన్నారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని చూస్తున్నారు. కానీ మేము ఒక మంచి సినిమా మంచి బ్యానర్ అండ్ డీసెంట్ బడ్జెట్‌తో సినిమాను తెరకెక్కించామని తెలిపారు.. ఈసినిమాతో ఆడియెన్స్ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత భువన్‌రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, శ్రీనాథ్ చెప్పిన కథ బాగా నచ్చి తనని నమ్మి కథను నమ్మి సినిమా దర్శకుడు అని పేరే కానీ అన్నీ దగ్గరుండి చూసుకుని మంచి కాన్సెప్ట్‌తో కొత్తకథగా ఈసినిమాను మీ ముందుకు తీసుకురాబోతున్నారని తెలిపారు.. సినిమా మంచి సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో ప్రణవ్, హీరోయిన్ షజ్ఞశ్రీ తదితరులు మాట్లాడారు.

# ఘనంగా 'ప్రేమకథ' ప్రీరిలీజ్ వేడుక

కిశోర్ కెఎస్‌డి, దియా సితెపల్లి హీరో హీరోయిన్సుగా నటించిన చిత్రం ప్రేమ కథ... ఈచిత్రాన్ని టాంగా ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి , సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మించాయి... విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిరానమతలు.. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. . శివశక్తి రెడ్ డీ దర్శకత్వం వహించారు.. రేపు ప్రేమకథ సినిమా గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్ కు రెడీ అవుతోంది. కాగా ప్రీరిలీజ్ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. నటుడు రాజ్ తిరందాసు మాట్లాడుతూ, ప్రేమకథ సినిమాలో తాను శంకర్ అనే



క్యారెక్టర్‌లో నటించినట్టు తెలిపారు. హీరోకు మంచి ఫ్రెండ్‌గా కన్పిస్తానని అన్నారు.. ప్రతి సందర్భంలోన అతని వెంటే ఉంటాడనాననరు.. మంచి క్యారెక్టర్ ఇచ్చిన దర్శకుడు శివగారికి థాంక్స్ అన్నారు.. దర్శకుడు శివశక్తి రెడ్‌డీ మాట్లాడుతూ, ప్రేమకథ రియాల్టీకి దగ్గరగా ఉండే సినిమా అన్నారు. కార్యక్రమంలో నిర్మాత విజయ్, నిర్మాత సుశీల్, హీరో కిషోర్ కెఎస్టీ, నటుడు నేత్ర సాయ, హీరోయిన్ దియా సితెపల్లి, బిగ్‌బాస్ అమర్ దీప్, శుభశ్రీ, శోభ శెట్టి తదితరులు మాట్లాడారు.







# రిలీజ్‌కు రెడీ అయిన 'గేమ్ ఆన్'



గీతానంద్, నేహా సోలంకి జంటగా నటిస్తున్న చిత్రం గేమ్ ఆన్. గోల్డెన్ కస్తూరి క్రియేషన్స్ అండ్ గ్లోబల్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రూపొందు తోంది. ఈచిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోందని అన్నారు.. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇటీవలనే సెన్సార్ పూర్తిచేసు కుంది. గీతా నంద్ ఈచిత్రంతో హీరోగా నెక్ట్స్ లెవల్‌కు చేరుకుం టారని అన్నారు. తాను కార్తికేయ 2తో గుర్తింపు తెచ్చుకున్న ఆదిత్య మీనన్ బాగా నటించా రని అన్నారు ఈచిత్రం లోని పాత్రలన్నీ రియల్ టైమ్ సైకాలజీ గేమ్ లోకి ఎలా ప్రవేశిస్తా రన్నారు.

# ప్రేమ కథ పరిచయం

కింగ్ నాగార్జున అక్కినేని తాజా చిత్రం నా సామిరంగ... శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నా సామి రంగ నుంచి భాస్కర్ రాజ్ తరుణ్ 80లో ప్రేమకథ అన్నారు.. ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తి రేపుతోంది.. పోస్టర్లు, ఫస్ట్ టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. గురువారం మేకర్స్ 'నా



సామిరంగ' . రాజ్‌తరుణ్, రుక్సార్ జోడీగా నటించారు.. వారి వింటేజ్ స్టోరీస్, చాలా ప్రజెంట్‌గా మనసుని హత్తుకునేలా ఉంటాయన్నారు. జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈచిత్రం విడుదల కానుందని తెలిపారు.

# 'నా సామిరంగ'లో మంగ

కింగ్ నాగార్జున అక్కినేని హెల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని రేకెత్తిస్తోంది... పోస్టర్లు, ఫస్ట్ టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. గురవుఆరం మేకర్స్ నా సామిరంగ నుంచి మంగ పాత్రలో మిర్నా మీననన్‌ను పరిచయం చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో మిర్నా మీనన్ సంప్రదాయం ఉట్టిపడే చీరకట్టులో కన్పించారు.. మంచి ప్రేమకథ,స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్స్ కూడిన నా సామిరంగ... సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ... అన్నీ



ప్రామిసింగ్‌గా ఉనాననయి.. ఈచిత్రంలో నాగార్జున సరసన అశికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈచిత్రాన్ని పవన్‌కుమార్‌సమర్పిస్తున్నారు.. శివేంద్ర రాశరధి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈచిత్రానికి మాటలు అందించారు. నా సామిరంగ మూవీ జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'పింకీ' షూటింగ్ కంప్లీట్

విఆర్ పి క్రియేషన్స్ పతాకంపై పి.పద్మాతి సమర్పణలో కిరణ్, మౌర్యాణి జంటగా నటించారు. సుమన్, శుభలేఖ సుధాకర్ , రవి అట్లూరి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం పింకీ. సీరపు రవికుమార్ దర్శకత్వం వహించారు.. పసుపులేటి వెంకట రమణ నిర్మిసునతన్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది.. ఈ



సందర్భంగా తాజాగా ఫిలిం ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు.. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ, జనం జరిగిన కథ చిత్రాలు చేసిన దర్శక,నిర్మాత పసుపులేటి వెంకట రమణగారు అన్నారు. ఆయన దర్శకుడు అయ్యిండి మరో దర్శకుడికి అవకాశం కల్పించటం గొప్ప విషయం అన్నారు. తన నిర్మాణంలో వస్తున్న పింకీ ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానన్నారు. . మరో అతిథి సాయి వెంకట్ మాట్లాడుతూ, ఈ మధ్యే వెంకట రమణగారు జనం అనే సినిమాతో విజయం సాధించారని అన్నారు. సుమన్‌గారు విభిన్నమన పాత్రలో నటిస్తుననట్టు పోస్టర్‌ను చూస్తే తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో నటుడు రవి అట్లూరి,హీరో కిరణ్, నిర్మాత పసుపులేటి వెంకట రమణ, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడారు.

**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హనుమాన్.. తేజ సజ్జ హీరోగా నటించిన ఈసినిమా మాగ్నమ్ ఓవర్ టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..**

# 'హను-మాన్' అత్యద్భుతంగా ఉంటుంది..

**నిర్మాతగా ఇది మీ మొదటి సినిమా కదా.. ఈ అనుభవం ఎలా ఉంది?**

చాలా ఆనందంగా ఉంది.. తొలి సినిమానే ఇంతగ్రాండ్ స్కిల్స్‌లో చేయటం, సంక్రాంతి రావటం సంతోషంగా ఉందన్నారు.. సోసియో ఫాంటసీ ఎలిమెంట్స్‌తో ఉంటుందనాననరు.. సూపర్ హీరో జానర్ మూవీ ఆంజనేయస్వామి చిరంజీవి, ఆయన ఇప్పటికీ హిమాలయాల్లో తపస్సు చేస్తూ ఉన్నారని మనన నమ్ముతామని,హనుమాన్ మన రియల్, యూనివర్సల్ సూపర్ హీరో ఆంజనేయ స్వామిని ఎలా చూద్దామని అనుకుంటారో ఈసినిమా చూసి బయటికి వచ్చినపుడు అది ఫుల్‌ఫిల్



అవుతుందనాననరు. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా ఆనందంగా ఉంటారన్నారు.

**హనుమాన్ ముందు అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువైయిందని విన్నాం?**

అవును.. ఐదారు రెట్లు పెరిగింది.

**ఇంత నమ్మకాన్ని ఇచ్చిన కంటెంట్ ఏంటి?**

దర్శకుడు విజన్,.. ఈకథ చెప్పినపుడే గ్లోబల్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది.. మార్వెల్ డిసిలా మన ఇండియన్ సినిమాకు ఒక ఫ్రాంచైజీ లేదు. అలా మనకీ ఒక ఫ్రాంచైజీ ఉండాలని హనుమాన్ చేశాం... ఇంతింతై అన్నట్టుగా ఇది పెద్దది అవుతుందనే నమ్మకంతో చేశాం.. మా నమ్మకాన్ని నిజం చేస్తూ బిజినెస్ అద్భుతంగా జరిగింది

**హనుమాన్ గ్లోబల్ సక్సెస్ అయ్యే చిత్రమని మీకు ఎప్పుడు అన్పించింది?**

టీజర్ విడుదలైన తర్వాత మంచి స్పందన వచ్చింది. ఒక్క నెగెటివ్ కామెంట్ కూడ రాలేదు.. ఈ డిజిటల్ యుగంలో ఇలాంటి ఫీట్ సాధించటం చాలా అరుదు..అపుడే ఇది గ్లోబల్ విజయం సాధిస్తుందనే నమ్మకం కలిగింది.. ఈసినిమా కంటెంట్‌కు కావాల్సిన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూర్చాలని నిర్ణయించుకున్నాం.

**ఈచిత్రం ఎలా ఉండబోతోంది?**

హనుమాన్ ట్రైలర్ అందరికీ అద్భుతంగా అన్పించింది.. ట్రైలర్ అంటే పదిరెట్లు అద్భుతంగా ఉం టుంది సినిమా... వందశాతం ప్రేక్షకులకు నచ్చుతుంది.

**మీ కొత్త ప్రాజెక్టులు?**

మా బ్యానర్ నుంచి ఫిబ్రవరిలో మల్టిపుల్ సర్‌ప్రైజింగ్ అనౌన్స్‌మెంట్స్ ఉంటాయి.

# రామచంద్రాపురంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం



ఆమదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం రామచంద్రాపురం గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 1930, పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సురెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డ్స్ వలన కలిగే ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి ఉమాలక్ష్మి, సిఎఫ్ ప్రశాంతి పాల్గొన్నారు. సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నా), రామారావు నిర్వహించారు.

# బీసీ సామాజిక చైతన్య సభ విజయవంతం చేయండి

## నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పేడాడ సూరపునాయుడు

ఆముదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త



ఈ నెల 7వ తేదీన భారతీయ జనతాపార్టీ విశాఖపట్నంలో తలపెట్టిన బీసీ సామాజిక చైతన్య సభను విజయవంతం చేయాలని బీసీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు భారతీయ జనతాపార్టీ తీసుకుందని, ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్ కల్పించింది. ఓబిసిలు కోసం పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌ని ఏర్పాటు చేసింది. నూతన జాతీయ విద్యావిధానంలో ఓబీసీల కోసం అనేక అవకాశాలు కల్పించింది. దేశంలో అన్ని సైనిక్ పాఠశాలలో ఓబీసీల రిజర్వేషన్ పొడిగించింది. ఇలా అనేక కార్యక్రమాలు బిజెపి చేపట్టిందని సూరపునాయుడు వెల్లడించారు. రాష్ట్ర నాయకులు మంజునాథ్‌నాయుడు, సురేష్ సింగ్,శ్యాంసుందర్, జిల్లా నాయకులు బొడ్డేపల్లి వెంకటరమణ, పేరూరి శ్రీనివాసరావు, సాధు మల్లేశ్వరరావు, సాధు రేవతి, భాగ్యలక్ష్మి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పశువులకు టీకాలు తప్పనిసరి

పాతపట్నం, జనవరి 4 ప్రభాతవార్త



గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలు అన్నింటిని తప్పనిసరిగా చేరుకోవాలని పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలో సీది, తీమర, కాగువాడ గ్రామాల్లో కొనసాగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెళియాపుట్టి, పాతపట్నం మండలాల్లో 32094 పశువులు ఉండగా వాటిలో 27368 పశువులకు టీకాలు వేయడానికి లక్ష్యంగా నిర్ధారించినట్లు చెప్పారు. మండలంలో తొమ్మిది నుంచి పది టీంలు బృందాలుగా ఏర్పడి ఈ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాలుగు మాసాలు దాటిన ప్రతి పశువుకు ఈ టీకా వేస్తున్నట్లు చెప్పారు. ప్రతి సంవత్సరంలో రెండుసార్లు ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని ఉచితంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పశుపోషకులు అందరూ ఈ టీకాలను వినియోగించుకోవాలని సూచించారు. టీకాలు వేసిన తర్వాత ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. సర్పంచ్‌లు నల్లి రాజారావు, బోను గిరి, కొరసవాడ పశువైద్యాధికారి డాక్టర్ పి.అనిల్, పశువైద్య సిబ్బంది గుణాలమ్మ, చిన్నబాబు, శ్యాము, భీమారావు, జగదీష్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల సంఘ అధ్యక్షుడిగా బలగ శంకర్‌నారాయణ

పాతపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయిలో జరిగిన ప్రైవేట్ పాఠశాలల సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా బాగా శంకర్‌నారాయణ, కార్యదర్శిగా ఎం.రాంబాబు, కోశాధికారిగా డి.ఈశ్వరరావు, ఎం.సోమేశ్వరరావులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న సభ్యులు మాట్లాడుతూ సంఘ ప్రతిష్టానికి, ఐక్యతకు, సమస్యల పరిష్కారానికి తాను శక్తివంతన లేకుండా కృషి చేస్తామని అందుకు నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రైవేటు పాఠశాలల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను శ్రీధర్ ప్రతాప్, విజయ్‌శేఖర్‌నాయుడు, కృష్ణప్రసాద్, అవినాష్, రవి, శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

# పెంచిన వైఎస్సార్ పెన్షన్లు పంపిణీ

పాతపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

పాతపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండలస్థాయి వైఎస్సార్ పెన్షన్ కానుక, పెంచిన పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు పెంచిన పెన్షన్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెన్షన్ మొత్తాన్ని మూడు వేల రూపాయలు పెంచి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదని, ఎక్కువ సంఖ్యలో పెన్షన్లు, ఎక్కువ మొత్తంలోను పెన్షన్లు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పాతపట్నం మండలంలో 10,048 మందికి పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులు పింఛను లబ్ధిదారులో కలిసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ, వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, ఏనుగుతల సూర్యం, మద్దు తాతయ్య, ఏరుకోల వెంకటరమణ, తూలుగు ప్రవీణ్, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈఓపిఆర్‌డి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపుతో సామాజికభద్రత

వీరఘట్టం, జనవరి 4 ప్రభాతవార్త



వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపుతో లబ్ధిదారులకు మరింత సామాజిక భద్రత చేకూరుతుందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ, విప్ పాలవలస విక్రాంత్‌లు పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పెరిగిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో భాగంగా వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ 8 రకాల పెన్షన్లు లబ్ధిదారులకు ఈ నెల 1 నుంచి పెంచిన నగదు 3వేలు రూపాయలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం 2019లో రూ.2,250తో ప్రారంభించి విడతల వారీగా నాలుగేళ్లలో రూ.3వేలకు పెంచిందని పేర్కొన్నారు. వీరఘట్టం మండలంలో 8 రకాల పెన్షన్‌దారులు 10,103 మందికి పెంచిన నగదుతో ప్రతి నెల పెన్షన్ రూపంలో సుమారు 3 కోట్లుకు పైగా జమ చేస్తున్నామని వివరించారు. ఈ నెలలో నూతనంగా 146 మందికి పెన్షన్లు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచారన్నారు. మరొకరిపై ఆధారపడకుండా జీవించేందుకు పెన్షన్ కానుక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ఒకటో తేదీనే పెంచిన పెన్షన్ ఇవ్వడం గొప్ప విషయమని, ఇది ఒక్క జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, ఎంపీడీఓ డి.శ్వేత, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, కర్రి లీలప్రసాదరావు, వైకాపా సీనియర్ నాయకులు కళింగ ప్రేమ భూషణరావు, వైస్ ఎంపీపీ పర్రి విజయకుమారి, పిఏసిఎస్ డైరెక్టర్ భోగి మాణిక్య చంద్రశేఖర్ (మణి), వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకలు, కార్యకర్తలు, అధికారులు, పెన్షన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విత్తనం కొనుగోలుపై రైతుకు బిల్లు అందజేయాలి : ఎఓ బి.సంధ్య

హిరమండలం, జనవరి 4 ప్రభాతవార్త

రైతులు కొన్న ప్రతి విత్తనం, ఎరువులు, పురుగు మందులు ఇతరత్రా ఏ వస్తువు అయినా రైతు సంతకం తీసుకుని కొనుగోలుపై బిల్లు అందజేయాలని వ్యాపారులను వ్యవసాయాధికారులు ఎఓ బి.సంధ్య, ఎడిఎ కె.రవీంద్రభారతిలు ఆదేశించారు. గురువారం మండలంలోని పెర్టిలైజర్స్ దుఖాణాల్లో వ్యవసాయాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్సులు, రికార్డులు ఖచ్చితంగా ఉండాలని రికార్డులు, లైసెన్స్‌లు లేకుండా విక్రయాలు జరిపితే షాప్‌లను సీజ్ చేస్తామన్నారు. రైతులకు అమ్మిన ప్రతి బ్యాగ్ రైతు వేలిముద్రతో పాస్ నమోదు చేయాలని, పురుగుమందులు, విత్తనాలు, ఎరువులు, ఏ వస్తువు అయినా రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మి బిల్లు తప్పనిసరిగా రైతుకు అందించాలని వ్యాపారులకు ఆదేశించారు. ప్రతినెల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని విలేకర్లకు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనలు

రాజాం, జనవరి 4 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు సమ్మెపై కవ్వింపు చర్యలు చూసుకుని, సమస్యలు పరిష్కారం చేయాలని లేకపోతే ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజాంలో జరిగిన అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొని మద్దతు తెలిపారు.

# అంధులకు ఒక వరం బ్రెయిలీ లిపి



సంతబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త

కంటి చూపు లేని వారికి (అంధులకు) బ్రెయిలీ లిపి ఒక వరం అని మండల విద్యాశాఖాధికారులు జె.చిన్నవాడు, డి.అర్జునుడు అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళి భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చూపు లేని వారికి భాష లేని సమయంలో 1824లో బ్రెయిలీ లిపిని కనిపెట్టారని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానంలో 2019 జనవరి 4 నుంచి ఏటా బ్రెయిలీ దినోత్సవం జరుపుతున్నారని అన్నారు. నేడు ప్రపంచ దేశాలు ఈ బ్రెయిలీ లిపి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అనంతరం స్థానిక ఫిజియో థెరపీ వైద్యులు జి.కిరణ్‌కుమార్‌చే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపి చికిత్సలు జరిపించారు. కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు బి.భాస్కరరావు, బి.అచ్యుతరావు, గ్రంథాలయాధికారి రామకృష్ణ, ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భవానీస్వాముల ఇరుముడి పూజలు



సంతబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో శ్రీపాలపోలమ్మ తల్లి ఆలయ సన్నిధిలో దుర్గాభవానిల ఇరుముడి పూజలు కార్యక్రమం గురువారం వైభవంగా భక్తిశ్రద్ధలతో భవానీ దీక్ష స్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారుకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నవ చండీహోమాన్ని శ్రీలక్ష్మీగణపతి పీఠాధిపతి విధాత శ్రీనాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 22 మంది భవానీలకు ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 22 భవానీలకు ఇరుముడిలు కట్టి దుర్గాభవాని అనుగ్రహ యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంతాలను నుంచి వచ్చిన భక్తులకు మహా అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు సంగీత మాధురి భక్తులకు చూపరులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ గురు భవాని సన్నిధానం గురు భవాని రాజు భవాని, లింగరాజు, పిలక రాజా జనపాన అప్పలరాజు, మహంతిరాజు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన చైర్మన్

సంతబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త



సంతబొమ్మాళిలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సంతబొమ్మాళి పాఠశాలల సముదాయం చైర్మన్ బరాటం కామరాజు గురువారం ఆకస్మికంగా చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాలుగో తరగతి ఏ సెక్షన్‌ను, బి సెక్షన్‌ను తరగతులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని పరీక్షించి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు భవాని రజిని పాల్గొన్నారు.

# దూసి ఉపసర్పంచ్ రాజీనామా

ఆముదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త

దూసి పంచాయతీ ఉపసర్పంచ్ కంచరాన రమణమ్మ తన పదవికి రాజీనామా చేశారు. బుధవారం దూసి సచివాలయ కార్యదర్శికి రాజీనామా పత్రం అందించారు. దూసి పంచాయతీ పరిధి నెల్లిమెట్ట గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తమ గ్రామానికి సంబంధించి ఏ ఒక్క అభివృద్ధి పని జరగడం లేదని, అలాగే ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పింఛన్లు కూడా తమ గ్రామంలోని అర్హులకు అందలేదని అంతేకాకుండా తమకు ఆరోగ్యం సరిగా లేదని ప్రభుత్వ కార్యక్రమాలకు పోతున్నందున రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. తన ఆరోగ్య సమస్యల దృష్ట్యా రాజీనామాను ఆమోదించాలని అందులో కోరారు. ఇదిలా ఉండగా ఇటీవల సర్పంచ్ వర్గానికి చెందిన కొంత మంది ప్రతి పనికి అడ్డు తగులుతున్నారని, తమకు అనుకూలంగా పని చేస్తున్నారని వాలంటీర్‌ను తొలగించి వైరి వర్గానికి అనుకూలమైన వారిని నియమించుకున్నందున కలత చెంది రాజీనామా చేసినట్లు స్థానికులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా పంచాయతీల అభివృద్ధిలో పాలకులు చూపుతున్న వివక్షతను తట్టుకోలేక రాజీనామా చేసినట్లు సర్వత్రా వ్యక్తమవుతుంది.

# శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు వితరణ

కొత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 మరియు డిప్యూటీ డీఈఓ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో పోటీ పరీక్షలకు సమాయత్తం అయ్యే అభ్యర్థులకు ఉపయోగపడే పుస్తకాలను స్థానిక మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ సుమారు రూ.5వేల రూపాయలు విలువ చేసే మెటీరియల్‌ను కొత్తూరు శాఖ గ్రంథాలయానికి అందజేసినట్లు గురువారం శాఖా గ్రంథాలయ లైబ్రేరియన్ టి.ఇందిర స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూప్ 2 మరియు డిప్యూటీ డీఈఓ ఉద్యోగాలు కోసం ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఈ పుస్తకాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆమె అన్నారు. అలాగే ఎస్అండ్ఎస్ పబ్లికేషన్స్‌కు సంబంధించిన ఈ పుస్తకాలు అత్యంత ప్రామాణికమైనవని మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్ అన్నారు. ఇంత ప్రామాణికమైన పుస్తకాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న ఎస్అండ్ఎస్ పబ్లికేషన్స్ అధినేత మాకం శేషుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంపిలి ప్రశాంత్ వెంట కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, కొండపల్లి దివాకర్, లైబ్రేరియన్ టి.ఇందిర ఉన్నారు.

# మూడు వేల పెంపుతో పలువురికి లబ్ధి

మెళియాపుట్టి, జనవరి 4 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా పెన్షన్ మొత్తాన్ని 3వేల రూపాయలకు పెంచడం ఆనందదాయకమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గురువారం మెళియాపుట్టి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన పెన్షన్ అందజేసే కార్యక్రమానికి ఆమె పాల్గొన్నారు. ప్రతి నెల వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చర్మకారులు, నేతన్నలకు అందజేసే పింఛను మొత్తాన్ని 3వేల వరకు పెంచుతామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చి ప్రజల్లో జగన్మోహన్‌రెడ్డి నిజమైన భరోసాను నింపారని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఏకైక వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అనంతరం పలువురు వృద్ధులకు తన చేతుల మీదుగా పెన్షన్ అందించి తదుపరి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, పిఏసిఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు పాల్గొన్నారు.

# బొబ్బిలి వెళ్లే మార్గంలో రోడ్లుకు రంధ్రాలు

## ఆర్‌అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం-ప్రమాదానికి గురవుతున్న వాహన చోదకులు

రాజాం, జనవరి 4 ప్రభాతవార్త



రాజాం నుంచి బొబ్బిలి వెళ్లే మార్గంలో సిరి కళ్యాణ మండపం దగ్గరలో కనీసం సంవత్సరం గడవకముందే కొత్తగా వేసిన తారు రోడ్డుకు రంధ్రాలు ఏర్పడి పెద్దపెద్ద గుంతలుగా తయారవ్వడంతో అటుగా వెళ్లే ప్రయాణీకులు, వాహనదారులు చాలా ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. ఆర్‌అండ్‌బి అధికారులు నిర్లక్ష్యం వలన కాంట్రాక్టర్ చేతివాటంతో ఈ రహదారులకు ఈ దుస్థితి ఏర్పడిందంటూ స్థానికులు, వాహనదారులు, అధికారులపై మండిపడుతున్నారు. కొన్ని లక్షలు ఖర్చు పెట్టి ప్రజా ధనాన్ని వృధా చేయడంతో పాటు కనీసం నాణ్యత ప్రమాణాలు ఎక్కడ కూడా పాటించకపోవడంతో స్థానికులు అధికారులపై ధ్వజమెత్తారు. ఈ రంధ్రాలతో కూడిన రోడ్డుకి ఇరువైపులా నివశిస్తున్న స్థానికులు రాత్రి వేళల్లో అటువైపుగా వెళ్తున్న వాహన శబ్దాలకు ఏమి జరుగుతుందో, ఇటు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాబ్రాంతులకు గురవుతున్నారు. తక్షణమే ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి గుంతలు పడ్డ రోడ్లుకు మరమ్మతులు చేయవల్సిందిగా స్థానికులు, ప్రయాణీకులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# సీఎం సారూ... మా గోడు వినబడలేదా?

గార, జనవరి 4 ప్రభాతవార్త



గార మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షురాలు సిఐటియు మండల కన్వీనర్ జె.కాంచన ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్వాడీ సమస్యలు సమ్మె 24 రోజులకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతు ఇచ్చేందుకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర గార మండల యుటిఎఫ్ శాఖ సభ్యులతో కలిసి సమ్మె వద్దకు చేరుకుని మద్దతు తెలిపారు. ఈ మేరకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం మీ సమస్యలు తీర్చినంత వరకు మీ సమ్మె విరమించేంత వరకు మా యుటిఎఫ్ మద్దతు ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలు కాంచనకు 5వేలు రూపాయలను తమ వంతు సాయంగా యుటిఎఫ్ శాఖ నాయకులు అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు కాంచన మాట్లాడుతూ కనీస వేతనం 26వేలకు పెంచాలని, తెలంగాణ కన్న అదనంగా వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేసి అన్ని కలిసి ఒకే యాప్ తేవాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని సర్వీసులో ఉండి చనిపోయిన ఒకరికి ఉద్యోగ బీమా అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మా సమస్యలు తీర్చకుంటే మరింత సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గార ప్రాజెక్టులో 229 సెంటర్లు ఉన్నాయని నాలుగు వందల మంది శిబిరంలో పాల్గొని 24 రోజులుగా తమ గోడును వినిపిస్తున్నా మా గోడు వినబడలేదా సిఎం సారూ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మలత, మంగవేణి, నాగమణి, మాలతి, మినీ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 140 మద్యం బాటిళ్లు పట్టివేత

రేగిడి, జనవరి 4 ప్రభాతవార్త



మండలం కాగితాపల్లి గ్రామ సమీపంలో ఓ వ్యక్తి వద్ద అక్రమంగా తరలిస్తున్న 140 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకర్లకు వివరాలు తెలుపుతూ కాగితాపల్లి గ్రామ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆ సమయంలో ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్‌పై అక్రమంగా 140 మద్యం బాటిళ్లు తరలిస్తుండగా పట్టుబడ్డాడని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని రాజాం కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగిందని తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్ శివ, సిబ్బంది ఉన్నారు.

# రాజాం నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తా : తలే రాజేష్



రాజాం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్‌గా డాక్టర్ తలే రాజేష్‌ను అధిష్టాన వర్గం ప్రకటించడంతో వైసీపీ వర్గీయులు ఆనందం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చి ఆనందోత్సవంతో శుభాకాంక్షలు తెలియజేశారు. రాజేష్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాపై నమ్మకం ఉంచి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజాం నియోజకవర్గం అత్యధిక మెజార్టీతో గెలిపించి బహుమతిగా అందిస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని తెలిపారు. సమావేశంలో రాజాం టౌన్ వైసీపీ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచిన ఘనత సిఎం జగన్‌దే

ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త



ప్రజలకు పాదయాత్రలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దశల వారీగా పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లు పెంచిన 3వేల రూపాయల పింఛన్లును మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, ఆశి పురుషోత్తంరెడ్డి, చల్ల దేవరాజు, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, ఎంపీడీఓ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల రాస్తారోకో

ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త



మున్సిపల్ పారిశుద్య కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా రాస్తారోకో నిర్వహించారు. 10వ రోజు డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ రాస్తారోకో చేపట్టారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని, సమాన వేతనాలు చెల్లించాలని, అలవెన్సులు అందజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాడ్యూటీ ఇవ్వాలని నిరసన తెలియజేశారు.

# బీసీలంతా తెలుగుదేశం వైపే

ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త



బీసీలంతా తెలుగుదేశం వైపే ఉన్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలో జరిగిన బిసి సాధికార సమితి సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి రాష్ట్ర బిసి అధ్యక్షులు కొల్లు రవీంద్రతో భేటి అయ్యారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని చెప్పారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త

అంధుల పాలిట పితామహుడు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు స్థానిక భవిత కేంద్రంలో నిర్వహిం చారు. అంతర్జాతీయ స్థాయిలో జయంతి వేడుకలు జరుపుకుంటున్న బ్రెయిలీ చిత్రపటం వద్ద ఎంఈఓ కె.అప్పారావు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, దివ్యాంగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ పేట హెచ్‌ఎం శివకుమార్, ఉదయ్, పావని, సూర్యం, సోమేష్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



# 92 యేళ్ల రికార్డ్ బద్దలు..

## ఆసీస్‌తో రెండో టెస్టు విజయం సిరీస్ సమంచేసిన భారత్

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండోటెస్ట్‌లో టీమిండియా ఘనవి జయం సాధించింది. 79 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 12 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసి సునాయాస విజయాన్ని అందుకుంది. ఒకటిన్నరరోజులోనే ముగిసిన ఈ మ్యాచ్ సరికొత్తరికార్డును నమోదుచేసింది. టెస్ట్‌క్రికెట్ చరినరతలోనే అతి తక్కువ ఓవర్లలో ఫలితం తేలిన మ్యాచ్‌గా భారత్ వర్సెస్ సౌతాఫ్రికా రెండోటెస్ట్‌లోనిలిచింది. 107 ఓవర్లలోనే ఈమ్యాచ్ ఫలితం తేలింది. అతి తక్కువ బంతులు బౌలింగ్‌చేసిన టెస్ట్‌మ్యాచ్‌గా చరిత్రకెకినకంది. ఈక్రమంలో 92 ఏళ్లరికార్డును ఈమ్యాచ్‌బ్రేక్‌చేసింది. 1932 మెల్‌బోర్న్ వేదికగా ఆసీస్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్ 656 బంతుల్లోనేముగిసింది.

ఇప్పటివరకూ అదే రికార్డుగా ఉంటే తాజాగా భారత్ వర్సెస్ ప్రొటీస్ మ్యాచ్ ఆరికార్డుబ్రేక్‌చేసింది. మ్యాచ్ ఫలితం 642 బంతుల్లోనే తేలింది. 1935లోఒ వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్‌బ్రిడ్జిటౌన్‌లో 672 పరుగులతో మ్యాచ్ నడిచింది. 1888లో మాంచెస్టర్‌లోజరిగిన ఇంగ్లండ్‌వర్సెస్ ఆసీస్ మానయచ్ 788 బంతుల్లో ఫలితం తేలింది. 1888లోనే లార్డ్స్‌మైదానంలో ఇంగ్లండ్‌వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ 792 బంతుల్లో ఫలితం తేలింది.

ఒకటిన్నరరోజులోనే ముగిసిన ఈ మానయచ్‌లో టాస్ గెలిచి ముందు బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 23.2 ఓవర్లలో 55పరుగులకే కుప్పలకూలింది. మహనమద్‌సిరాజ్ ఆరువికెట్లు తీసాడు. జస్‌ప్రీత్‌బుమ్రా రెండు, ముకేష్‌కుమార్ రెండు చొప్పున వికెట్లు తీసారు. ఆతర్వాత టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులకు కుప్పకూలింది. ఒదశలో 153/4తో పటిష్టంగా కనిపించిన టీమిండియా ఆ తర్వాత 11 బంతుల వనయవధిలో ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరువికెట్లు నష్టపోయింది. భారత బ్యాటర్లలో విరాట్‌కోహ్లీ 59 బంతుల్లో ఆరుఫోర్లు సిక్స్‌తో 46, శుభ్‌మన్‌గిల్ 55 బంతుల్లో ఐదుఫోర్లతో 36, రోహిత్‌శర్మ 50 బంతుల్లో ఏడుఫోర్లతో 39 పరుగులుచేసి రాణించారు. సఫారీ బౌలర్లలో రబాడా 38 పరుగులిచ్చి మూడు, లుంగి ఎంగిడి 30 పరుగులిచ్చి మూడు, సంద్రే బర్గర్ 42 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించారు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లతో 36.5 ఓవర్లలో 176 పరుగులకు కుప్పకూలింది. జస్‌ప్రీత్ బుమ్రా 61 పరుగులిచ్చి ఆరువికెట్లుతో సఫారీ పతనం శాసించాడు. ఎయిడెన్ మార్‌క్రమ్ 103 బంతుల్లో 17 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 106 పరుగులుచేసాడు. మిగిలిన వారంతా దారుణంగా విఫలం అయ్యారు. భారత బౌలర్లలో బుమ్రాకు తోడుగా ముకేష్‌కుమార్ రెండు వికెట్లు తీస్తే సిరాజ్, ప్రసిద్‌కృష్ణ తలోవికెట్‌తీసారు. 98 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ప్రారంభించిన దక్షిణాఫ్రికా మార్క్‌రమ్ సెంచరీతో 78 పరుగులుమాత్రమే అదనంగాచేసింది. దాంతో టీమిండియా ముందు 79 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదయింది. పూర్తిగా పేస్‌కు అనుకూలించేపిచ్‌ను రెడీచేసి దక్షిణాఫ్రికా మూల్యం చెల్లించుకుంది.



# టి20 ప్రపంచకప్‌లో మరోసారి ఉత్కంఠగా దాయాదుల పోరు

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ మరో ఆరునెలల్లో ప్రారంభం అవుతోంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ పొట్టికప్‌లో దాదాపు 20 జట్లు తలపడేందుకు సిద్ధం అవుతున్నాయి. అయితే అందరి దృష్టిమరోసారి దాయాదులపోరుపై ఉండటం సహజమే. ఇంకా అధికారికంగా షెడ్యూలు ఖరారుకాలేదు. కానీ క్రికెట్‌వర్గాల ప్రకారం భారత్ పాకిస్థాన్ జట్లమధ్య జూన్ తొమ్మిది మ్యాచ్‌జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. గ్రూప్‌స్టేజ్‌లో టీమిండియా మ్యాచ్‌లు జూన్‌ఐదున ప్రారంభం అవుతాయి. మిగతా నాలుగు జట్లతో యుఎస్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఒకవేళ టీమిండియా సూపర్8 దశకు చేరుకున్నాక. జూన్ 20నుంచి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఈ స్టేజ్‌లోమాత్రం టీమిండియా మ్యాచ్‌లు వెస్టిండీస్‌లోనే జరుగుతాయని సమాచారం. జూన్ 29న ఫైనల్‌మ్యాచ్ బార్బడోస్ వేదికగాజరగనుందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. పొట్టికప్‌లో రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లీకూడా ఆడతారనే ఊహాగానాలు వస్తున్నాయి. కానీ సుమారు సంవత్సరంనుంచి వీరిదనదరూ టి20ల్లో పాల్గొనలేదు. ఐపిఎల్‌లోప్రదర్శన ఆధారంగా టీమిండియా ఎంపిక ఉంటుందని బిసిసిఐ వర్గాలు చెప్పాయి. ఐర్లాండ్‌తోన్యూయార్క్‌వేదికగా జూన్ ఐదున పాకిస్థాన్‌తో న్యూయార్క్‌లోనే జూఐన్‌తొమినమదిన, యుఎస్‌ఎతో న్యూయార్క్‌వేదికగా జూన్‌12న, కెనడాతో ఫ్లోరిడా వేదికగా జూన్‌15న మ్యాచ్‌లు జరుగుతాయని అంచనాలు జోరుగా ఉన్నాయి.

# మరోసారి రూల్స్‌మార్చిన ఐసిసి

**దుబాయి:** క్రికెట్‌ను ఎప్పటికప్పుడు మరింత ఆసక్తిగా మార్చేందుకు ఐసిసి నిబంధనలను తరచూ సమీక్షిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ జట్లకు సమాన అవకాశాలు ఉండేలా అవసరమైతే రూల్స్ మారుస్తోంది. ఇపుడు మరోసారి అలాంటిరూల్ తెచినచంది. ఇప్పటికే అమలులోకి వచ్చినట్లు చెపుతున్న ఆరూల్‌ప్రకారం ఫీల్డింగ్ జట్టు స్టంపింగ్‌కోసం అప్పీలుచేసినపుడు స్టంప్‌ఔట్‌కోసం మాత్రమే చెక్‌చేసానతరు. గతంలో స్టంపౌట్‌కోసం ఫీల్‌నడ అంపైర్ థర్‌నడ అంపైర్‌కు రిఫర్‌చేసినపుడు స్టంపింగ్‌తోపాటు క్యాచ్‌నూ చెక్‌చేసి ఫలితంఇస్తారు. ఇలాచేయడం వల్ల డిఆర్‌ఎస్‌ను తీసుకోకుండా ఫీల్డింగ్‌జట్టు లబ్ధిపొందుతుందనే విమర్శలు వచానచయి. అందుకే ఐసిసి ఇపుడు కొత్తనిబంధనను తెచ్చింది. ఒకవేళ క్యాచ్‌మీతద ఏదైనా అనుమానం ఉంటే డిఆర్‌ఎస్ తీసుకోవాల్సి ఉంటుంది. కంకషన్ నిబందనలో కూడా మార్పులు తెచ్చింది. ఏ ఆటగాడి ప్లేస్‌లో అయినా కంకషన్ ప్లేయర్‌వసేనత నేరుగా బౌలింగ్ లేదా బ్యాటింగ్‌చేసే ఛాన్స్ ఉంది. ఇకపై కంకషన్‌కు గురయిన ఆటగాడు మ్యాచ్‌లో బౌలింగ్‌నుంచి నిషేధానికి గురైతే సబ్‌స్టిటూనయట్‌గా వచ్చే వ్యక్తికి బౌలింగ్‌చేసే ఛాన్స్ ఉండదు. ఇక ఫుట్‌బాల్‌నోబాల్‌ను థర్డ్ అంపైర్ ఇస్తున్నాడు. ఇకనుంచి దానితోపాటు అన్నిరకాల ఫుట్‌కు సంబంధించిన నోబాల్స్‌ను థర్డ్ అంపైర్‌చెక్‌చేసి ఇవ్వాలి. రిటర్న్‌క్రీజ్‌ను టచ్‌చేసి బౌలింగ్‌చేసినా దానిని నోబాల్‌గాప్రకటించాలి. మైదానంలో గాయపడిన ఆటగాడికి వెంటనే వైద్యసాయం అందిస్తారు. అయితే ఇకనుంచి టైమ్ లిమిట్ ఉంటుంది. వైద్యసాయమంకోసం నాలుగునిమిషాలవరకూ సమయం కేటాయిస్తూ ఐసిసి నిర్ణయం తీసుకుంది.



## ఈ విజయంలో పేసర్లదే క్రెడిట్: రోహిత్

**కేప్‌టౌన్:** రెండుటెస్ట్‌సిరీస్‌లను సమం చేయడంలో పేసర్లదేఆ క్రెడిట్ అని కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. రెండో టెస్ట్‌మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను సమంచేసిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌ల అసాధారణ తీరుతో విజయం సాధించామని ఈ విజయం గొప్ప అనుభూతినిచ్చిందని, సెంచూరియన్ టెస్ట్ ఓటమి అనంతరం తప్పిదాలనుంచి మేం పాఠాలు నేర్చుకున్నామని, ఈమ్యాచ్‌లో సమిష్టి ప్రదర్శనచేసామన్నాడు. పిచ్ బ్యాటింగ్‌కుప్రతికూలంగా ఉన్నా సరేన ప్రదేశంలో బంతులు వేయడం చాలాముఖ్యమని, మాప్రణాళికలకు తగ్గట్లు మాబౌలర్లు మంచి ఫలితం అందించారని, బ్యాటింగ్‌లోకూడా మంచి ప్రదర్శనచేసామన్నారు. 100 పరుగుల ఆధిక్యం సాధించాలన్న లక్ష్యంతోనే బ్యాటింగ్‌చేసామని, ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరు వికెట్లు కోల్పోవడం మాత్రం ఆమోదయోగ్యం కాదని అయితే ఈమ్యాచ్ త్వరగా ముగుస్తున్నదనికూడా మాకు ముందే తెలుసునన్నాడు. సిరాజ్ అసాధారణ తీరుచూపించాడని, అరుదుగా మాత్రమే ఇలాంటిప్రదర్శనలు ఉంటాయమని ఈగెలుపు క్రెడిట్ బుమ్రా, సిరాజ్, ముకేష్; ప్రసిద్‌కృష్ణలదేనని అన్నాడు.

# తొలి ఇన్నింగ్స్ చావుదెబ్బతీసింది

### సౌతాఫ్రికా కెప్టెన్ డీన్ ఎల్గార్



**కేప్‌టౌన్:** తన కెరీర్‌లో చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడిన కెప్టెన్ డీన్ ఎల్గార్ మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ తొలి ఇన్నింగ్స్‌లో చావుదెబ్బ తినడం మా విజయావకాశాలను దెబ్బతీసిందని మార్‌క్రమ్ చిరస్మరణీయ శతకంతో తిరిగి మమ్మల్ని మ్యాచ్‌లోకి తెచ్చాడన్నాడు. భారత పేసర్లు పరిస్థితులు సద్వినియోగంచేసుకుని అద్భుతంగా బౌలింగ్‌చేసారు. ఈ ఓటమిని జీర్ణించుకోవడం కాస్త కఠినమే. 2-0 తేడాతో సిరీస్‌ను గెలిచుంటే బాగుండేది. అయినా పర్లేదని గెలుపుకోసం మా వంతుపోరాటం చేసామన్నాడు.

మా కుర్రాళ్లప్రదర్శనపట్ల గర్వంగా ఉందని సిరీస్ ఆద్యంతం పేసర్లు బౌలింగ్‌చేసిన తీరు ఈమ్యాచ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో మార్‌క్రమ్ బ్యాటింగ్ చేసిన తీరు అతత్యద్భుతమని అన్నాడు. ఈ పిచ్‌పై ఫలితం అందరి ఊహలకు విరుద్ధంగా వచినచందని, దురదృష్టవశాత్తూమేమే బాధితులమయ్యామని ఈ ఫలితం ఒగుణపాఠం లాంటిది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకోవడంపై స్పందిస్తూ రోహిత్‌శర్మ సైతం అదేపనిచేసేవాడన్నాడు. అంతిమంగా చూస్తే తొలిరోజు తొలిసెషనే మాకొంపముంచిందని ఎల్గర్ అన్నాడు.

# తొమ్మిది వికెట్ల తేడాతో అఫ్ఘాన్ ఓటమి

### జోహాన్స్‌బర్గ్‌లో చెలరేగిని అండర్19 టీమిండియా

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలోజరుగుతున్న అండర్19 ముక్కోణపు సిరీస్‌లో యువభారత జట్టు చెలరేగిపోయింది. ఈసిరీస్‌లో ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా జట్లను మట్టికరిపించిన భారత్ తాజాగా ఆఫ్ఘనిస్తాన్‌ను మరోసారి చిత్తుచేసింది. ఈరోజుజరిగిన మ్యాచ్‌లో భారత అండర్19 జట్టు ఆఫ్ఘనిస్తాన్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘన్ నమన్ తివారీ 7-1-11-4 ప్రియాన్షుమోలియా 5-0-15-2, ఆరాధ్యశుక్లా 6-120-2, ధనుశ్‌గౌడ 8-2-23-2 ధాటికి 33 ఓవర్లలో 88 పరుగులకే చాపచుట్టేసింది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌లో ముగ్గురుడకౌట్లు కాగా నసీర్‌హస్సన్31, సోహిల్‌ఖాన్ 21, రహీ ముల్లాజుర్మతై 11మాత్రమే రెండంకెల స్కోర్లుచేసారు. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనకు దిగినభారత్ ఆదర్శ్‌సింగ్ 52 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అర్ధసెంచరీతోరాణించాడు. 12.1 ఓవర్ల లోనే వికెట్ కోల్పోయి టీమిండియా విజయాన్ని సాధించింది. మహాజన్ 12 పరుగులకు ఔట్‌కాగా ముషీర్‌ఖాన్ 14 పరుగులతో అజేయంగా నిలిచాడు. అల్లార్ఘున్ఫర్‌కు మహాజన్ వికెట్‌లభించింది. ఈ సిరీస్‌లో జనవరి ఆరోతేదీ జరిగే తదుపరిమ్యాచ్‌లో భారత్ దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. 8వ తేదీ దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, జనవరి 10న ఫైనల్ మ్యాచ్‌లు ఆడతాయి.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 4:** దలాల్ స్ట్రీట్ మళ్లీ లాభాలతో కళకళలాడింది. గత రెండు సెషన్లలో వరుస నష్టాల నుంచి తేరుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయంగా ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీల అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. చివరికి సెన్సెక్స్ 490.07 పాయింట్లు లాభంతో 71,847.57 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 141.26 పాయింట్లు పెరిగి 21,658.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.22 వద్ద నిలిచింది. రంగాల వారీగా రియాల్టీ సూచి అత్యధికంగా



6.6శాతం మేర పెరిగింది. విద్యుత్ రంగ సూచి 2 శాతం పెరిగింది. బ్యాంకు, కేపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, చమురు, గ్యాస్ రంగ సూచీలు 0.5-1 శాతం మేర పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, ఒఎన్‌జిసి, టాటా కన్స్యూమర్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. భారత్ పెట్రోలియం, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్, హీరోమోటార్స్ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి.

# ఇపిఎఫ్ఒ గడువు పొడిగింపు

**ముంబై, జనవరి 4:** అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ల ధ్రువీకరణకోసం ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) గడువును మరోసారి పొడిగించింది. పెన్షన్ కోసం ఉద్యోగులు సమర్పించిన లక్షలాది దరఖాస్తులు యాజమాన్యాల దగ్గర పెండింగ్ ఉండడంతో గడువు పొడిగించే ప్రతిపాదనను ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఆమోదించింది. అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ లేదా జాయింట్ ఆప్షన్ల ధ్రువీకరణ కోసం దరఖాస్తులను సమర్పించడానికి ఇపిఎఫ్ఒ గతంలో ఆన్‌లైన్ సదుపాయాన్ని




అందుబాటులోకి తెచ్చింది. 2022 నవంబర్ 4 నాటి సుప్రీం కోర్టు ఆర్డర్‌కు అనుగుణంగా అర్హులైన పెన్షనర్లు/ సభ్యుల కోసం 2023 ఫిబ్రవరి 26న ఈ సదుపాయాన్ని ప్రారంభించింది. 2023 మే 3 వరకు మాత్రమే ఇది అందుబాటులోఉండగా ఉద్యోగుల అభ్యర్థన మేరకు గడువును మరో నాలుగు నెలలు అంటే 2023 జూన్ 26 వరకు పొడిగించింది. ఆ తర్వాత 2023 జులై 11 వరకు 15 రోజుల అవకాశం ఇచ్చింది. 2023 జులై 11 నాటికి ఆప్షన్/జాయింట్ ఆప్షన్ల ధ్రువీకరణ కోసం పెన్షనర్ల నుంచి 17.49 లక్షల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారు పెన్షనర్లు వేతన వివరాలను అప్‌లోడ్ చేయడానికి వ్యవధిని పొడిగించాలని ఎంప్లాయర్స్ అండ్ ఎంప్లాయర్స్ అసోసియేషన్ల నుంచి అభ్యర్థనలు రావడంతో యజమానులకు వేతన వివరాలను ఆన్‌లైన్‌లో ఆ తర్వాత కూడా ఆప్షన్ ధ్రువీకరణ కోసం 3.6 లక్షల కంటే ఎక్కువ దరఖాస్తులు ప్రాసెసింగ్ కోసం యజమాన్యాల వద్ద ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో ఈ మిగిలిన దరఖాస్తులను ప్రాసెస్ చేయడం కోసం ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ మరోసారి సమయాన్ని పొడిగించే ప్రతిపాదనను ఆమోదించింది. 2024 మే 31లోపు యాజమాన్యాలు తమ ఉద్యోగుల వేతన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

# ఇంధన ఛార్జీలను తొలగించిన ఇండిగో

**ముంబై, జనవరి 4:** విమానయాన సంస్థ ఇండిగో కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల నుంచి టిక్కెట్లపై వసూలు చేసే ఇంధన ఛార్జీలను తొలగించినట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇది తక్షణం జనవరి 4 నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలు పెరిగిన నేపథ్యంలో అక్టోబర్ 2023లో ఇంధన ఛార్జీలను విధించింది.



అయితే ఇటీవల ప్రభుత్వం ఎటిఎఫ్ ధరలను తగ్గించడంతో 'ఇంధన ఛార్జీ'ని తొలగించినట్లు తెలిపింది. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఇండిగో అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నటువంటి విమానయాన సంస్థ నిర్వహణ వ్యయంలో 40శాతం వరకు ఉండే ఎటిఎఫ్ ధరలు పెరగడంతో నిర్వహణ మరింత భారం అవడంతో ఇంధన ఛార్జీలను తీసుకొచ్చింది. అయితే ఇంధన ధరలను ప్రభుత్వం తగ్గించడం వల్ల ఎయిర్‌లైన్స్‌కు ఉపశమనం లభించినట్లయింది.

# పెట్రోడీజిల్‌పై ఆయిల్ కంపెనీలకు లాభాలు : ఖర్గే

**న్యూఢిల్లీ, జనవరి 4:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పట్లో తగ్గించేది లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం విదితమే. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ దోపిడీపై మాత్రం నియంత్రణ లేదని దుయ్యబట్టారు. కొంతకాలంగా ముడిచమురు ధరలు తగ్గినట్లు వచ్చిన వార్తా కథనాన్ని ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యం 'ఎక్స్'లో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నాయి. కానీ, కేంద్ర ప్రభుత్వ దోపిడీ మాత్రం ఆగడంలేదు. ధరలుతగ్గించే విషయంపై ఆయిల్ కంపెనీలతో చర్చలు జరపలేదని కేంద్రమంత్రులే చెబుతున్నారు. ఆయిల్ కంపెనీలు పెట్రోల్‌పై రూ.8 నుంచి రూ.10, డీజిల్‌పై రూ.3 నుంచి రూ.4లాభం పొందుతున్నాయి' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. 19 నెలల్లో క్రూడాయిల్ ధర 39 శాతం తగ్గిందని కూడా కొన్ని కథనాలు వెలువడ్డాయి.



ఇదిలా ఉండగా, అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని, చమురు ధరల్లో స్థిరత్వం వచ్చే వరకూ ధరల తగ్గింపు అవకాశం లేదని కేంద్రపెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తేల్చిచెప్పిన విషయంవిదితమే. ఈ విషయంపై దేశీయఆయిల్ మార్కెటింగ్ సంస్థలతో ఎటువంటి చర్చలు జరగలేదని చెప్పిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఈవిధంగా స్పందించారు.

# 'జిరాక్స్' నుంచి 3వేల మంది ఔట్!

**ముంబై, జనవరి 4:** సంవత్సరం మారినా టెక్ ఉద్యోగుల ఆందోళనలు మాత్రం తగ్గడం లేదు. రోజులు గడిచే కొద్దీ మరిన్న కంపెనీలు తమ ఉద్యోగులను తగ్గించే పనిని ముమ్మరం చేస్తున్నాయి. దీంతో 2024లో టెక్ లేఆఫ్స్ మళ్లీ మొదలయ్యాయి. ప్రపంచ దిగ్గజమైన డిజిటల్ ప్రింటింగ్ అండ్ డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీస్ సంస్థ జిరాక్స్ తాజాగా ఉద్యోగుల లేఆఫ్స్ గురించి కీలక ప్రకటన చేసింది. ఈ యేడాది దాదాపు 15శాతం అంటే 3వేల మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. కొత్త సంస్థాగత నిర్మాణం, ఆపరేటింగ్ మోడల్‌ను పరిచయం చేసే ప్రణాళికలో భాగంగా తాజా తొలగింపులు వస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త ఎగ్జిక్యూటివ్ నాయకత్వ జాబితాను కూడా కంపెనీ ప్రకటించింది. వాస్తవానికి గత యేడాది చివరి నాటికి కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 20,500 మంది ఉద్యోగులను కలిగి ఉంది. ప్రకటించిన ఉద్యోగుల తొలగింపులు ఈ త్రైమాసికంలో పూర్తిచేయాలని కంపెనీ యోచిస్తోంది. కంపెనీ చేసిన తాజా ప్రకటనతో షర్ ధర 12 శాతానికిపైగా పడిపోయాయి. ప్రపంచ వ్యాపార సేవలలో సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఐటి, ఇతర డిజిటల్ సేవలపై కంపెనీ దృష్టిని పెంచడం వంటివి ఉన్నాయి. జిరాక్స్ రీఇన్వెన్షన్ పరిణామం కంపెనీలోని మానవ వనరులను మూడు కీలక రంగాల్లో సమలేఖనం చేస్తుందని సిఇఒ స్టీవెన్ బాండ్రోక్జాక్ పేర్కొన్నారు. కంపెనీ ప్రాధాన్యత తమ ప్రింటింగ్ వ్యాపారాన్ని మెరుగుపరిచి స్థిరీకరించడంతో పాటు, కొత్త గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఏర్పాటు ద్వారా ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచడం అని పేర్కొన్నారు.

# మస్క్ కొనుగోలు తర్వాత 'ఎక్స్' విలువ 71% పతనం!

**వాషింగ్టన్, జనవరి 4:** సామాజిక మాధ్యమ దిగ్గజం 'ఎక్స్' విలువ గణనీయంగా పడిపోయినట్లు ప్రముఖ పెట్టుబడుల సంస్థ నివేదిక వెల్లడించింది. యూజర్ల సంఖ్య తగ్గడం, వాణిజ్య ప్రకటనల ఆదాయంలో కుంగుబాటు, కంటెంట్‌పై ఆందోళనలు వ్యక్తమవడం వంటివి దీనికి కారణమని పేర్కొంది. 'ఎక్స్'ను బిలియనీర్ ఎలాన్ మస్క్ 2022 అక్టోబర్‌లో 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. ఈ మొత్తంతో పోలిస్తే కంపెనీ విలువ 2023 డిసెంబరు 30 నాటికి 12.5 బిలియన్ డాలర్లకు పతనమైనట్లు కూడా వెల్లడించింది. అంటే 71.5 శాతం కంపెనీ విలువ ఆవిరైంది. మస్క్ దాన్ని సొంతం చేసుకున్న కొన్ని నెలల్లోనే యూజర్ల సంఖ్య 15శాతం తగ్గినట్లు తెలిపింది. ట్విట్టర్ పేరును 'ఎక్స్'గా మార్చడం సహా మస్క్ హయాంలో ఈ సామాజిక మాధ్యమంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు 50శాతం మంది ఉద్యోగులను తొలగించారు. కంటెంట్ నియంత్రణ విషయంలో ఉదార విధానాలను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో తప్పుడు సమాచారం 'ఎక్స్'లో ఎక్కువవుతోందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇతర దిగ్గజ సామాజిక మాధ్యమాలతో పోలిస్తే ఎక్స్‌లోనే తప్పుడు సమాచారం అధికమని గత సెప్టెంబర్‌లో ఐరోపా సమాఖ్య హెచ్చరించింది. ఎక్స్‌లో వచ్చిన మార్పులు, సమాచార నియంత్రణా విధానాలను నిరసిస్తూ పలు సంస్థలు వాణిజ్య ప్రకటనలను నిలిపివేశాయి. యూదు వ్యతిరేక పోస్టులకు మస్క్ మద్దతు తెలపడాన్ని ఆక్షేపిస్తూ డిస్నీ, ఆపిల్, కోకాకోలా వంటి సంస్థలు దూరమయ్యాయి.

# సౌదీలో భారీగా బంగారం నిల్వలు..

**రియాద్, జనవరి 4:** ఇప్పటి వరకు క్రూడాయిల్ నిక్షేపాలతో ప్రపంచాన్ని శాసిస్తూ ధనిక దేశంగా మారింది సౌదీ అరేబియా. అయితే ఇప్పుడు ఆ దేశానికి భారీ ఆదాయాన్ని అందించే గోల్డ్ నిక్షేపాలు ఇటీవల బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే, సౌదీఅరేబియా ఇటీవల భారీగా బంగారు వనరులను కనుగొన్నట్లు ప్రకటించింది. దీంతో సౌదీ అరేబియా ముడి చమురు నిల్వలకు అదనపు బలంచేకూరింది. సౌదీలోని మక్కా ప్రాంతంలోని అల్ ఖుర్మా గవర్నరేట్‌లో ప్రస్తుతం ఉన్న మన్సూరా మస్సరా బంగారు గనికి దక్షిణంగా



100 కి.మీ విస్తీర్ణంలో నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ఇదే విషయాన్ని సౌదీ అరేబియా మైనింగ్ కంపెనీ ధృవీకరించింది. 2022లో స్థాపించబడిన కంపెనీ మంచి ఫలితాలను సూచిస్తోంది. డ్రిల్ ఫలితాలు మన్సూరా నిక్షేపానికి భౌగోళిక సారూప్యతలను ప్రదర్శించాయి. వివిధ సైట్‌ల నుంచి నమూనాను పరిశీలించగా, ఒక చోట టన్నుకు 10.4 గ్రాముల బంగారం, మరొక చోట 20.6 గ్రాముల హై గ్రేడ్ గోల్డ్ నిక్షేపాలను డ్రిల్లింగ్ ప్రక్రియలో గుర్తించబడ్డాయి. తాజా అన్వేషణలు ఫలవంతం కావడంతో మాడెన్‌సంస్థ 2024లో మన్సూరా చుట్టూ డ్రిల్లింగ్ కార్యకలాపాలను తీవ్రతరం చేయాలని చూస్తోంది. 2023 చివరి నాటికి మన్సూరా బంగారు గని సుమారు 7 మిలియన్ ఔన్సుల బంగారు ఖనిజాన్ని కలిగి ఉన్నట్లు నివేదించింది. ఇది సంవత్సరానికి 2,50,000 ఔన్సుల బంగారాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్లు నివేదించింది. కంపెనీ 2022లో 11,982.84 ఔన్సుల బంగారం ఉత్పత్తి చేసింది. ప్రస్తుతం కనుగొన్న కొత్త గోల్డ్ నిక్షేపాలు ప్రపంచంలోని తదుపరి గోల్డ్ రష్‌కు కేంద్ర బిందువుగా మారుతుందని మాడెన్ సిఇఒ రాబర్ట్ విల్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.